SHOULD jingling rhymes but suit thy taste
SIR, hark to these tho' strung in haste
In mine own native tongue,
In praise of a Queen that reigned o'er us
A life that lived and passed glorious
'Mid peans celestial sung.
A noble life yet nobler lived
Like a radiant gem from fossils delved
Is worth a noble Muse;
And so our Queen Victoria's life
I Sing; and of her Cares and strife
A brother poet of my land
That deck Godavari strand
Thus sang in mine own strain
Which needs must rouse the veine
Of every loyal son!

I.

"What rule is thine O belove'd Queen!
From first to last one glorious pean.

Tho' slow but sure
Thy laws endure
Like seeds that bring forth copious fruit
A hope for Man, and food for brute!"

II.

"In th' Royal Palace at Kensington,
When thou wert so glorious born,
What roar and mirth
Lit up thy birth!
What boundless glee in Odin arose
And lulled thy sires in the charnel house!"

III.

"As embryo Queen after royal style
With a pin or pen oft wont t' beguile,
Ye fondly grew
Not loved by a few;
Like th' waxing pow'r of the Summer Sun,
The grand Duke's hope, and Britain's paragon

IV.

"How soon the vestal leaves of thy life
Were doomed to be charred by cares and strife

With Sceptre strong
To chastise wrong,
A diadom gold to crush thy head
A signet ring to seal the deed!"

V.

"When thou wert hardly yet eighteen
Wept ye not to wear the crown? O Queen!
Yet not with frown
Ye wore the crown ,
And since thy reign thy vet'ran hand
Did love and light and pean Command."

VI.

"When th' black and th' white in mortal harm
Had plunged my land in bloody storm,
Like Providence blest
Their vengeful thirst,
Anon with healing hand ye quenched,
But with a chart their weapons clenched!"

VII.

"Magna Charta! O! bless'ed writ!
For ever shalt thou strongly knit

The East and the West
In unison best,
Away from creeds
And pois'nous seeds,
And like the psalms of a holy sage
Thy words be true from age to age!"

VIII.

" Ere long Nature thy knell had tolled,
Thy waning life in pellmell rolled,
In mortal gore
With African Bore ;
But ere the last gasp flew from thee
Thou'st hailed thy Lion return in glee."
So far so good
Tho' not for good .
But care not Queen these earthly fights
For lust of gold or lawless rights.
Thy day is done
Thy race is run.
The heavy crown that crushed thy head
The signet ring ever by thy bed
No more shall boil thy hallowed blood.

All lines are flowers, and toils due,
Their freshness last for a seconds few."

IX.

" Like the stump of a tree tho' close cut down
New tendrils shoot, and flow'rs full blown,
Ye left many to lift your Soul
To the cross abore—your destined goal
Your Prince Albert
A man stalwart
Now wears thy crown O blessed Queen !
No more below ! O' hail the Speen
Of cross above
Greeting in love ! "

X.

'he rose may bloom, but drop down soon,
'her's rise and fall even for the Moon ;
While seasons change
And minds derange,
Inchanged like Nature for e'er be thon
'ommuning with th' immaculate lambs above ! "

M. BhujangaRau.





LIFE

OF

QUEEN VICTORIA.

(ILLUSTRATED).

BY
RAJA, M. BHUJANGARAU,
ELLORE

వసంత కుసుమము.

రు 1–8–0.

వసంత కుసుమము.

శ్రీమద్విక్టోరియా మహారాజ్ఞీ చారిత్రము.

ఇది

శివపురాణాది బహు కావ్యనాటక

గ్రంథకర్తలగు


అష్టావధాని, శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరావు

బహద్దరు జమీందారుగారి ప్రణీతము.

రెండవ కూర్పు.

1907.


మంజువాణీ ముద్రాక్షరశాల, ఏలూరు.



శ్రీరస్తు.

శ్రీమార్కండేయేశ్వరాయనమః.

వసంతకుసుమము.



మిహికాధరాత్మజను బ్రేమమునన్ విడఁజాలక
ల్లెడన్, సాము మెయిన్ సహించుటను జంద్రశి
లల్ సురరాజరత్నముల్, గో మెసగంగ నేరుపు
నఁ గూర్చిన యచ్చెరువంపువిగ్రహం, బైమది గో
చరించెడు శివాకృతి మాకిడు నిష్టసిద్ధులన్. 1

క. కొండలరాయనికూఁతుం
గుండలిరాడ్భూషణాఢ్యు కూరిమిచెలి నా
ఖండలదారాదులచే
మెండుగ వరవుడముఁగాంచు మెలఁతంగొలతున్. 2

ఉ. వారణవక్త్రుఁడాదిగల వంద్యసుపర్వుల కెల్ల మ్రొక్కి కై
వారము తల్లిదండ్రుల కవారితభక్తి దలిర్పఁ జేసి బృం
దారకభాష నాంధ్రమున ధారుణిఁ గావ్యములన్ రచించి రె
వ్వారలు వారి కెల్లరకు వందన మే నొనరింతు నమ్రతన్. 3

క. నాకృతి సుకవికి దుష్కా
వ్యాకలనప్రియున కహిత మగు నీఁగ భువిం
పైకొను పుంటివాసనఁ
పైకొను నే యత్తిరువుల ఘన గంధంబుల్. 4

వ. ఇట్లు వందనీయాభి వందనంబును నిందనీయాభి నిందనంబునుం గావించి యొక్క నవీన సచ్చరిత్రం బను సుపుష్పంబున మత్కవితాలతం బ్రా కించువాఁడ నై దానికిం గుదురగు మద్వంశక్రమంబు వక్కాణించెద.

చ. సిరి తన మున్ దొడన్ నిలిచి చేతుఁల బాదములొత్తుచుండఁగాఁ
గరువలితిండి పెన్బరువు గ్రమ్ముచు మేనిరుచుల్ వెలుంగ ని
ద్దురఁ గొని మేలుకాంచిన యధోక్షజు నాభిసరోరుహంబు మ
ధ్యరజము ముద్ద యై యొసఁగు ధాత జగంబుల కెల్లఁ గర్తయై. 6

క. ఆతఁడు తపఃప్రభావ
ఖ్యాతుల నిఖిలార్థసృష్టి కాద్యుల జ్ఞానో
పేతుల మునుల న్మనమున
నాతతగతిఁ గాంచె నందు హారితుం డలరున్. 7

క. ఆ ప్రాజ్ఞునిగోత్రంబు బ
హుప్రకార వితతశాఖ లొందెడు నందున్
సుప్రథితం బగుచున్ మం
త్రిప్రెగడాన్వయము వెలుఁగు దీపమ్మగుచున్. 8

ఉ. వారిప్రధానతం దెలుపు వారిది యా నుపనామ మిమ్మడిన్
హారిగుణాఢ్య మంత్రిప్రెగ డాన్వయ సంభవు లైనవారలన్
వారిని వీరిఁ బోలెఁ దలపం దగ దిబ్భువి నాఱువేలవా
రారయ నెంద ఱేనిఁ గల రందును మామకపూర్వు లింత లే. 9

క. అందుం గులప్రతిష్ఠల
నొందుం గుఱ్ఱా జనంగ నురుశివపూజా
నందుఁడు విందులపాలిఁటి
మందారమహీరుహాంబ మందయుతుం డై. 10

మ. అతఁ డేలూరుపురాన శైవులట తా మర్చించినం గాని ము
న్నితరుల్ శంభునిఁ బూజసేయ వలదం చేర్పాటుగా దేవతా
యతనం బడ్డఁగ నాగ్రహించి యపుడే యన్యాలయంబుల్ లస
ద్గతిఁ గట్టించి ప్రతిష్ఠఁ జేసె నల మార్కండేయగంగాధరున్. 11

క. గురురాజసదృశుఁ డని నలు
గురు రాజద్బుద్ధిఁ గీర్తిఁ గొనియాడంగా
గురురాజస మడఁగించుచు
గురురాజ సమాహ్వయుండు కొమ రొందె నిలన్. 12

గీ. ఆమహామహుసద్వంశ మందుఁ గీర్తి
రాశి యైనట్టి యప్పల రాజమంత్రి
శేఖరుం డుదయించె నశేషసుగుణ
భూషణుం డాశ్రితోరగ భూషణుండు. 13

ఉ. అయతికీర్తి వాక్పటిమ యందును భూభరణప్రశస్తియం
దా యురగేశ్వరుం డితని కౌను సమానుఁ డటంచు వెల్లడిం
జేయు భుజంగరాయఁడను శ్రీకరనామముఁ దాల్చి రామయాం
బాయతనేత్రియం దొడవె నాత్మజుఁ డప్పలరాజమంత్రికిన్. 14

ఉ. అప్పలరాజనందనుఁ డ పార్వతితేజుఁ డమేయవైభవం
బుప్పతిలంగ లక్కవర ముఖ్యపుటూళ్ళ జమీనుదారుఁడై
డెప్పర మైనకీర్తిఁ బ్రకటించె దిగంతములందు నీతఁ డ
ప్పప్ప తగండె శ్రీపతి యటంచును భూపతి యంచుఁ జెప్పఁగన్. 15

క. రాజా యన బహదూ రన
రాజద్బిరుదములు దెచ్చి రాజిల్లె నతం
డీజగమున నతనికి ద్విజ
రా జే సరి గాక యన్య రాజులు సరియే 16

సీ. నైలింపసైంధవ నవనవసంఫుల్ల
సారసపఙ్క్తితో సరస మాడి
మందరాహార్యనిర్మథితదుగ్ధపయోధి
డిండీరకాండంబు డిందుపఱచి
పూర్ణిమాచంద్రికాస్ఫూర్తివిస్ఫుటతర
కైరవసారంబుఁ గేరడించి
రాజతగిరిచరద్రాజశేఖరగాత్ర
కమనీయకాంతులఁ గలఁతపఱచి

గీ. దశదిశాభిత్తికాసుధా దశ వహించి
రాజిలు భుజంగరాయ నిర్మలయశంబు
గనులఁ గాంచిన ముదమందఁ గల్గుఁ గాక
దాని వాక్రుచ్చునంత మేధావి గలఁడె. 17

సీ. చిన్నమాదేవితోఁ జిన్నారి పొన్నారి
చిన్నెలు జూపెను చిన్ననాఁడు
శేషమాదేవి కశేషవిలాసవి
శేషముల్ జూపె విశేషవృత్తి
సీతమాదేవిఁ గా శీతలవాహినీ
శీత్రభోగంబుల చేతఁ దనిపె
రంగమాదేవిని రంగాయుప్రాసాద
రంగబులం దల రంగఁ జేసె

గీ. నిట చతుర్వర్గలక్ష్ముల నెనసినట్లు
నల్గురింతులతోడ మనంబు దనియ
భోగదేవేంద్రుఁ డనఁగను బొలుపు మీఱె
నితని సామాన్యవిభునిఁగా నెంచ వశమె. 18

శా. ఆలించె న్నృపహంసత్పురాణముల నార్యశ్రేణి బోధింపఁగాఁ
గీలించె న్మదివామదేవపదపంకేజాతము ల్భక్తిచే
లాలించె న్ననుఁబ్రేమ మీఱఁగను బాల్యంబాదిగా దీనులం
దేలించెన్ ధనవృద్ధి నింతులు మహీ న్యేపాంబకు న్సాటియే. 19

వ. ఇట్లు జాయాచతుష్టయ సంయుక్తుఁడై పంచమజాయ యై పరఁగు
విశ్వంభరాదేవి నతిప్రయత్నంబునఁ బాలించుచుండ. 20

గీ. అగ్రమహిషికి నుదయించె నాత్మజుండు
మల్లికార్జునరావు రామమ్మ సుతయు
శేషమాంబకు సుబ్బమ శేషమ యనఁ
గలిగెఁ జాతుర్యయుతకన్య కాద్వయంబు. 21

సీ. అఖిలవిపశ్చిజ్జనావళి కెడయక
కాంక్షితార్థము లిచ్చుకల్పశాఖి
బహుతరప్రత్యర్థిబంభరసమితికి
బృహుపుష్పభరితచాంపేయశాఖి
దారిద్ర్యసంతాపతప్తార్థులకుఁబత్త్రి
గురుభరం బైన న్యగ్రోధశాఖి
యమితఫలంబుల నాశ్రితులకు నిచ్చు
సురుచిరవాసంత చూతశాఖి
గీ. చిత్రముభుజంగరాయఁ డీచెట్టునందు
మల్లికార్జునపుష్పమతల్లి గల్గి
భవ్యమంత్రిప్రెగడవంశవనము నెల్ల
వాసిమీఱంగ వాసింపఁజేసె నహాహా. 22

మ. ఒనరం దానము లొక్క చేత నిడవే లుండుం గదే మల్లికా
ర్జునరాయండు భుజాసహస్రకముచే శోభిల్లునో కార్తవీ
ర్యునిపోల్కెం దగ దానవేళ నిది యే యూహింప నా వాని య
ర్జునసంజ్ఞాపద మిట్టియర్థమును సంసూచించు నం డ్రెల్లరున్. 23

కం. వేయించెను సత్రమ్ములు
వ్రాయించెన్ భూమిదానపత్త్రము లరులం
ద్రోయించెన్ సత్క్రియలం
జేయించె నితండు రాజశేఖరుఁ డౌటన్. 24

కం. ఏలూరున మార్కండే
యాలయమున వీరభద్రు నతిభక్తిమదిం
గలించి ప్రతిష్ఠించెం
బాలించె నెల్ల యనఁగఁ బరఁగినపేటన్. 25

గీ. విజయలక్ష్మి యొసాంగ నై వెలసె ననఁగ
విజయలక్ష్మి యనం దగు వెలఁదిమిన్న
గనిసి నిష్ట పభోగసంధాత్రి యాచు
సిరసస్థాంగలక్ష్మి నై వెలయ నొప్పె. 26

గీ. విజయలక్ష్మిద్వయంబుతో విఖ్యాతి నల్పు
మల్లికార్జునరాయని మహిజనమ్ము
శ్రీకపర్దిప్రత్యక్షుఁ డం చెంచు చుందు
రామహోమహులు వర్ణింప నలవి యగునె. 27

ఉ. ఆయపితాత్మనందనుఁడ నైతిని నేను మృకండునందనా
ఖ్యామహితేశ్వరాంఘ్రియుగకంజమరందరసప్రవాహపా
నామలితాంతరంగకుఁడ సర్వమడీయపితామహోల్లస
న్నామకపూర్ణసమాఖ్యుఁడ గణింగినవాఁడఁ గృతిన్ రచింపఁగన్. 28

సీ. నాకుఁగల్గెను పద్మనాభదత్తామ్మ
కాష్ఠవరాజను నగ్రసుతుఁడు
అతఁడు తన్నామమం బమరదేవతల క
రుణచేత నాయురారోగ్యములను
నైశ్వర్యమును గన్న యభివృద్ధిఁ జెందఁ గా
కిటుపైని మద్వంశ్యు లెల్ల వృద్ధిఁ
దనరుదు రాచంద్రతారకంబుగ ధర్మ
మార్గానువృత్తులై మహితరీతి

గీ. పరగ విక్టోరియారాజ్ఞి సచ్చరితము
నేను రచియింపఁ గంటి నేకోనవింశ
శతతమం బగు క్రీస్తువర్షంబునందు
నిండుపయతోడ బుధులు మన్నింత్రు గాక. 29

సీ. కవిత నా మన్మాదకల్ప మీయది గల్గ
నాఁగించ కుండంగ శక్య మగునె
యది నాకు విద్యల నభ్యసించుచు నుండ
గల్గి బాల్యంబుతోఁ గలసి కొంతఁ
గననీయ కుంట శృంగారరసప్రవా
హిని నలనాటకమును మొదలగు
గ్రంథముల్ రచియించి కాలాంతరమున స
త్కవికావ్యరత్నముల్ గాంచి యందు



దుర్గామల్లికార్జునరావు, తల్లి.   8.

గీ. ధ్వనిరసచమత్కృతియాదులు మనము నంటి
నాయపాండితి రసవిహీనత మొదలగు
లోపము లెఱింగి గ్రంథాలోకన మ్మై
కష్టముగఁ గొంతకాలము గడపి మఱియు. 30

గీ. సంస్కృతాంధ్రకృతుల్ గొన్ని చదువఁజదువ
వానియం దభిలాష మనూన మగుట
ఘనత మంజువాణీపత్త్రికాముఖమునఁ
బ్రకట మొనరించుచుంటిని వానిఁ జెప్ప. 31

ఆ. చిఱుతతనమునందుఁ జేసినకృతుల లౌట
వానియందుఁ బ్రీతి వదలలేక
యప్పుడప్పు డెల్ల నచ్చునొత్తించుట
నప్పుడపు డొనర్చినట్లు దోఁచు. 32

సీ. లోకానుకారసమాకలితంబు గా
నలవరించితి రాజహంసి యొకటి
కమనీయమృదుకథారమణీయ మై యుండ
రచియించితిని మనోరమ యొకండు
వారనారీదుష్టభావంబు లెఱిఁగింపఁ
గావించితిని వారకాంత యొకటి
కల్మషంబుల నెల్లఁ గడకొత్తఁగా రచిం
చితినిమార్కండేయశతక మొకటి

[illegible] పారావారులును బ్రహ్మాసనములును
[illegible] జేసి వేడ్క
[illegible] విక్టోరియారాజ్ఞీమహితచరిత
[illegible] గడంగిత నింపుగుల్క. 33


మ. [illegible] మహాకవిసత్కథల పెద్దల్ కావ్యము ల్సేయుటన్
[illegible] కోటి నే నిపుడు శ్రీవిక్టోరియారాజ్ఞి స
[illegible] లోఁ జర్చింపఁగా నీమెకున్
[illegible] బ్బరము శశ్వత్కీర్తిసంపత్తులన్. 34

శా. [illegible] క్రమును గావ్యంబున్ రచింపంగ నే
[illegible] సాహసించితి గదా హా సాస్పదం బౌదునో
[illegible] దైవతము మార్కండేయశంభుండు నా
[illegible] యుండఁ బెగ్గిలఁగ నేలా యిందు మున్మున్నుగాన్.

వ. [illegible] నాకుం గవితాధోరణీప్రదుండును నైన మార్కండే
యేశ్వరుఁడు నీకృతికన్యారత్నంబునకుం బరిగ్రహీతఁ గాఁ బ్రార్థించితిం
గాన నిది సర్వజనహృద్యం బై యుండుం గాదె. 36

షష్ఠ్యంతములు

క. [illegible]
[illegible]నకు సురగాధీ
[illegible] కనవద్య
[illegible]కునకున్. 37



మార్కండేయేశ్వరునకు. కృతినిచ్చుట. 10.

క. కర్కశమానసభయదున
కర్కాంబుజవైరిపావకాక్షున కమృతో
దర్కనిజదర్శనునకుఁ
మార్కండేయేశ్వరునకు మారహరునకుఁ. 38

క. శర్వునకుఁ బాదవినతసు
పర్వునకుఁ విశదగాత్రభద్రాధిపగం
ధర్వునకు హతనిశాచర
గర్వున కస్త్రీయమానగరుడార్వునకుఁ. 39

క. శైలాధిపబాలామృదు
హేలావివశీకృతాచ్ఛహృదయాబ్జునకుఁ
ధీలాలితకేలాన్విత
హేళాపురపాలునకును హృదయాలునకుఁ. 40

క. శశిఖండశిఖండునకుఁ
వశిమానసహంసమునకు వరహైమవతీ
దశనచ్ఛదమధురసుధా
వశసంచరదంతరంగబంభరమణికిఁ. 41

క. దర్పకదర్పఘ్నునకు న
పర్వతితారాధిరాడ్ధాంగునకు దయా
తర్పితనిజభక్తునకుం
గర్పూరవిభాసమానకాయచ్ఛవికిఁ. 42

ఉ. అక్కడిరాజవంశ మల రారుచు సన్నుతిపాత్ర మహా ప్రభ
న్నివ్వక్కను పేర నందుఁ గల కీర్తనశౌర్యులు సుప్రసిద్ధిఁ జే
రక్కడనం గీర్తిసంపద సముచ్ఛ్రిత తేజమునన్ సమున్నతిం
జక్కరి ధిక్కరించి గడి దేరె తెమల్పు సమస్త లెంతయున్

సీ. కోరిక లెన్నేనిఁ గొనకక యిడి స్వల్ప
మిచ్చితి మని సంశయించువారు
పెరవారి యిక్కట్లఁ దొలఁగింపఁ బ్రాణమ్ము
లేనియు ముదముతో నిచ్చువారు
జముఁ డైన దురమునఁ జక్కఁగ నిలచిన
నెదమకేలిచ పేట నడఁచువారు
ధర్మమార్గము చొప్పుఁ దప్పి వర్తించినఁ
దనయునితలనైనఁ దరుగువారు

గీ. వీరు లనఁ దగువారలు వీరుగాక
వారి వీరని నెల్లను వీరు లనుదు
గారవించుటఁ గన నేతి బీరకాయ
సార మంచును ముమ్మారుఁ జాటవచ్చు

క. హలాణులు కృతదీనజన
త్రాణులు ధర్మైకరతులు రక్షితసుజన
శ్రేణులు సంతతసత్యధు
రీణులు రిపుహరణ పర విశృంఖలబాణుల్.



మహాఘన జార్జి. 15.

శా. ఆహస్వాంప్రభుసర్వమండలములో నాల్గోత్రిష్ఠద్రిగేటవం
గాహారంబులలోన నాయక మనం గద్యాత్త్వముం గాంచుపే
రోహో యంచు జనుల్ నుతింపు మను డన్నుత్కంఠతోఁ జూడఁగా
బాహానిర్జితవైరవీరుఁ డనిం జాలించె సర్వస్థితిన్. 54

క. గర్జాతతిగుణరాశ వి
నిర్జితదుర్మదసపత్ననివహుఁడు సత్రితో
పార్జితయశుఁడగు మూఁడవ
జార్జి యతనివంశమందు జాతుం డయ్యెన్. 55

శా. ఈజార్జిప్రభుసర్యుఁ డాయుపను లేం ద్దేష్టుల్ బుధుల్ ప్రేగ్గడల్
రాజుల్ గొల్వఁగ దుష్టమానవకథాలౌల్యంబు వర్జించుచున్
భూజానిత్వముఁ బూనె నార్యులకు నేపాచ్ఛ్వంబు లే కుండఁగా
వేజాడల్ పచరింపుకూళగమి నుద్వేత్తుం దొలంగించుచున్ 56

మ. పరపీడల్ పరదేశపుంజెఱువులం బట్టెం బొజుంగుండనం
బరిగెం గట్టును బుట్టఁ బట్టుకొని చౌర్యంబుల్ గమిం గూడి జా
తర కేగ న్నిలుపంగఁ జాలక యసత్యం బెందునో డాఁగె రూ
పరె దుశ్శీలము జార్జిభూవిభుఁడు రాజ్యంబుం బ్రశాసింపుచోన్. 57

క. మది మోదవార్ధి తరగలు
పొదలుచు నానాట వెలికిఁ బొంగె ననంగాఁ
బదునేవురు సుతు లతనికి
నుదయించి రశేషజనులయుల్లము లలరన్. 58

క. కళల స్వైస్వైర మగుచు
కృత్తలవారిలా పెర నంగఁ గమనీయసితాం
గులు పదియేనగు రగురా
జులు వెలసిరి చంద్రుఁడిచెంత సురుచిరలీలన్. 59

సీ. అమాత్యులములలో నాద్యుఁ డౌనాల్గన
జార్జికిఁ గల్గె నత్యూర్జితముగ
చాన్సొట్టి యనునట్టి చక్కనికూఁతు రా
భామ లియోఫాల్డు ప్రభువరుండు
పత్నిగాఁ జేకొని భావించె నిక్కాంత
తాతతండ్రులయునంతరమునందు
రాణించు యింగ్లాండు రాణిగా కుంమ నే
యన్యులు గల రె రాజ్యార్హు లింక

గీ. నట్టిమగువకు నేఁ బతి నైతి నెంతొ
భాగ్య మొదవెను కల రె నాపాటివారు
భోగసంపద లెల్ల నాభాగ మయ్యె
మున్నొనర్చితి నోయెన్ని పున్నెములను. 60

మ. చరియింతుం గద పుష్పితోపవనముల్ చార్లొట్టితోఁ గూడి నే
భరియింతుం గద యర్థులన్ విబుధులం బంట్లన్ ధనం బిచ్చుచున్
విరియింతుం గద కీర్తిమండలము దిగ్వీధిం బ్రకాశింపఁగా
స్మరియింతుం గద యిట్టు లుండు ననుచున్ స్వర్గాదిభోగంబులన్.



నాల్గవ జార్జి. 16.



ప్రిన్సు లియోపాల్డు ప్రభువు. 17.

మఱియు నిట్లా లియోఫాల్డు విభుండు మనోరథం బెక్కి తిరు
ఁ జూడం గూడని విషయంబులం జూచుచుండె నెక్కం గూ
యున్నతస్థలంబు లెక్కుచుండెఁ బొందం గూడనిమహాభోగం
ం బొందుచుండె నద్దిరా! వస్తుదారిద్ర్యంబు గలదు గాని సంక
ారిద్ర్యం బెవ్వరికిని లే దనుట నిశ్చితం బై యుండె. 62

గతి యెవ్వనికి నైనఁ దలఁప వశ మె
ందుఁ గాఁ గలదానికి మోద మంద
ు వంచును బెద్దలు దెలుపుచుంద్రు
ర నిది యెన్నఁటికి నైనఁ గల్ల యగు నె. 63

! దైవము పిన్నరాజునకు నెం తారాటముం దెచ్చె నో
హా! సుందరి సుందరీ నను విడన్ న్యాయం బటే యంచు స
స్మహంపుంజలరాశి నాతఁడు వడి న్మున్గంగ నొక్కప్పు డా
శీరాంశుముఖీవతంస ముడిగెన్ దేహంబు ధాత్రీస్థలిన్. 64

నాపతీరత్నంబు లోకాంతరం బలంకరింపఁ గన్నీరు మున్నీరు గా
ష్నెన్నె కాఁడు వలవంత యంతరంగంబున నిలుపం జాలక బేలతనం
ర ని ట్లని యాక్రోశింపం దొడంగె. 65

న్నెన్ని కోరికలనో
న్నుచు నే యుంటిఁ గాని హృదయంబున నో
ప్రియ కలలో నైన
న్నెప్పుడుఁ దలఁప నిట్లు మునుఁగు న టంచున్. 66

శా. ఏలా [illegible] మందుఁ గల నన్నీ దవ్వులం దెచ్చితో
[illegible] నాకు లభింప రాని సిరులన్ హెచ్చించితో యింతలో
[illegible] నన్నడఁచితో యీరీతిగా నక్కటా!
[illegible] నీ కిటుఁ గృపాహీనాత్మకా దైవమా. 67

క. [illegible] యీ గతి నాటెండుచు
[illegible]లును వగవఁ జను వగు హితులం
[illegible] వసు మనుజుల నల్లరఁ
[illegible] యథాయథంబుగ నుండన్. 68

[illegible] మున్నెగు నైన రాపట్టిమిన్న
[illegible] స్వాతీయుఁ డైనట్టి యాస్యునకును
[illegible] రాని దయ్యెఁ సత్పుత్రరత్న
[illegible]లోకనోత్సవభాగ్యగరిమ. 69

సీ. కాలవశంబునఁ గన్పట్టు సుఖమును
దుఃఖంబు వల వని త్రోయ వశమె
[illegible] పుత్త్రి ముద్దులతనయ భూపాలమును
విడచినవర్షంబు గడపు చుండి
[illegible]జ్ఞయుఁ [illegible] కొమరుఁ డౌ
న్లేరెన్స నేలు విల్లియమునకును
[illegible] నను నట్టి పడఁతుక దేవిఁగా
నీల్కాల్పి వాజియును కెంటుఁ భుత



విల్లియముమ్ 4 డ్యూకు ఆఫ్ క్లైరెన్సు. 18.



విక్టోరియారాణిగారితండ్రి డ్యూకు కెంటుప్రభువు. ఎడ్వర్డు. 19.

గీ. వరలు నాల్గవతనయుఁ డెడ్వర్డునకును
జాయ విక్టోరియా మేరిలూయిసాఖ్యఁ
గాఁగ నిరువురి కొక్క లగ్నంబు నందుఁ
బరిణయంబుల నొనరించె భవ్యకీర్తి. 70

ఉ. పెండిలి మీఱు నుత్సవము పృథ్విని లే దఁట యంచు సర్వభూ
మండలనాథనందనులు మాన్యులు పెండ్లికొమారు లంట యం
దొండును గాక రెం డఁట మహోత్సవసంపద లెన్న నెట్టిగా
నుండునొ కన్నులున్న ఫల మొందఁగ నెన్నదుఁ బంగ నల్పమే. 71

క. ఆర్యజనవినుత సద్గుణ
ధుర్య లియోపాల్డుజేనితోఁ బుట్టువు వి
క్టోర్యా మేరీలూయిస
చర్యల కెడ్వర్డు మదిని సంతస మొందున్. 72

సీ. ఒకనాఁడు జవనాశ్వశకట మారోహించి
యామెతోఁ గూడి వయ్యాళి కేగు
నొకవేళఁ గిల్కుతో నుప్పొంగి చెలరేఁగి
పచ్చికనేలల బంతు లాడు
నొక్కచల్లనివేళ నొండొరు కేలూని
తోరంపుపువ్వులతోఁట కేగు
నొక్కెడ నిద్దంపుటుప్పరిగల నింతి
మనసురంజిలుకథల్ వినఁగఁ జేయు

గీ. మఱి యుఁ బెక్కు తెఱంగులఁ దెలిసి కూడి
చతురలీలావిశేషముల్ జరుపు చుండు
నిట్టు లారాచకొమరుఁ డనేకగతుల
నుల్లము ప్రమోదగరిమచేఁ బల్లవింప. 73

క. తా నెంతె లిడుమ లంది యు
దీనజనావనమునందు దీక్ష గలిగి య
మ్మానవవరుఁ డెడ సేయక
దానంబుల నెల్లవారిఁ దనుపుచు నుండున్. 74

క. సైన్యపతి యైనయప్పుడు
జన్యమ్ముల కష్టము లగుసంస్కారమ్ముల్
మాన్యగతిం జేసి యసా
మాన్యప్రజ్ఞుఁడను కీర్తి మహిపై నెఱపెన్. 75

ఉ. ధైర్యము వానియింటఁ గొని దాఁచినయట్టిమహాపదార్థమా
శౌర్యసమృద్ధి వాని విడఁ జాలక నచ్చి వరించుకన్నె స
త్కార్యపరత్వ మో జనకకాలము మున్నుగ ముఖ్యమిత్ర మౌ
దార్యగుణంబు నవ్విభునిదాసుఁడుగా నగు నెంచిచూడఁగన్. 76

వ. మఱి యు సర్వజనోపకార ప్రయోజనంబు గా సంస్థాపితంబు లైన యరువదిరెండు సమాజంబులయం దధ్యక్షుం డై తత్కార్యంబుల నిర్వహింపుచు సత్యవ్రతుం డనం బ్రసిద్ధిఁ గాంచిన యొడ్వర్డు ప్రభుని గుం డొక్కనాఁడు తనమనంబున. 77



విక్టోరియారాజ్ఞిగారితల్లి కెంటుప్రభ్వి.   20.



విక్టోరియారాజ్ఞిగారి తల్లి కెంటుప్రభ్వి. 20.

మ. అకటా! నాతలిదండ్రు లీసుఁ గొని న న్నన్యున్ వలెఁ జూతురే
యొకదా వారియనుజ్ఞ మీఱుటకు నే నొల్ల న్నిజం బింత మా
మకచారిత్రము విన్నకన్నజనముల్ మన్నింతు రిట్లుండ వీ
రికి విద్వేషము గల్గుకారణము నేరీతిం గనుంగొందు నో. 78

చ. విడువఁ గఁ జాల ధర్మపదవిన్ విడి యుంద మటన్న నప్పుడ
య్యెడుమలఁ బొందువారిఁ గని యించుక యోర్వఁ గ లేనియుల్ల మే
పడువున నిల్పువాఁడ నిఁక వారికి నాపయి నెట్టు లైనఁ బ్రే
ముడి యుడిగెం గదా యమకఁ బోలు నె త్రుంచినతీవ యేరికిన్. 79

ఉ. తల్లినిఁ దండ్రి నెల్లపుడు దైవము లంచుఁ దలంచు చుంటి నా
యుల్లమునందు వారి కుపయుక్తకృతుల్ రచియించు చుంటి న
న్నొల్లక నిర్దయాత్ము లయి యొక్కనివానిఁ గఁ జూతు రయ్యయో
పల్లటిలం గఁ జాల వోకో వారిమనంబులు నన్నుఁ జూచినన్. 80

క. కావున నీయెడ నిలువం
గా వల దెట కైన నేగి కాలముఁ బుచ్చన్
దైవము గల దటపై నని
దేవేరిం గూడి తనదు దేశము వెడలెన్. 81

సీ. మనల బిడ్డలఁ బోలెఁ గనుఁగొను నెడ్వడ్డ
ద వ్వేగు నని ధృతిఁ దరుగువారు
వలశాక్షికో బర్గు నర్మిలికూఁతురు
కడగండ్లఁ బడె నని యడలువారు

కన్నవారల కెంత గట్టిడెందము వీరి
నెపఁజేసి రని వెతఁ గుడుచువారు
పలుగురు కొమరులు గల రని యీతనిఁ
దొలఁగించి రే యని దూఱువారు

గీ. పాడి దప్పని మేటికిఁ బాడుదయ్యె
మెట్టిబాముల నిడె నని తిట్టువారు
నితనియార్జిత మే కదా యింతి దెచ్చె
నని నగుచువారు నై రప్పు డచటిజనులు 82

వ. ఇట్లు బయలువెడలి మితపరివారంబుతోఁ గతిపయదినసప్రయాణంబు
ల నల్లనల్లన నుత్తరదేశోచితయానంబుల నారోహించుచు హిమశీమహా
నతిప్రయత్నంబునం గాపాడుచుఁ జనిచని. 83

ఉ. అత్తరుణీలలామ కతఁ డందము మీఱుపురంబులు న్మహీ
ధ్రోత్తమముల్ నదుల్సరసు లుత్కటపుష్పలసద్వనంబులుం
గ్రొత్తకుతూహలంబు మదిఁ గూర్పఁగఁ జూపుచుఁ బ్రాగ్దిగంతమం
దుత్తరవార్ధిశాఖఁ గని యుత్సుకుఁడై చెలిఁ జూచి యిట్లనున్ 84

ఉత్సాహము.

వారిరాశిభూరివీచిబాహు లొంటి నొంటితోఁ
జేరఁ బారఁ జూచుచు న్విజృంభితాంగుఁడై యడిం
డీరభూమి గారవించి నేర్పుమీఱఁ గౌఁగిఁటం
జేరఁబట్టెఁ గంటివే కృశీభవద్వలగ్న రో. 85

క. నీరమ్మ నురువుగమిచేఁ
దీరము సైకతముచేతఁ దెల్లని వౌచున్
వారాశిసరత్తీరము
తేరుపరుప రావు వారి జేక్షణ కంటే. 86

క. నీమోముఁ గాంచిరాకా
సోముఁ డనుచు భ్రమసె నే మొ సుదతీ తటిపై
కాముకుఁ డుప్పొంగెను గతి
వేమారు మహోర్మిజాల విలసితుఁ డయ్యెన్. 87

శా. ఈవారాశితరంగము ల్కదుపడిన్ హెచ్చెచ్చు నంతంతకున్
గ్రావంబు ల్వలె నున్నతంబు లగుచుం గాన్పించి యువ్వెత్తునం
బోవుం జిందరవంద రై చెలి దురాత్మ ల్గాంచ ఆకస్మిక
శ్రీ వాటిల్లఁగఁ గ్రిందు మీఁదెఱుఁగ కీరితిం దుదం గ్రుంగ రే. 88

క. తెర యెత్తినగతి మీను
ల్పైర రేఁగుట గడలియలలఁ బె ల్లెగసిన తుం
పురుగుత్తులమొ త్తం బని
కరము మదిం దోఁచుచుండెఁ గంటి వె యబలా. 89

సీ. ఘుమఘుమరావంబు లమరంగఁ జెలఁరేఁగి
కోలాట మాడెడుకొమరుఁ జూపుఁ
బుట ముబ్బి యంతలోఁ బటుకున నణఁగుచుఁ
గుప్పిగంతులు వేయునొప్పుఁ జూపుఁ

[illegible] చేరుచు మెరలుచుఁ
జెదరుగడి యాడెడువడువుఁ జూపు
[illegible] సుడిసడి దిరుగు లాడుచుఁ గుప్ప
తిరుగుడి యాడెడి తీరుఁ జూపుఁ

గీ. [illegible] నురువుముద్దలు విసరు మండి
[illegible]లతో బంతు లాడెడు సౌరుఁ జూపు
మాటిమాటికి నిప్పుడే యేటిమగఁడు
బాలకేళులఁ గ్రీడించు ఫాతి దోఁచు. 90

గీ. పిచ్చిబాహా విలాసంబు విస్తరించ
మూలములతోడ దరినున్న భూరుహములఁ
బెకలించెను వార్ధి గాంభీర్యఘనుఁడు
దానిఁ జేరినజనులఁ దాళఁగలఁడె. 91

చ. చలునకుఁ బుట్టినిల్లు మణి సంపద కాకరముం గభీరతా
కలనకు రావు జంతువులు కాపుర ముండు పురంబు భూరి ని
ర్మలతకు నిక్క యంచనము రాజిలఁ జేసియుఁ జేయఁ డక్కటా!
వలువ దెమె కింత రుచ్యతను నా కని యంబుధి యేద్చుఁ గాంచితే. 92

ఉ. కలకలకంఠకంఠి యదె కౌతుకముం బొసఁగించె నంబుధిం
గలకలముల్ వణిగ్వరులుఁ గట్టిన పెక్కముల జెలంగుటం
గలకలరాని మొప్ప విహంగంబులు వచ్చుచుఁ బోవు చుంట నా
కాలగతి వేఁయసేయుట కగోచర మయ్యెను మింటిచెంగటన్. 93

వ. అని యనేకవిధంబుల వక్కాణించుచు నమ్ముద్రికను ముదితం గాఁ
జేయుచుఁ బైదండ యొసంగి పారావార తటంబునం గొంతవడి
సంచరించునంత వారిరాశి యొతెంగి యొక్క నావికుం డొనఁగూర్చిన
నావపై నమ్మగువం గూర్చుండంజేసి యనంతరం బాజాజ్ఞపుత్త్రిం
డారోహించె నంత. 94

చ. తరణి యొకింత తెమ్మెరకుఁ దాక నరిత్రముఁ ద్రిప్పి మెల్లనం
దెరలనుగర్ణధారుఁ డెగఁ డీయఁ గఁ జేయఁ గ నంతలోపలం
దరగలపైకి నెక్కుచును దగ్గుచు నేగెను జంతుకోటికిం
కరణి సుఖంబుదుఃఖమును గల్గు నఁటం చెఱిగించునో యనన్. 95

ఉ. ఒక్కొకచోట సుస్థిరుండు నొక్కొకచో నిరుపాయ లాను వే
ఱొక్కెడ నిమ్న మాను బటు ముబ్బు మఱొక్కెడ వేణియాకృతిం
గ్రక్కునఁ దోఁచు నొక్కయెడ రాజపథంబును బోలు నొక్కచో
నొక్కట భంగముల్ వడుఁ బయోనిధినిరము నావ యేగువోన్. 96

క. ఇంబు లేగి యేగి యవ్వలి
తటముం దరియంగ న వ్వదాన్యుని చేయుం
గుట మూఁతఁగాఁగఁ గొని యా
కుటిలాలక డిగియె దరవికుంచిత తను వై. 97

వ. తదనంతరంబున. 98

[illegible] చెప్పి పిమ్మట నెక్కి బవేరియా యనం
[illegible] కైలాసమున పిమ్మట రంబని గొల్ల వైయమ
[illegible] ప్రణాదయుల కొంకోకనాంటి కేగి సు
[illegible] లు వారు లంకా నమజు ల్మపి మంద సిలించి రొప్పుగ నా. 99

[illegible]
[illegible] వొలి సేవిడు [illegible]
[illegible] మిండి రప్పిల
[illegible] పరిదేశ [illegible] గల దే. 100

సీ. [illegible] క వేడవాఁ డడిగినఁ
గరమున నన్న రొక్కంబు బోసంగు
నాకొని క్షుధ నుంచి చూచి దుర్భిక్షున
కిరికి హస్తాంగుళీయక మొసంగు
[illegible] కార్యమునకుఁ బిగువారు గోరిన
నప్పుఁ దీసి యొసంగు నంతలోన
నా పరాబలవారి లాలించి వచ్చినఁ
బెనకట్టి పుట్టముల్ దయయ కిచ్చు
గీ. [illegible] చెప్పెద్దిసు వదాన్యుండు గలఁ డె
[illegible] కిల [illegible] కబంధువు లెల్ల దూర
మైనఁ బరలోకబంధువు లంటి వెంటఁ
దగిలి [illegible]లఁ దేగకానికిఁ బర మె [illegible]. 101

వ. ఇవ్విధంబున నందుండి సాధుజనులపై ప్రీతిచే నిల్లు మఱచి వారిం దమ
వారికంటె నధికబంధువులు గాఁ దలంచుచుఁ గాలంబుం గడపుచు
న్నంత. 102

క. ఎన్నెన్ని స్వాదువస్తువు
లున్నం గడ కొత్తుఁ గాని యొక్కించుక నా
ల్క న్నినిచి యోకిలించును
కన్నెకు నన్నంబుఁ దినుట గడ్డై తోఁచెన్. 103

మత్తకోకిల.
వాలుచూపుల మేలిమాటల వాసి తగ్గఁ గ్రమంబు గాఁ
గేలికానయానముల్ మదికి న్భరంబు గఁ దోఁచె న
య్యాళి యు న్వేగ కై తనర్చె నయారె యాసతి నాధుకెం
గేలియూఁతను వీడి మూఁపునఁ గేలుఁ జేర్చె శ్రమంబునన్. 104

ఆ. మంద మైననడక మందతరం బయ్యె
ధవళ మైనమోము ధవళతరము
నర్హ మింత నట్టి వ్యత్యస్త మొక్కటి
సూక్ష్మ మైనకౌను స్థూల మయ్యె. 105

ఉ. అంగము లెల్ల లావయినయప్పుడు కౌను గృశించె నిప్పు డ
య్యంగము లెల్లఁ జిక్కఁగ మహత్త్వముఁ జెందెను గౌను చిత్ర మ
య్యంగన మేను కౌనులకు నబ్జభవుండు సృజించువేళ నే
భంగినిఁ గీ లొనర్చె నొకొ పద్మజుచేత యెఱుంగ శక్య మే. 106


ఉ. [illegible] పడెం నో యని నేర్పున మేలుతీసల
[illegible] మస్య మిపు డల్లన బెంపు వహించు చుంటచే
[illegible] జేసి [illegible] ప్రయోజనసౌన్యత నన్నయప్లు గా
[illegible] మ[illegible]సు ప్వడచె నంబుజపత్రవిశాలనేత్రకుఁ. 107

ఆ. [illegible] యొగి సాఁగుచుండఁగ
[illegible] తీగ [illegible] సాఁగ
[illegible] విత్రత [illegible]చుండఁగఁ
[illegible] మోహ[illegible]ము విత్తమయ్యె. 108

ఉ. [illegible] నోటఁ బెట్టినివి యిష్టము లై మదిఁ దోఁచి భర్తతో
[illegible] మా[illegible]ంచుటకు వేడ్క వహింపదు నాన నానియా
[illegible] యెఱింగి యాతఁ డవి చక్క టిదెచ్చినఁ జేతఁ బూని యా
[illegible]న్నది నాకు నై శ్రమముఁ జెందునొ నాథుఁ డటంచుఁ జింతిలుఁ.

శా. [illegible]ప్రియుఁ గర్భమందుఁ గొను నాపార్శ్విక్కు నుంబోలె నీ
రాజీవాయతనేత్రి చూడ బెడఁ గై రాజిల్లు చున్నట్టిస
[illegible]జంబుఁ ధరియించుచుండెఁ గద యాతిగ్మాంశునిం బోలె నిం
[illegible] నోత్తము ముండె నో యనుచుఁ దా నెడ్వడ్డ భావించెడుఁ.

వ. [illegible]ంబున [illegible]యామేకీ లూయిసాదేవి [illegible]దంబు నిస్తరించి క్రమంబునం బాపుష్టాంగి యై కళాసంపూర్ణయైన చంద్రమూర్తియుం బోలె మనోజ్ఞాంగియై నిండుమా లై యుండ నాకెంటుప్రభువర్యుం డు నాకుం బ్రథమాపత్యం బన్యదేశంబునం గలుగుట యనర్హం బని తలంచి యొక్క నాఁడు. 111



కెన్సిగుటన్ నగరము. రాజ్ఞిగారు జన్మించిన గృహము. 29.

చ. అరదముపైఁ బొలంతి నిడి యశ్వపువాగెలఁ దానె పూని సా
గిరికులు కొంతదూర మరుగన్ విడఁ జాలక వీడి యామెముం
గురు లొకయింతదూరముఁ గనుంగొంచు హయంబుల మెల్లమెల్లనం
జరపుచు నుత్తరాంబునిధి శాఖఁ గనెం దడవేగి వేడ్కతోన్. 112

క. కాండధిని దాటి మరలం
గొండొకడ వ్వేగి రాచకొలమునఁగలవా
రుండఁగ నుచితం బగు నిం
గ్లాండునఁ గెన్సింగ్టు నను నగరమునకేగెన్. 113

క. అందు వసింపఁగ భామిని
కిం దొమ్మిదినెలలు నిండెఁ గెన్సింగ్టనులో
సుందరులు వార్ధిపార్ధుం
బొందుగఁ గనిపెట్టి వచ్చి పోదురు నెమ్మిన్. 114

గీ. సతికి నీశ్వాళ్యదుపార్ధులు జరుగు చుండ
నామెపైఁ బ్రీతి యంతంత కతిశయించి
ఫలముగర్భమునంగలకలమలక్ష్మి
బోలెఁ గాంచుచు ముదమునఁ బొదలె నతఁడు. 115

సీ. యువజనంబుల నెల్ల నురుతరసంమోహ
మగ్నులఁ గావించు మాంత్రికుండు
ప్రబలజిహ్వాదోష బాధితకోకిల
వాగ్బంధ ముడిపెడు వైద్యవరుఁడు

మాప్పిన్ని యత్నమటఁ మాలుతేంట్లకు రస
దానం బొనర్చెడు ధర్మశాలి
శాఖిలతాగుల్మ శైలూషులకు మంచి
పాత్రముల్ నియమించు సూత్రధారుఁ

గీ. దగుచుఁ బాగ డొందియొకక్రొత్త సొగసు నొసఁగి
లోకముల నెల్ల నపు డన్య థాకరించు
శక్తిచే మించుచుండు వసంతసమయ
మఖిలదేశంబు గొబ్బున నావరించె. 116

క. ధరణీరుహములు తామొం
డొరుతో నిక్కార్య మిట్టి లోకకాలమునన్
జరుపుద మనుకొని చేసిన
కరణిన్ సొరుగాకులెల్లఁ గ్రక్కున రాల్చెన్. 117

సీ. తోలు దోల్త మోసులై తోఁచిమ్రాఁకులనంటి
కోయిలకన్నుల కొమరుమిగులుఁ
దల యెత్తి మెల్లన మొలక లై కాన్పించి
పికిలికుచ్చులరీతిఁ బెంపుఁ జూపు
నంతంత నెక్కొని యా కేరుపడునంతఁ
గృకవాకుశిఖలను గ్రేణిసేయుఁ
గొనసాఁగి తీవ లై మొనఁ జూపు చున్నంత
గరుడపక్షంబుల మురువుఁ జూపుఁ

గీ. గాచి సాఁగించు మరుని చేకత్తు లనఁగ
వేళవేళకు నొకకొంత డాలుఁ బూని
మంజిమంబున కిరవైన కెంజివురులు
మెల్లమెల్లన మ్రాఁకుల నుల్లసిల్లె. 118

గీ. వృద్ధలకు నస్తిరనిఁ జిత్తవృత్తి గిలఁగొఁ
దరుణజనముల నిఁకఁ జెప్పఁ దలఁప నేల
మోఁడుమ్రాఁకులు చక్కనిమొలక లెత్తె
నింక నెలమ్రాఁకులను వచియింప నేల. 119

క. ప్రసవించె నెల్లవల్లులుఁ
గుసుమముల వసంతవేళఁ గోమలరీతిం
బ్రసవించెడు నీగతి నొక
కుసుమము నెడ్వర్డువిభుని కోడలి యనఁగన్. 120

క. నాయంతటియేలిక యీ
చాయం బ్రభవించు నంచు సకుతూహలుఁడై
పాయక కనుఁగొనుటకు నన
ఛాయాప్రియుఁ డుత్తరమునఁ జనఁగఁదొడంగెన్. 121

చ. త్వర పడి కర్జముల్ జరపి వచ్చెదువారు నవచ్చి క్రమ్మరన్
జరుపుదు మన్నవారలు నుజయ్యన నిండ్లకు వచ్చి కార్యముల్
జెరచెడు వారు వైరి పెరసీమల కేగినకార్యతత్పరుల్
దరుణులఁ జూచువేడ్క యెడదం బెరరేఁచఁగ నట్టియామనిన్ 122

ఉ. ఓ కోమలాంగులార! వినుఁడో పురుషోత్తములార! యిల్లు పం
చాయుధునాజ్ఞఁ గోయిలలు నామని వేళల పాడ కుండుఁడో
హో యని యెల్లవారు విన నుచ్ఛ్రితదీర్ఘసుకలస్వనంబుతోఁ
గోయని కూయుచు న్నద్రికలఁ గ్రమ్మరి చాటుఁ దొడంగ నయ్యెడన్. 123

క. ఆ తైపలు స్వాదుమకరం
ద స్తైలు వినియుఁ గ్రోలి తరుణులతోడన్
మత్తిలి మధుప్రతతులు గా
నమ్ములు సేయఁ దొడంగె నవనవఫణితిన్. 124

తే. నిర్మలులకు నుపకృతియు ననిర్మలులకు
నపకృతియుఁ జేయు నేలిక యనుటెంచు
నవిధముఁ బ్రకటించుకరణి నయ్యవసరమున
వెలుఁగు లక్ష్మికృష్ణని సహించె నలఁగె నిశలు. 125

గీ. దినలు నీహారమును బాసి తెల్వి మీఱె
నాకసం బభ్రశూన్య మై యమల మయ్యెఁ
బుష్పితారామలసిత మై పుడమి యొసఁగెఁ
బ్రజలు భాసిల్లి రపుడు నీరుజత గాంచి. 126

ఉ. అట్టికనిర్మలంపుసమయంబున నెమ్మదిఁ గొంటు జేనికిం
బొట్టినమోదవార్ధి వెలి దొల్కఁగ నెచ్చెలిపిందుకన్దొవల్
నెట్టన నుల్లసిల్ల రమణీమణి యా మొరలూయిసాఖ్యకుం
బుట్టె సుపుత్రి శుభ్రరుచిఁ బూర్వదిగంగన కిందులేఖ నాన్. 127

క. పదునెనిమిదిశతములపైఁ
బదితొమ్మిదియైనక్రీస్తువర్షమునం ది
ర్వదినాల్గవమెయినెలనిశ
నుదయించెఁ జతుర్థఘంట నుత్సవ మలరన్. 128

చ. అనుపహతప్రమోదఘటనాసదృశం బగునట్టిపుత్త్రికా
జననశుభప్రవృత్తిని వెస న్వినిపించినసత్ప్రియాసఖీ
జనమునకుం బ్రతిప్రియ మొసంగుటకుం దగినట్టివస్త్రముం
గనుఁగొన లేక చిత్తమునఁ గ్లానచింత యొనంచె మోహమున్. 129

ఉ. దాదులగుంపు బాలికకుఁ దానముఁజేసి కవోష్ణవారిచే
మోదము మీఱఁ గాఁ గుబుసముం దొడి పొత్తుల నించె శుక్తిగ
ర్భోదిత మైనమౌక్తికము నొప్పుగఁ బుల్లడిఁ గొంచి చేర్చినన్
నేడఁగి రేకుసంపుటము గీల్కొనఁ జేసినభాతి మీఱఁగన్. 130

క. తల్లియు నప్పుడు గమురం
జిల్లెను బాలామణీవిశేషితరుచి నై
వల్లిక విస్ఫుటసుమనో
వల్లరిచే వాసి మీఱువైఖరి దోఁపన్. 131

క. చల్లనికమ్మనితెమ్మెర
యెల్లెడల న్వీచె లోకహితవార్తం దా
నుల్లాసంబున జనులకుఁ
జెల్లము సేయంగఁ గోరి తిరుగు ననం గాన్. 132

గీ. ఇట్టి సుభవార్త నగరమం దెల్లఁ బ్రాఁకి
శయ్యపై నున్నవారలం దరఁ జేరి
శ్రుతిపుటంబుల నమృతంబు సోఁకి యపుడు
మేలు సేఁత ని ద్దురఁ మేలుకొల్పె. 133

ఆ. భాగ్యలక్షణములు ప్రచ్ఛన్నమై యున్నఁ
గన్నవారి కెల్లఁ గనులపండు
విన్నవారి కెల్ల వీనులవిం దయ్యె
బాల పుట్టినాఁడె మేలి రాచు. 134

ఉ. ఇంత గదమ్మ కన్నని శేశ్వరుఁ డమ్మ మొగంబు వానిలోఁ
గొంత గదమ్మ నెన్నుదురు కోమలదేహము వానికాంతితోఁ
బంతము లాడు నమ్మ యవిభావిత మోఁ గద యమ్మ కాను ఒక
వింత గదమ్మ రూపు కనిపించిని పక్కిరి చాన లక్కమణ. 135

ఉ. అంతట లోకరక్షణపరాయణ రాణి జనించుట న్విని
కాంతుఁడు మోమున న్నగవు గ్రమ్మ పయింబయి వెల్లిగొల్పఁగా
సంతస మందుచుండె నన నొక్కనితే ల్పడయించెఁ బ్రాద్దిశో
పాంతమునందుఁ బొల్చె నటుపై నరుణత్వము కొంతవేళకున్. 136

మ. ప్రమదారత్నము కెంటుభూపకళత్రం బార్యచారిత్ర యా
కొమరుం గాంచె నటంచు నీడజము లుద్ఘోషించెచో దిక్కులం
గమలంబు ల్వికసించె సాధుజనచిత్తంబు ల్వెలెన్ వృద్ధ్యుపం
గమదంబు ల్పుకళించె దర్జనలయత్వో లబ్బితెనిర్త్రికటన్. 137

సీ. వెలవెలఁబారె దివ్వెలు దవ్వుసాఁగిన
కిరణముల నంతంతఁ గరము ముడిచి
తెలతెలవారె దిక్కులు చూడఁజూడఁగ
నిరులమొత్తమ్ములఁ బరిమివైచి
కలకల లాఁడె జక్కవలు మక్కువ మీఱి
విరహసంతాపంబు విడల నడఁచి
మలమల లాఁడె వెన్నెలపుల్గు లాఁకఁటఁ
వాతిచెంగటికూడు వాసి కోప

గీ. శోభితు లశోభు లౌదు రశోభు లనిక
శోభులై మరు దుఃఖితుల్ సుఖితు లౌదు
రార్తసుఖులును దుఃఖితు లౌదు రహహ!
కాలమహిమంబు వర్ణింపఁ గలరె యెవరు. 138

చ. కలువల కేఁడు డిందుపడెఁ గాంతివిహీనము లయ్యె నెల్లచు
క్కలు వలకేఁడు జేయుపనిఁ గానక చేవిలు నమ్మె లోకొక్కడం
దొలఁగఁగవైచె దీపములు దుర్దిగె నినుం డుదయింపఁ దేజముల్
గలప్రభు వుల్లసిల్ల నిలఁ గాంతురె యన్యులు వైభవోన్నతిన్. 139

సీ. నను నిద్రవేళ నేలినదేవుఁడీపన
లేలెడు ననుచుఁ బ్రార్థించువారు
వింటిమి గద నేఁటివేకువఁ దొలుదొల్త
మేలివార్త యటంచు మెచ్చువారు

[illegible]నాలు న[illegible] జేసి నిలపినకార్యముల్
క్రమ్మరఁ జేయంగఁ గడఁగువారు
గా. [illegible] నున్న కాంతను విడ లేక
[illegible]డచి కేళిగృహంబు వెడలువారు

[illegible] కపి మోప్పు [illegible] నిన్నిద్రరక్తి
[illegible] నిమిరికొనుచు
[illegible] శయ్యపై నటునటించు
[illegible] 140

శా. [illegible]మణి పుట్టినట్టిదినముం దాబాలగోపాలముం
[illegible]ంతుల్ [illegible]బూని చిమ్ముచును గోపుల్ వేయువా రింపుగ
[illegible]మొ[illegible] నెక్కి చిత్రగతులం బాటించువారున్ రస
[illegible] బాడువారు నయి రప్పౌరుల్ దృఢోత్సాహు లై.

కం. [illegible] దానికౌతుక
[illegible] నెవ్వర్డు [illegible]కి నధిక[illegible]రముగా
[illegible] లాలించె [illegible]
[illegible] జెలులకున్ సరసులకున్. 142

సీ. ఆజ్ఞాపౌత్రిక నమర రష్యాచక్ర
వ[illegible]పే రాదని [illegible]రలు చుండ
[illegible]యి త్రినామంబు నొనఁగూర్చి గురుముఖ్య
ముఖ్యబంధుప్ర లెల్ల సఖ్యగరిమ

సలలితంబుగ నలగ్జాండ్రినావిక్టోరి
యా యను పేరిడి రవుడు మఱియు
మేలివసంతర్తువేళ జనించుట
గుసుమకోమలదేహాలసిత యాల

గీ. సుగుణసౌరభ్యవాసిత యగుటయుఁ దగ
నారసి వసంతకుసుమమం చాఖ్య యొసఁగి
రహహా యబ్బాల కనురూప మైననామ
మిడినవారలవైదగ్ధ్య మెన్ననరిది. 143

ఆ. గడియ కొక్కకరణిఁ గౌతుక మొనఁగూర్చుఁ
దల్లి కయ్యపత్యదర్శనంబు
కూఁతురూపు గడియక్రొత్తది యా నొకొ
మాతచూపు గడియ మారు నొక్కొ. 144

సీ. కరములు పాదముల్ గదలంగఁ బలుమారు
నూకొనునపు డొకయొరపు నెరపు
బోర్కాడి పిమ్మటఁ బొత్తుల నుత్తాన
శాయిని యై యొకసారుమీఱుఁ
బాలు ద్రావెడువేళఁ బలుగిప్పఁ జుబుకంబు
గంపించునపు డొకసొంపు బెంపుఁ
గనుబొమల్ వాతెర యొనరంగ విరచుచు
నేడుచుచో నొకయింపునింపు

గీ. నుగ్గిడెడువేళ చామలు బుగ్గమీట
ఘుటఘుటరవంబుతో నొకకొమరుఁ జూపు
నట్టిముద్దులుగుల్కెడుపట్టి నహహ!
కన్నయొలనాగ దే భాగ్యగరిమగాదె. 145

ఉ. ముంగురు లింపు మీఱుచును మోమునఁ దుంపెసలారఁ గాంచి హ
స్తాంగుళిపల్లవాగ్రముల నక్మిలి నజ్జనయిత్రి వేడ్కతో
జంగున బొలుబుగ్గలను జాఱుగతిన్ని మురింగి నంటెలోఁ
బొంగుచు నవ్వునాశిసువు ముద్దుఁగొనుం గద పుత్ర్యమెట్టితో. 146

క. ఒడయుల కొడయఁడ వైనా
పిడికిటఁ నీపుడమి నెల్లఁ బెట్టెడి నంచుం
బడిబడినిఁ జిన్నిముద్దుల
పడఁతుక పిడికిళ్ళ నపుడు బట్టుఁగ సాఁగెన్. 147

క. ఏకాలంబున నెద్ద
ద్దేకడ కేగినను జిత్త మెడయక తనయా
లోకనకౌతూహలముం
జేకొనుట న్మరల మరలఁ జెందుం గృహముల్. 148

మ. తనయం జేతుల నెత్తి ముద్దుఁగొని యంతన్ డించి యింకొక్కము
ద్దు నొసంగంగదె తల్లి యంచు మరలం దోడ్తోడ నే ముద్దుఁ గై
కొని యేతెంచుచు మళ్ళిమళ్ళి పడవిం గూర్మిన్ విలోకించుచుం
జని యొక్కించుక కర్జపుందెరపి నిచ్చన్ వచ్చు నాతం డొగిన్.

శా. నానాదోహదసంస్క్రియాపరిలసన్నైపుణ్యసంయుక్త ను
ద్యానాంతస్ఫుటపుష్పకల్ వలె నవాంగశ్రీ విరాజిల్లఁ గా
నానాఁటం బరిపుష్టిఁ జెందె బసినీనాళోల్లసద్బాలికా
నూనాంగంబులు చూడఁ జూడఁ జననీయుక్తోపచారంబులన్. 150

మ. అసితాబ్జేక్షణబాహువల్లరుల దుర్యం బైనమాసంబునం
గసుగందంగఁ జికిత్సకుం డిడినటీకా లుల్లసిల్లెం గదన్
బిసకాండంబుల హంసచంచునఖాలుల్ వెల్గొందుచందంబునన్
బొసఁగం దీవలఁ గంటకక్షతము లొప్పుల్ మీఱుతె రొప్పఁ గన్.

మ. అహహా! యాశిశుజన్మనక్షమున నన్యోన్యోపఘాతంబులన్
బహుబాధల్ బడువారు భూమిపతులం బాటింప కిచ్ఛాగతిన్
విహరింపం గఁ గడంగువారుఁ గరమున్ నిష్పచ్చరంబుల్ హరా
న్నిహతుల్ హెచ్చఁ గ నేఁగువారు నగుచు న్నిర్విణ్ణులై రెల్లరున్.

మ. సకలోర్వీశుల మేలఁ జాలినభవిష్యద్ధాత్రీశు జన్మింపఁ గాఁ
బ్రకటం బొప్పఁగ నిట్టిశోభ ముదయింపన్ సాఁగె మున్మున్నుగా
నకలంకాత్ములు తేజరిల్లుటకు మున్నా నిట్టియిక్కట్టులు పా
సకునిం గ్రమ్మె వె ధూమజాలములు పైపై జ్వాలకు న్మున్నుగాన్.

ఉ. ఉన్నియతోడ బుష్పముల నొప్పు దలిర్పఁ గఁ జేసి తల్లి యా
కన్నె కలంకరింప నది గాంచి యకృత్రిమనిత్యదీప్తిసం
పన్నిధి యౌవనంపుకుసుమంబునకుం గుసుమంబు లేల యం
చ న్నెలఁతల్ తదీయముఖచుంబనముం బొనరింత్రు నవ్వుచున్.

క. తేన కిం పగుభూపాలునకుం
జనకుం డీడఁ దనకు నిం పొందఁగ దుతోడవ్వం
జనని యిడు నయ్యహాత్త్య
మ్మునకున్ వాత్సల్యగరిమ ముచ్చటఁ దెలుపన్. 155

శా. సంతోషంబున నొక్కనాఁ డశోకమతాచార్యుం డు ప్రస్తావనన్
సంతానం బొనఁగూడినందులకుఁ బుంసంతాన మే యైన నిం
కింతై యుండును సంతసం బనుచుఁ బ్రిన్సెడ్వర్డుతోఁ బల్కె ధీ
మంతుం డాత్మఁ దశేషసాధుజనసమ్మానోక్తిచే నిట్లనన్. 156

క. అయ్యా మీరిటు లానతి
యియ్యం గాఁ బసు నె దూర మెఱిఁగినవా రా
దయ్యం బొసఁగినసంపతి
వెయ్యారులు ధనము గాదె వేఱొకఁ డేలా. 157

ఉ. ఎట్టికులప్రతిష్ఠలు వహింపఁగ నున్నదొ యెట్టి కీర్తికై
పుట్టెనొ యెట్టివైభవముఁ బొందునొ యెట్టిగుణాఢ్య యౌనొ యీ
పట్టి వెలంది యంచు వెడవాలుగఁ జూడఁగ వచ్చు నయ్య మీ
యట్టి రటంచుఁ బల్కె సుతయుం పతిఁ డెంతటివిత్స్నలుం గోకో. 158

వ. ఇట్లు కెన్సింగ్టను పురంబున నయ్యలగ్జాండ్రి నావిక్టోరియా కుమారి
కామణికి మాసపంచకంబు సుఖంబునం జరుగ నొక్కనాఁ డాదంప
తులు వ్యాద్యం బగుపురంబున నివసించువేడుక బొడమ వసంతకుసు
మాలంకృతు లై నిర్గమించి యింగ్లండుదేశంబున దక్షిణసముద్రతీరం
బున కలంకారం బైన సిడ్మౌతు నాఁ బరఁగు పట్టణం బ్రవేశించి యుం
డిరంత. 159

ఆ. అన్వసంతకుసుమ మామోదమును బెంపఁ
దత్పరైకవృత్తిఁ దవిలి యందు
వారిచిత్తభృంగ వరయుగళ మొక్క-
క్షణముఁ బాసి యుండఁ జాల దయ్యె. 160

సీ. తండ్రియాజ్ఞాగ్రజభూ ధవుఁడు నిరర్గళ
వృత్తిమై రాజ్యంబు నేలు చుండ
నతనిపరోక్షంబు నందుఁ బీరమునకుఁ
దనముగ్గు రన్నలు నొనరియుండ
వారికి సంతతి వరలె నేసియు నది
యేలిక యౌటకుఁ జాలి యుండ
దైవయోగంబునఁ దనకునుఁ గొమారులు
బుట్టినవారలు పొసఁగి యుండ
గీ. నార యెడ్వర్డు తనకూఁతు నాప్తులకును
జూపు నింగ్లండురాణి యంచును ముదమున
నిన్నిసోపానములు దాటి యున్నతపద
మొందు నని యెంచు నే దైవయోగ మెటులొ. 161

ఆ. వేఁడి యింత సోఁకి వాడు సూపక యుండఁ
బలువురికరములను నలఁగ కుండఁ
గరువలి యును దాఁకి పరువంబు జెడ కుండ
నెసఁగె నవ్వసంతకుసుమ మెలమి. 162

క. ఒకనాఁ డుపమాతృ ప్రాక్షి
మ్మకటక నల్లాండ్రడెందెన్ సముత్సుకమున నె
క్కి కొని కనోపించునటె
రా కన్నాద్దన సంచరింప నిండఁగ వింటెన్ 163

శా. బాలుం డొక్కఁడు నొక్కపక్షి నిపలం బాకం గవిబ్బాలుగా
నాలోకించి తుపాకిఁ బ్రేలఁ గరి నేయం దప్పి విక్టోరియా
ఫాలభాగంబును నొత్తి పోయి నక్రియం బాలెం బదాకస్మికా
ఖేలత్వంబున ఘొల్లు మం చలుజనుల్ భీతిల్లి క్రొక్కుమ్మడిన్. 164

గీ. అట్టియాపద యాసన్నమై తొలఁగుట
నామె చిరజీవిని యనంగ ననువు పడియె
నాపదలఁ బట్టి పడఁగొంబు నాయు వనుచు
నెల్లవారలుఁ బల్కుట కల్ల యగునె. 165

క. అవ్వేఁటకానిఁ గొంపఱు
చివ్వన నెవ్వఁడుచెంతఁ జేర్చఁ గ నతఁడున్
దవ్వుల కేగఁ గ నలెఁ గా
కివ్విధమునఁ జేయ వచ్చునే యని విడచెన్. 166

ఉ. ప్రాణసమాన యైన తనపట్టికి జీవితమున్ హరింప నా
హాని యొనర్పఁ గాఁ గడఁగునంతటిబాలిశు నొవ్వ నాడఁ గా
నైనఁ దలంప కూరక యె యన్పినయంతటిసాధు వుండు నే
యానరవర్యసచ్చరిత మాతని కే తగుఁ గాక యెంచఁ గన్. 167

క. ఈకరణి నతఁడు పుణ్య
శ్లోకుం డై తనదువిపులశుభచరిత్రలచే
లోకుల నెల్లం బనకన్
లోకునిఁ గాఁ జేసె నపు డనుద్ధతిమీఱన్. 168

క. అయ్యోధ్య ప్రాక యప్పుడు
నయ్యాళి యొనర్ప గ్రామబాహ్యస్థలియం
దొయ్యనఁ జరించి మరలం
జయ్యన హిమసిక్తసిచయచయుఁ డై వచ్చెన్. 169

చ. పరగఁగ బుద్ధికర్త్రి చెడఁబాయ వటుందురు గా దె యాత డ
ప్పురమున వచ్చి వేగఁ దడిబట్టలు వీడక ము న్నె ముంగిటన్
వరవుడపుంబొలంతి యలబాలను లాలన జేయు చుండఁ గాఁ
గరములఁ బట్టి యెత్తికొని కౌఁగిటఁ జేర్చుచు ముద్దు సేయుచున్.

క. తడ పిగతిఁ దడిపుట్టము
విడువక వాత్సల్యరసము వెల్లిఁ గొనం గా
బుడుతతమి నున్న యతనికిఁ
బొడమెన్ శైత్యాతిరేకమున వేకి మెయిన్. 171

ఉ. వెజ్జులు వచ్చి మందులును వేళ్ళకషాయము లెన్ని యిచ్చినన్
న జ్జధికంబు గాఁ దొడఁగె నాడులు దొట్రిలె నాడునాటికిన్
నెజ్జపయిం దివానిశముఁ జేర్చినయంగము గ్రుక్కె నన్నముం
బజ్జ విడం బ్రసక్తియును బాసె నికేమన గెంటు లేనికిన్. 172

చ. పడఁతుక దుఃఖవారినిధిపా లొనరించి యు ముద్దుపట్టికిం
బడయక యుండఁ జేసె పితృపాలనసౌఖ్యము గన్నతల్లికిం
గడుపున వెట్టెఁ జేసెగుణగణ్యులసంఖ్యకు లోటుఁ జేసిపై
నుడువ నశక్య మౌదశను నోట నచింపఁగ నెట్టు గా నగున్. 173

ఉ. అక్కట! యన్యదేశమున నామెయిలాయిప చూడఁ జుట్టముల్
మ్రొక్కఁగ దైన్యముం గనక రోజెడు నప్పసిపాప నయ్యెడం
జక్కటిఁ దీసికొంచు నతిసాంద్రవినిర్గళితాశ్రుధారయై
పెక్కుతెఱంగులన్ విభునిఁ జేర్కొని పొక్కఁగ సాఁగె నెంతయున్

ఉ. హా సుగుణాఢ్య! నన్ను విడనాడితె హా నరజాగ్ర్యపుత్త్రి! నేఁ
జేసిననేర మేమి యిటు జేయఁగ హా కులదీపకా! ననుం
బాసి చనంగ నా నె చిఱుపాపఁ గరంబులఁ బట్టి దగ్గరం
దీసుక ప్రేమ నిట్టములఁ దేల్చెడువా రిఁక నెవ్వ రయ్యయో. 175

క. ఇటు పనరుచు నాసతి చెం
గటిహితు లోదార్పఁ గొంత గాంచెఁ బ్రకృతి నం
తటిలోన లియోఫా ల్డ
చ్చటికిం జనుదెంచి యాపుగు సైదోమనకున్ 176

గీ. సాంత్వవాదములను దుఃఖశాంతిఁ జేసి
యామె నత్తింట నుంచుట యర్హ మనుచు
మేనఁగోడలితో రాజధాని యైన
పుడమి తొడవగులండనుపురముఁ జేర్చె. 177

ఉ. ఎన్నఁగఁ గోరుచుట్టుపయి నే పడె రోఁకటిదెబ్బ యన్న య
ట్లిన్న యుఁ జెల్లెలున్ శిశువు నన్నగరంబును జెందునాఁడె యా
పన్నత నొందె రాజ్యపదపాలుఁడు మూఁడవజార్జి యక్కటా!
యన్నిసు వెన్నికష్టముల నందఁ దగె న్నెల లేదు దాఁటఁగన్. 178

వ. ఇట్లలగ్జాండ్రినా విక్టోరియా బాలికకుం దండ్రి తాతలు నామమా
త్రశేషు లౌటం జేసి మాతులుం డయిన లియోఫోల్డు తన చెల్లెలిం
గోడలిం గ్లేర్మ్రంబు నాఁ బరఁగుతనవిఁటికి నప్పు డప్పుడు గొంపో
వుచుం దనవిత్తంబు నం దించించుక వారలకుం బుచ్చుచుఁ దన కా
ర్యంబు లందు ముఖ్యంతుగా వారి యోగక్షేమంబు లరయుట యె
ప్రధానంబు జేసికొని జాగరూకుం డై యుండె నంత. 179

ఉ. మెండుగ భూరిసంపదల మేటి యనం దనరారి చూడఁగ
న్పండువ యౌసిరిం దనరి బ్రన్స్విక వంశపురాజధాని యిం
గ్లండున కెన్నఁ గాఁ దగినలాంఛన మై విలసిల్లు నెంత యున్
లండనునామధేయమున లక్ష్మి నసించెడు తెల్లదమ్మి నాన్. 180

సీ. ఆపురంబున నుండు గోపురంబులు లక్ష్మి
కాపురం బున్నట్టి లేపుఁజూపు
నావీఁటు దనరుపవనీవాటములు పూల
చే వాటమగు నొప్పుచేత నొప్పు
నాపట్టణంబునఁ జూపట్టుఁగడిమికిఁ
జేపట్టు గా మించు సేన లెలమి
నానగరంబునఁ గానఁగ రాఁ డొకఁ
డైన గరా సెంత యారసినను

వసంతకుసుమము.

[illegible] గాన
[illegible] ఒనుము(
[illegible] వాక్ప్రౌఢి మెరయ
[illegible] 181

[illegible] మహ్వకని స్థైర్యం బూన కిచ్ఛాగతిం
[illegible] కాశరవివినిర్గచ్ఛన్మహాగోళదీ
[illegible] జముపం దా నై యోధముఖ్యం వనం
[illegible] వేడిం వైపయిం జిమ్మచుణ్. 182

[illegible]
[illegible] కిరణం వానే
[illegible] గా
[illegible] వేజె ఐలయు నె జోడుల్. 183

[illegible] రవంతిము లైనసువర్ణముద్రికల్
[illegible] కిచ్చి పుచ్చుకొను పట్లను భృత్యులవేతనంబులన్
[illegible] వేళలను వెండిని రాగి నొనర్చునాణెముల్
[illegible] లేవు విడిమ్మట్టు గిదా నగరంబు లచ్చికిన్. 184

[illegible] బలసమాకృష్ట మా
బండ్లగుం పాకయోరం బరచు చుండ
[illegible] జవనంతము లౌనశ్వ
శకటంబు [illegible] ఐంక ఐరుగు చుండ

వానికివానికిఁ బై నేఁగురయమునఁ
ద్రాక్షపుటుబం ల్గొక్కయిక్కఁ బోవ
వాని వానిని వాని వంచించి పరచెడు
పానబంక్తు నొకయెడం బాలుమమండ

గీ. నవ్వురీమణి చక్రమయంబు గాఁగ
యంత్రశాలవిధంబున ఎగురును మీఁఱఁ
బెక్కురసముల బధిరితదిక్కు మై మి
మాటిమాటికిఁ గడలికి మారుమ్రోయు. 185

క. అరిజనులకు దుస్తరము మ
కరముఖజాతునిలయము నగాధము కృత్తకే
తరము ను నాపికసైనిక
భరతము నగుపరిఖ దనరుఁ బట్టణమునకున్. 186

ఉ. ఎల్లపురీవరం బలకు నేలికి యిప్పురి యందుఁ జక్కఁగాఁ
దెల్లము సేయ నెన్నగుటఁ గప్పనమేల శశికాంతవప్ర మై
తెల్లనియాకృతిం దనర గజ్జసమాఖ్యనదీలలామకు
త్ఫుల్లతరంగరంగ మయి పొల్పు వహించును పక్కనంగనన్. 187

ఉ. ఓడలవారల న్నటి మహోన్నతమై గొప్పు లెంపు నిండుగ న
మేడలబారు లొప్పెను మేఘభూషణ మైయుమునంగఁ గాఁ
జూడఁగ వింతనాలపుఁ జోద్యము గాఁ కేఫిల లోకి య
య్యోడలు నిర్ణయింపఁబడి నచ్చితపేచువిలాసంబు లై. 188

మ. అచట న్వేటిగృహస్థు లుచ్చైకై సౌహార్మ్యాళిపైఁ గేతువుల్
నిచయించంగ వసంతరాశిమున జంద్రుంపుఁబోవల్ మింటిపైఁ
బచరించెం గని హర్మ్యవాహుఁడు పురీ వాస్తవ్యసంసారి యై
ప్రచరించెం బై పగఁ దాను గొన్నిపడిగల్ భాస్వత్కతి న్నిల్పె నాఁ.

గీ. వేవెలుంగులవేలుపు పేటిభటుల
తేజమున కోర్వరిక్షిన తెలుఁగు దోపఁ
బహుసమయములఁ గన రాక పట్టుపగిఁటఁ
దొంగిమాయిచు నల్లనఁ దొలఁగి చనును. 190

శా. కాంతుల్ గాంతలఁ గూడి శ్రేమ్సుతటినీ కంజాతవాతమ్ము ల
త్యాంతోద్యానలతానికుంజముల మందప్రక్రియం బాఁకుచున్
శ్రాంతిం దీర్ప సుధాయమానపలసల్లాపు లై యందు ఘ
ప్రాంతంబందుఁ జరించు చుందురు గృహీతాన్యోన్యహస్తాగ్రు లై.

చ. అట వినువాకపోల్కె శుచి యై రుచిరాంబుసమృద్ధ యైనయ
త్తటిని యొకానొక ప్లీవము దట్టముగాఁ గురియంగ నీరు మి
క్కుటముగ గడ్డ కట్టి పథికుల్ పదచారమునం జరింపఁ గాఁ
బటికపుకుట్టిమంబుక్రియ భాసిలు నిద్దపు కాంతులొప్పఁగన్. 192

గీ. చాల వొకటి మరలఁగఁ జేయుశక్తి లేదు
లండనుపురీపరంబున నుండువారి
కనెదునపకీర్తి యును దెల్ల నాచుఁ దోఁచె
నన్యవస్తువు లిఁకఁ దెల్ల నాట యరుదె 193

ఉ. ఎక్కడఁ జూచినం బుడమి యీనినచాడ్పునఁ బౌరమానవుల్
పెక్కుగృహాంబులన్ విపణివీథులఁ బంచల రచ్చపట్టులం
గ్రిక్కిరియంగ నుండి పరికింపఁగ విస్తృత మైనవీఁట నొ
క్కొక్కెడఁ బట్టు చాలక యెయుందురు నావల క్షేమ్మునిమ్మగన్.

సీ. ఏదేశవాసుల నెఱుఁగఁ దలంచిన
నాపట్టణంబున నరయ వలయు
నేచిత్రశిల్పంబు లీక్షింప మనికొన్న
నాపట్టణంబున నరయ వలయు
నెట్టిదుర్లభవస్తు వెంచి చూచెద మన్న
నాపట్టణంబున నరయవలయు
నెట్టివిన్నాణముల్ పట్టి యెంచెద మన్న
నాపట్టణంబున నరయవలయు

గీ. నచటిసొబగుల నింపుగా నరయువాఁడు
మదిని వైరాగ్యవృత్తిచే మరలుఁ గాక
యెన్నటికి నైనఁ దృప్తిజనింపఁ గలదె
పదులు నూఱులు వేలు ను బలుకు లేల. 195

శా. ఆలంకమ్పురరాజ్యపీఠమున ముఖ్యామాత్యు లున్ సైనికుల్
శీలశ్రేష్ఠులుఁ గూడి నాలుగవజార్జి న్నిల్పఁ గా నాతఁడుం
బాలించె న్మహీమండలంబు బగఱ న్మర్దించి సామంతభూ
పాలుర్ దా మకిగాఫు లై కొలచి కప్పంబుల్ మగుల్ తో స్ట్రిడన్

గీ. అత్తఁడు దండ్రికి నీవు గా నవని నేల
నెల్లవారికి మఱియు సంధిల్లెఁ గాని
జారచోరులకును సత్యహానికులకు
కూళలకు నింత సుఖము చేకూర దయ్యె. 197

ఆ. పతివియోగదుఃఖవతి యైనతనతల్లి
నూఱడింప వచ్చు యున్నతనయ
తండ్రిఁ బోలుపెద్దతండ్రి యతఁ డార్యుఁడును
కూఁతు రవ్వసంతకుసుమ మరసె. 198

చ. జనకుఁ డటంచుఁ జేతులను జాఁచి పయిం బడ యార్యుఁ డేఁడు న
త్తనయను ముద్దుఁ బెట్టుకొని దగ్గరఁ దీయుచుఁ దండ్రిఁ బోలె దా
ననుపమవత్సలత్వమున నామెకు నిష్టము లైనవస్తువుల్
బనిపడి తెచ్చి యిచ్చి తనపట్టినలెం గను చుండు నిచ్చలున్. 199

ఉ. తక్కిన యట్టి పెద్దపినతండ్రు లనాదరణంబు సేయఁ గా
నక్కుమితెంపదయం బెనుచు చమ్మరిలూయిస యించుకించు కే
రొక్కము న్యాయసాంఘికనరుల్ దమ కియ్యఁ గఁ జాలిచాలమిం
బొక్కుచు నెట్టకేని దినముల్ వెడలించుచు నుండె నీక్రియన్.

సీ. కాలుసేతులు మోపి నేలఁబ్రాఁకుచు నుండ
నొత్తె నేమో యని తత్తఁఱిల్లు
పిద్దముల్ సేయుచు దద్దరిల్లి పడంగ
నొచ్చె నేమో యని నొచ్చుకొనుచు

నగ వొప్పఁ దప్పటడుగు లిడి పూలంగఁ
బడు నేమొకో యని పట్టి యెత్తు
గుఱుకుపఱ్వున వచ్చి తనపైనిఁ బడు ముండ
నలసె నేమో యని యక్కుఁ జేర్చు

గీ. బువ్వ దినువేళ నిందుక పొరక వారి
నెదఁ గిరంబునఁ జఱుచుడు బెదర గాఁడు
బిడ్డతోఁ బుట్టి పెరగాడుపేర్మి మిగుల
కన్నవారలచిత్తముల్ గలఁచె పరము. 201

వ. అంత నొక్కదినంబున నొకదాది లీలావిహారార్థంబు గాఁ గ్రీవర్షి పాత్రియై వనం గలయెడ్వడ్డసినూచు నొక్క జనవాశ్వంబు లంబూన్నినపుష్పరసంబుపై మునిచి ధాత్రీవాసనంవాసిమ్యాంబు లగు తావులం బ్రిప్పు ముండ నొకసారి మేయుంబు ఎ మసాపి ఎలం దాఁకనది బెపరి సారిన కనళం బై సూలిన నబ్బాలిక చక్రవ్యయాంతరాళంబునం బడిన నొక్కతైనికుండు రిరీయచేలాంచలంబుఁ బట్టి యాకర్షించి తనకిరంబుల నెత్తి యట్టియాపదం దొలంగించె నిట్టిశంబుల కల్ల సుఖపరిపాలనంబుఁ జేయు సేవికసాని నంపిక బాల్యంబులవలన నాకర్షించి యిచ్చినయాకర్మశీలుని విలంబుఁ గానియాడ నశక్యం బై యుండుం దడునంతరంబ. 202

మ. పలువన్నెల్ గలపాపడల్ దొడుగుదుం బల్వన్నెలౌ కప్పునం
బులు పెక్కుల్ సవరింతుఁ దున్నుమిక చందంబుల్ వేణి గా దద్దుముల్
నలకొప్పుల్ రచియింతు మున్ వెనుకకున్ వక్రంబు లై వ్రేలఁగాఁ
గలయ న్నిప్పుడు వేళ కొక్కొకయలంకారం బిడుం బుత్రికన్.

క. హితమితవ్యాహారమ్ము ని
యతకాలపునిద్దరయును నన్నములపొందున్
మిత మగునాటలవేడుక
జతనంబునఁ బిడ్డ కొమకు జరుపుచు నుండన్. 204

చ. తొడవుల కెల్లఁ బల్తొడవు తోరపువిద్య యొ పూరుషాళికిం
బడఁతుల కద్ది నేరుచుట మంచి దటంచును బాల కష్ట క
ట్టిడెమెయి విద్య నేర్పుటకు డాక్టరుడేవిసు దత్సహాయఁ గా
నపరఁ గ జేసె వెస్లెహిజ నన్ దొరసాని నొనర్చె గొజ్జలన్. 205

శా. ఆబాలామణి వారియాస్తలకు లోనై వారిశిక్షాగతి
ప్రాబల్యంబు స్వబుద్ధిశక్తిఁ బెరరేఁపం జెచ్చెరన్ మారుత
ప్రాబల్యంబునఁ గూడి నాఁడు జెలరేఁపన్ వారిధిం బోలె వి
ద్యాబాహుళ్యము సంతరించఁ గొడఁగెన్ స్వల్పప్రయత్నంబునన్.

ఉ. విత్తునఁ జక్కఁగా నడఁగి వృక్షము నీ రానఁగూడునంత మో
సెత్తినభంగి బాలమది నిమ్ముగ నెక్కొని యున్న సత్యసం
పత్తి దయానువృత్తి యును బాడి యు సద్గురుబోధనంబుచే
సత్త్వవఁ బూని పైపయిని సాఁగ దొడంగెఁ గ్రమక్రమంబునన్. 207

క. శంకర విను వివరించెద
నంకురదశ నున్నయట్టి యచ్చొలి గుణముల్
పొంకంబు గఁ బ్రకటించుట
కంకంబులు గాఁ గఁగొన్ని యభినవచేష్టల్. 208

క. ఆయెడ వృద్ధసుత యుపా
ధ్యాయి తనకు విద్య గఱపున వసరమందుం
జేయక చేయక యొకనాఁ
డేయెఱుఁగమి నో యొనర్చె నించుకతప్పున్. 209

ఉ. ఆయెడ దైవయోగమున నాత్మజనర్తన మారయస్మేరీ
లూయిస వచ్చి యీయబల లోఁబడి యుండు నె విద్య చింతనల్
సేయు నె మీకు మార్గము సేయదు గా యన నామె నయ్యుపా
ధ్యాయియుఁ జూచి నేఁడవినయ మ్మొనరించె నొకండు నావుఁడున్.

మ. కరమున గుర్విమై నిమిం కన్నియ యిట్లనుఁ గాదు కాదు వి
స్మరణముఁ జెంది తమ్మ యినుమా యొనరించితిఁ దప్పు లేదు వి
స్మరణముఁ జెంది సు మ్మొరుక మాలినకార్య మటంచు సత్యసం
గరమతిఁ బల్కె నార లతికాతుక మందిరె బాలచేట్టకున్. 211

ఉ. ఆయను మీఱినట్టిన్యయ మప్పులు సేయుట నింద్య మం చుపా
ధ్యాయులు బాలికామణికి నప్పట నప్పట బాల్య మాది గాఁ
బాయక చెప్పు మండి నిరపాయము గా నడపించు చుంటచే
నా యమ యిట్టినస్తుసముపార్జనతుష్టికి నుండు దవ్వులన్. 212

ఉ. అంగటి నున్న ఖేలనపదార్థముపై మది గల్గి నేఁడు నీ
సం గొంటి యయ్యొ యొక్క మొనఁగూడినయప్పుడు నేను వచ్చి దీ
నిం గొని పోదు నాకు నయి నిల్పు మటంచును జేరి వేఁడి య
య్యంగన తప్పికారము నొకప్పు డొనర్చును సత్యకీర్తియై. 213

క. ఇచ్చనెయిం బాలాబుజె
వెచ్చం బొనరించుకొనఁగ విత్తము మితిగా
నచ్చటివయసాంఘికజను
లిచ్చను మండెదరు కాలకృతి నప్పుడపుడున్. 214

గీ. ఒడ్లసానితోడ నొకనాఁటి నంగటఁ
బని కట్టిపస్తుపతిని గాంచి
చెలియ కొక్కవేటి విలుచునో యన్నద్వే
యమ్మ లేమిఁ జెప్పి పోవఁగ మాన్పె. 215

క. మనమున మఱువక యాసతి
తనచేతన్ రొక్కమున్న తటి మరలం గాఁ
జని యొకనాఁ డప్పేటికఁ
గొని యమ్మిత్రమున కిచ్చెఁ గూర్మి దలిర్పన్. 216

ఉ. అమ్మయుఁ దాను బండిపయి నాపణవీధికి నేగి యచ్చటం
బొమ్మల గాంచి యందు నొకపుత్తళికం గొని ఖేలనార్థమై
యిమ్మనఁ జేత నున్నధన మెల్ల వ్యయం బయి పోయె నొక్కప
క్షమ్మునఁ గాని రాదు గద కన్నెరొ నీభరణమ్ము నావుఁడున్. 217

క. వదనమున విన్నదనము
డుదయింపఁగఁ జింత జేసి యొక్కించుక యా
సుదతీమణి వెరవొదవఁగఁ
బదఁపడి తనజనని కిట్లు బల్కె వెరముమన్. 218

క. పదియేనుదినము లన్యుల
కిది యమ్మక యుంచి తేని నేఁ గొని పోదుం
బిడుక నని వణిజుఁ బ్రాద్ధం
జెప నననక్లై యని రిల్లి జెప్పఁ గ నంతన్. 219

చ. శకటము డిగ్గి యవ్వణిజుసన్నిధి కేగి యథోక్తరీతి బా
లిక నుంపులసం గ నాఁడె విమలీమసతేజము గల్గనట్టిరా
జకులకిశోర యాఁ జెలిఁగి సమ్మతి సేయఁ గ సమ్మదించి త
క్ష్మకి నెఱిఁగించి యిర్వురును లీల గృహంబున కేగి రయ్యెడన్. 220

శా. మాసాంతంబున భోగభాగము సంప్రాపించి వేవేగ ము
ల్లాసం బొప్పఁ గఁ బణ్యవీధికిని బాలారత్న మేతెంచి వి
న్యాసప్రక్రియ నున్నపుత్త్రికకు సర్వాంగీణమూల్యంబు వి
శ్వాసం బొప్పఁగ నిచ్చి మళ్ళ విలసత్పాంచాలికాహస్తయై. 221

వ. అట్లు మరలి నిజనివాసంబున కరుగుచు మధ్యేమార్గంబున. 222

సీ. దారిద్ర్యదేవతా దనువిలాసస్ఫూర్తి
కాటపట్టయిన దేహంబువాని
ఘాసరసక్షుద్బల గాఢసమాశ్లేష
వివశీకృతాత్ముఁ డై వెలయువాని
కృశతానిరంతర కేళీవనాయిత
మంజుప్రతీక సంపత్తివాని
నత్యంతదీనతా నృత్యకళారూఢి
రంగాయమాణ వక్త్రంబువాని

గీ. పరిమహారసనాగ్ర విప్రసరసిచ్య
మానసంచలదోష్ఠ యుగ్మంబువానిఁ
నేమొకో చెప్పుటకు నిచ్ఛయించువానిఁ
గనియె నొక్కని గురుకృపాకలిత యగుచు. 223

చ. కని పతి కేఁగి యెవ్వఁడవు గాఢకృశీభవదంగకుండ వై
యునికికి హేతు వేమి నను నోపని మాపులఁ జూచుచుండఁ గాఁ
బని యది యేమి యెద్ది యొకో పల్కఁ దలంచినవానిఁ బోలు దం
గనఁబడె దేమి సంశయముఁ గైకొన కింత యుఁ దెల్పు నావుఁడున్.

గీ. చిట్టితల్లిరో నీకడఁ జెప్ప కుండ
దాఁచి యే మాదు నీముఖతామరసముఁ
గాంచునంత నె నిను వేఁడు మంచు నన్ను
బలిమిచేఁ ద్రోచె నాఁకఁటిబాధ మిగుల. 225

మ. అనఁ గా నెద్ది యుఁ బల్క నోపక యె విత్తాభావచింతాకులా
నన నై యుంట యెఱింగి యాతఁడు ను దండం బమ్మ నేఁబోయివ
త్తును నాదుర్విధి తప్పి పోదు గద యిందు న్నీవు చింతింప నే
మనుచుం దా మరలెం బటుచ్ఛరముచే నస్రూర్ధ్వమం బొత్తుచున్

క. ఆకంట నీరు విడుచుట
నాఁకంటం దొట్రుపడుట నరయుచుఁ గరుణా
వ్యాకులితస్వాంతముతో
నాకొండిక నిమిష మాగు మని నగ పొదన్. 227

ఉ. ఆపణవీధి కాతతరయం బమర న్మరలం గ నేగి యున్
నాపయిఁ బ్రేమతో మరల నాల్గుదినమ్ములు బొమ్మ నుంచఁగా
నోపు దె యంచు నవ్వణిజు నొద్దిక వేఁడఁ గ మందహాససం
దీపితుఁడౌచు మూల్యమును దీసెద నే మరలంగ నావుఁడున్. 228

క. దయ నొసఁగిన దీనంబు
న్నియ మొక్కించుక లభించు నీకు నటంచుం
గ్రయధనము బుత్రికావిని
మయమునఁగొని వేగ నరిగె మరలఁ గ నటకున్. 229

శా. దీనన్ నీక్షుధఁ దీర్చుకొమ్మనుచుఁ దద్దీనావళీపాలనా
ధీనప్రీతి వసంతపుష్ప మపు డద్దీనాత్మ హస్తంబునం
దీనారంబు నొసంగ నాతఁడు నమందీభూతసంమోదముం
బూనెం గన్నుల నైన నంతటిధనమ్ము న్మున్ను వీక్షింపమిన్. 230

ఉ. ఎద్ది యొ పల్కఁ గాఁ దివురు నే పఱి యూరక నుండు నాత్మలో
నద్దిర యింతసొమ్మనుచు నచ్చెరు వందును మోదవార్ధిలో
గ్రద్దన మున్గి తేరు మఱి ప్రత్యయ మేగతిఁ జూపువాఁడ ని
మ్మద్దియ కంచుఁ జింతిలును భోరన మ్రాన్పడు నాతఁ డంతలోన్.

వ. ఈతెరంగున నలబ్ధచరవసులాభ సంభూతివైవశ్యసమాకులితచేతస్కుం
డై కొంత దడ వెం దేని యుం బోయినచిత్తంబు గలవాఁడుం బోలె
నుండి యెట్టకేలకుం బ్రతిపన్నచైతన్యుం డై గద్గదకంఠంబుతో ని
ట్లనియె. 232

క. అమ్మా యీపుడమికి వై
ఐమ్మ మహారాష్ట్రఁ జేసి వైభవ మిడినన్
సమ్మతి నీచేసెదు గ
ర్వమ్మున కయ్యది యు నీకు గాదు గదమ్మా. 233

చ. అని మఱి యొడ్డె యోవ పలుక నాయిత మాట లెఱింగి బాల యా
తనిఁ గని యాత్మసంస్తుతివిధానపరాఙ్ముఖి యౌచు నిట్టనెం
గొని తిను మెద్దె యేని యిఁక గొబ్బున నాఁకటఁ గుందు మంటి వే
చను మని యందు నిల్వక వెస న్నిజమందిరసీమకుం జనెన్. 234

ఉ. తల్లికి నీసమస్తము యథాస్థితి గా నెఱిగించి యమ్మ నే
నుల్లము గట్టి సేయుటకు నోపక నాకరమందుఁ గల్గుసొ
మ్మెల్ల నొసంగి యుంటి నిది యొగ్గొకొ లగ్గొకొ తెల్పు మన్న నా
తల్లిరొ నీవు సేసినది తప్పన నోరెటు లాడు నే యనన్. 235

క. అమ్మా నాచేతం గల
సొమ్ము నొసఁగి వచ్చునపుడు శుభదాశీర్వా
దమ్ముల నిడి యాడినుఁడు
క్రమ్మరఁ బరితోషితాంతరంగుం డగుచున్. 236

ఉ. నీమది నెట్లు దోఁచు జననీ యలబీద వచించినట్టిప
ల్కేమిటిలెక్క యంచు వచియింతు వొ నావుఁడుఁ గాదు కాదు బా
లామణి లెస్స గా మదిఁ దలంచి వచించెది రేని బాలకుల్
ధీమహితాత్ము లర్థులు ను దెల్పెడువాక్కులు పోవు రిత్తలై. 237

ఆ. అతనిపల్కు చిత్త మైతోఁచుచున్నది
యేది యెట్టు లౌనొ యెఱుఁగ వశ మె
రాణి వౌదు వేని రాజ్యగుణంబుల
పట్టుగొమ్మ వగుచుఁ బ్రబలు మమ్మ. 238

క. ఈరీతి బీడ లెంచ ఆ
ధారుణి నేలునపు డింద్రు దత్తరుచితము
ఖ్యారాధన మొనరింపక
కారుణ్యము నెఱప కుంట గాదు సుమమ్మా. 239

ఉ. నావుఁడు నేను రాణి నయినన్ విధియుక్తినిఁ గాక యుండినం
బావనధర్మశీలము నభంగురసూనృతవాదముం బుధా
సేవ యు దుర్విధానవిశేషసమాదరణంబు నెప్పుడున్
నే విడ కుందు నాకు నిది నిశ్చలితవ్రత మమ్మ నమ్ము మా. 240

వ. ఇట్లలజ్గాండ్రినావిక్టోరియాకుమారికామణి వాక్రుచ్చు పలుకులకు నం
తస్సంభూతప్రభూతసమ్మద యయ్యు నవ్విక్టోరియామెరీలూయిసా
రమణీరత్నంబు కూఁతునకు వికత్థనత్వంబు శంకించి సంతోషచిహ్నం
బుల వెలిఁబుచ్చక యంతర్గతదీప యగు ఘటియుఁ బోలె నుండిగోష్ఠ్యం
తరంబుఁ బ్రస్తావించు చుండె నంత. 241

సీ. అరజాము ప్రొద్దున నంబచెంగట మంచి
దుగ్ధముల్ ఫలములు దోసె మెసవు
ధృతమనోరథు లౌట ద్రుతి మనోగత లౌచు
నిర్వురు నయ్యాళి కేగి పిదప

నీడఁ ద్రొక్కెడువేళ నెఱిఁ బారి మాన్పి
సలిపి యాటల వేడ్క జరిపి బాల
పొద్దింత వ్రాలంగ భోజనకృత్యంబుఁ
గావించి గురునితోఁ గఱచి విద్య

ఆ. చల్లపొద్దువేళఁ దల్లి యు బిడ్డయు
నధిగతోరుచక్రయాన లౌచు
నాప్తదర్శనమున కైన వయ్యాళికి
నైన నేగుచుందు రనుదినంబు. 242

ఉ. చల్లనివేళ నొక్క కలశంబును జేఁగొని బాల గంధసం
పల్లవితంబు లౌచు సుమభారవినమ్రము లైనవృక్షముల్
వల్లులు నల్లికొన్న వనవాటి కొ కించుకసేపు నీరముల్
జల్లు నొకప్పు డంగమునఁ జక్కని స్వేదకణంబు లూరఁగన్. 243

సీ. నీరంబు చెలు వగునీరంబుతీవల
నింపుకేళాకూళి నింపు చుండు
రోజాలవెంట శిరోజాలి చలియింప
మడమలచేఁ ద్రొక్కి మడప లెత్తుఁ
బనఁటిఁదోయంపుసొం పనఁటిబోదుల గ్రమ్మ
పారఁ గా వేడ్క లింపార నించు
గన్నేరులకుఁ దీరుగ న్నేరుపున నీరి
దొనకు నొక్కింత సం దొనరఁ జేయుఁ

గీ. ప్రొద్దుగ్రుంకంగ జనయిత్రియొద్ద నిష్ట
భోజన మొనర్చి దాది యుఁ బొత్తుకత్తె
లెలమి గూడంగ నాటల మెలఁగి రేయి
యామ మరుఁగంగ నిదురించు నంబచెంత. 244

క. మేరీలూయిసచెంతం
బారనెసులెహీజ ననుపాధ్యాయకడం
గారాబముతో బాలిక
వారలశిక్షావిధమున వర్తిలు చుండెన్. 245

ఉ. ఆయరవిందపత్త్రవిమలాయతనేత్రకుఁ బంచవత్సర
ప్రాయము వచ్చునప్పు డలపారలమెం టను పేరుగల్గునై
యాయికసభ్యు లెల్లఁ బ్రతిహాయన మర్వదివేలరూప్యముల్
దేయము లంచు విద్దెకయి తీర్పొనరించిరి రాజ్యపద్ధతిన్. 246

క. డాక్టరుడేవిసుశిక్షల
విక్టోర్యాబాల స్వమతవిద్యల నెన్నో
యాక్టుల భాషల నెన్నొక
రెక్టుగఁ దా నభ్యసించెఁ బృథుతరబుద్ధిన్. 247

సీ. ఐరోపుఖండమం దాది యాలాటిను
భాషలోఁ బాండిత్యపటిమఁ గాంచె
సాహిత్యము ను ధర్మశాస్త్రముల్ గణితశా
స్త్రములు ను నిజదేశచరితములు ను

న్యాతివిద్య యును సంగీతనర్తనకళ
లాలేఖ్యచాపవిద్యానిరుక్తి
వృక్షశాస్త్రంబుఁ బ్రకృతిశాస్త్రము నగ్రీకు
భాష యిటాలియాభాష మఱియు
గీ. జర్మనీఫ్రాన్సుదేశభాషలు నునాఱు
వత్సరంబులలోన సర్వాత్మ రమ్య
వక్త్రమునఁ జేఁటిపిదుపులు వారిజమునఁ
బోలె నహమహమికతోడఁ బొసఁగఁ జొచ్చె. 248

క. నెలనెలకు గుర్వి తన్మా
తులుఁడు లియోపోల్డునకును దోరఁపువిద్యా
విలసనముఁ దెలియఁ జేయఁగ
నలరెందద్వృద్ధి కాంతఁ డబ్బురపడు మన్. 249

ఉ. ఇష్టులు తండ్రి తాత దివి కేగిన కాలమునందు బాలక
ష్టము లయ్యెదుఃఖములు బాల్యఁపుప్రేమని నష్టి లుండఁగా
నష్టమవర్షమం దిడుమ లంపఁగ బాత్రతఁ గాంచె నక్కటా!
కష్టము తండ్రిఁ బోలెఁ దను గాంచెడుయార్యు విడెన్ మహీస్థలిన్.

వ. అప్పుడు. 251

ఉ. కన్నతఁ డెట్టివాఁ డొ యెఱుఁగం గలపున్నెము లేద యాతనిం
గన్నతఁ డట్టి డయ్యె నను గాఢతరం బగుప్రేమ మీఱఁగాఁ
గన్నతఁ డిట్టు లయ్యెఁ గృపఁ గాంచదు దైవము నన్నటంచు న
క్కన్నియ యెంతయుం బొగులఁ గాఁదొడఁగె న్సఖు లూరడించఁగన్.

బాలామణి పెద్దతండ్రి యగునయ్యార్కప్రభు న్నిత్యముం
ాబంతుల్ రచియించి యిచ్చి ముదముం బొందించుచో స్వర్గయా
్రిబద్ధోద్యముం డైననాఁ డిడినవిభ్రాజన్మణిచ్ఛంబదెం
ుత్తెంబును బోలె నాత్మ కొసఁగె న్నిర్వాణసంధానమున్. 253

యము భార్య యాపెద
రొడిలెయిద్దఱురాణి తనగర్భజ యా
నలె మఱఁదికూతుం
విత్తిప్రేమ యాచుఁ బరఁగం జూమన్. 254

మెడిలెద్దఱురాణి తనయాత్మజ లిద్దఱు శైశవంబునం
ముపుఁ బాయుటన్ నగవు నాగుమఁ జిత్తమునందుఁ జెల్లెలా
ముము మీఱ నీసుత యె నాసుత సు మ్మని యాత యాపెరీ
ముసచెంత కంచె నవిలాలత్రఁ గమ్మను వ్రాసి ప్రేమితోన్. 255

సరోజనేత్ర దుగ దచ్చి యు నేమలప్రాయ మొంపఁ గా
నము నేలు చున్న యలమూఁడనజ్ఞాజి పరిత్యజించె మా
దవాస మాపిదప నాల్గవవిల్లియ మొందె రాజ్యమా
దవాస మద్దిరకనం దగు లచ్చివిలాస మేరికిన్. 256

కంతకుఁ దనకు రాజ్యపద మిట్లు
ంఁ జొచ్చుట యబ్బాల తలఁప దయ్యె
మొద లగుబాంధవజనము లైన
వ కుండిరి మది గర్వపడునటంచు. 257

వ. ఒక్కనాఁడు రాజప్రస్థాన మహోత్సవంబు జరుగు చుండం దాత్కా
లికరాజ్ఞ యగుకెంటుడచెసను ప్రభ్వి కృతికపుత్త్రిక యగునయ్యలగ్జాం
డ్రినావిక్టోరియాబాలికం దన కురువునం జేర్చికొని వాతాయనమార్గం
బున నుండి యుత్సవదిదృక్షాయాతాయాతజనంబు లబ్బాలం జూడ
నిచ్చగించుటం బిడుగిడిం బెజేంగి పూబంతిం బోలెం దనకరద్వయంబున
నెత్తి వారికన్నులకుం బెనుపండువ యొనర్చి నిప్పగిది మఱియు న
నేకభంగుల లాలించు చుండె. 258

క. భువరాజ్యపదము నొందఁగ
దను నగుపుత్త్రిక లగుంగి దక్షిణపదంబుం
గొన నున్న మఱఁదికహఁతుం
జనసుతక్రియ నరయు నాపె తగ దే బాగడన్. 259

మ. అనపత్యత్వము వార్ధకంబు దనకుం బ్రాప్తంబు లై యుంటచేఁ
దనయంతంబున రాజ్యభారమును జెందం బాల విక్టోరియా
కనువౌప్రాయము రానిచోఁ బ్రతినిధిన్ వ్యక్తంబు గా నిల్ప శా
సనముం జార్జిసుతుండు వ్రాసి యునిచెన్ సంఘాతధర్మస్థలిన్.

ఉ. భావిదశాగమంబు దెలుపం దగు నించుక యంచుఁ దల్లితో
భావనఁ జేసి గుర్వి పటుపత్త్రమునం దొకవంశవృక్షముం
దా విలిఖించి పుస్తకమునం దగ నుంచినఁ బ్రాఁతవేళయం
దావరగాత్రి చూచి తనయన్వయరీతి నెఱింగి యిట్లనున్. 261



రాజ్ఞికి గుర్వి వంశవృక్షపత్త్రమునిచ్చుట.   64.

ఉ. ఎన్నఁడు మున్నుఁ జూడ నిది యేమికతంబున నమ్మ యోగురూ
కన్నెఱా దీని జూడఁ దగుకాలము గాదు గదమ్మ మున్ను నా
కెన్నఁ గ రాజ్యపీఠము సమీపగతం బని తోఁచె దీనిచే
త న్నలినాక్షి యకా నవు నుదారగుణంబుల నొందు మయ్యెడన్.

చ. శిరమునఁ దాల్తు నీ విపుడు చెప్పినయాజ్ఞ నటంచు యా స్తముం
గరమున వైచి నిశ్చయము గా నిది నమ్ముము కొండ అర్భకుల్
గరము వహించు చుండెదరు గర్వము వైభవ మబ్బె నంచు భూ
భరము వహించు-గోఁ గలుగుబాధ లెఱుంగ రటంచు నెంచియున్.

ఉ. మంచిగుణంబు లెన్నఁడు ను మానను మానను మాన నమ్ము మా
యంచు వచింప గుర్వి యను నామెకు నాయెడి లెగ్గుసంతతం
గాంచినరాజపుత్త్రికలు గానఁ గ్రమంబున భూపతిత్వ మొ
ప్పించును విల్లియంప్రభు నభీష్టతనూజలయందు నాపుఁడున్. 264

మ. అహహా! తానకవాక్యరీతియగు నే నర్హాం బగుం గా ద యు
మ్మహిళారత్నము నన్ను పల్లలతచే మన్నించు చున్నందు క
మ్మహి నాతమ్ముఁడె యేలె నేని నదియున్ మద్భాగ్యమం చెంతు దు
ర్వ్యాభూభార గురుశ్రమంబునకు చూగిం బె"ట యుం గల్గెదున్.

గీ. అనుచు ద్వాదశవార్షికి యైన యపుడు
బలుకునంతటిగుణములు గలుగునింతి
తనకు నీడు గ మైత్త్రికి ననువుపడఁ గఁ
గలసిమెలఁగెడు లక్ష్మి యక్కాంతతోడ. 266

చ. అట నట వాణిజస్థలము లచ్చట నచ్చట శిల్పశాల ల
చ్చట చట సుప్రసిద్ధతర సంఘసదంబులు నాత్మవృత్తి కా
డటఁ బరికింపఁ జేయుచు ముదంబున నమ్మేరిబాయిసాఖ్య ప
ర్యటన మొనర్చెఁ దక్షిణప దాంతిక సంస్థితవేల్సు దేశమున్. 267

మ. యువరాజ్ఞీమణి వచ్చె నంచు నతిగాఢోత్కంఠు లై మేలియు
త్సవముల్ జేసెడువారు జాలుపడపద్యంబు లర్పించువా
రవనీపాలన మీమె సేయఁ జిర మం చాశీఃప్రయోగంబుతోఁ
బొగడం జొచ్చెడువారు నై రట నట ద్భ్యామీజను ల్సారెలన్.

ఆ. వైలుడీవి నుండి వారలు తూరుపు
తీర మరసి యరుగుదేరు వేళ
నోడకంబ మొరఁగి యొక్కింత పెటపెట
యనఁగఁ గర్ణధారుఁ డరసి యంత. 269

ఉ. కూపకపాతశంకఁ గొని కూయిడుచుం దదధస్థమైన య
ప్పాపఁ గరంబులం బొదివి పాయఁగ నవ్వగఁ దీసె నంతలో
నే పడెఁ గంబ మప్డు జను లెల్లను గొల్లు మనంగ నామె క
య్యాపదఁ బాప నావికునియాకృతి దైవము వచ్చెనేమొకో. 270

ఆ. ఎన్న నలవి గానియిడుమను సాండర్సు
తెప్పపాటులోనఁ దప్పఁ జేయ
నావు రనుచు గుండె లదర నేడ్చుచు బాల
యాతనికిఁ గృతజ్ఞ యగుచు మ్రొక్కె. 271

ఉ. కల్లనిజంబు లేర్పఱుపఁ గష్టసుఖంబుల నందఁ జేయ ను
త్ఫుల్లవిశాలనేత్రములఁ బొల్పుగ ద్వైతము జూడ యోగ్య నా
పల్లవ మేల యంచు నని ప్రస్తుతు లచ్చటివారు సేయఁ గాఁ
దల్లియుఁ గూఁతురుం దమదుతావునకుం జని రాత్తసౌఖ్యలై. 272

ఉ. హైమవతీదృగంచల సమంచితహాస బలాపకృష్ట చే
తోమృతకూపవిస్తృత కృపామృతసేక నిరస్యమాన భ
క్తామితసంసృతిప్రకు పితామయజాల మహాభిషగ్వరా
తామరసోద్భవాది వినుతప్రథితోరు చరిత్ర సేవధీ. 273

క. అభ్రాపగానిరంతర
దభ్రేతర ఫేన ధీ విధానపటీయ
శ్శుభ్రాంశుకోటికోటీ
రభ్రాజిత శీర్షభాగ రమణీయతరా. 274

కవిరాజవిరాజితము.

శివ శివదాయకనిర్మలనామక సేవకబృందనివేశితవా
సవ సవసంహరణాతతవిక్రమ సత్త్వసమంచిత మానవబాం
ధవ ధవళాంశువిభూషితమస్తక దర్శనమాత్రనిరస్తమనో
భవ భవనాశకపాటవిపాటన పాటవయుక్తవిహారకరా.

గద్యము.

ఇది శ్రీమన్మంత్రి ప్రెగడ వంశపయఃపారావార రాకాసుధాకర రాజ
మహీపాలాంకిత భుజంగరాయామాత్యపౌత్త్ర హారితస గోత్ర పవిత్ర
సుబ్బమాంబా కాన్తైన ప్రసాదరాయవరపుత్త్ర శ్రీమార్కండేయవర
ప్రసాదజనిత సరసాష్టావధానాది విచిత్ర కవితాధౌరేయ
సుజనవిధేయ భుజంగరాయనామధేయ
ప్రణీతం బయిన వసంతకుసుమ మను
మహా ప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.




శ్రీరస్తు.

శ్రీమార్కండేయస్వామినేనమః.

వసంతకుసుమము.

ద్వితీయాశ్వాసము.



మద్వార్షికజలద

శ్యామలగళరుచినిభాసురామలదేహా

ద్దామరుచిలులితరాకా

సోమవిపులధామ సోమ సుగుణస్తోమా. 1

గీ. అవధరింపుము విక్టోరియానఘాటి

గలచి యున్నట్టికీర్తులు మెఱుఁగు వెట్ట

గుణములకు నట్లు మేనికిఁ గొమరు వెట్ట

సప్తదశవత్సరంబులజన్మనంబు. 2

సీ. కమ్మచ్చుఁ బట్టినకనకంపుతీఁగల

వలెఁ బెన్నెఱులు నిడుపంపు లయ్యెఁ

గార్కొని క్రొవ్వారుఘనకుచపీఠంబుల

సొబగునఁ గన్నులు సోఁగ లయ్యె

నధిగతకోరకితావస్థయౌవనశ్రీ
చాడ్పున దేహసౌష్ఠవము పెనరె
దర్పణవిస్ఫురితచంద్రమరీచి కైవడి
మేనియం దొకవింత మెఱుఁగు దోఁచె

గీ. నడలకు నశక్తి తోఁచెఁ దనవిలాస
గౌరవం బుప్పతిల్లె నక్కలికిమిన్న
క్రియతోఁ బనత మైనయట్టితోడవు
చెప్పఁ జూపఁ గఁ జాలక చెల్వు నించె.

క. మంజులగాత్రికి జన్మ
వ్యంజిత మై వెలసి విగతహానోపాధా
నాంజనము నేత్రయుగళిం
గంజమునం దేఁటికొదమ కైవడి నొప్పెన్.

ఆ. పసితనాన మించి వెసఁ గ్రిందు మీఁదును
గనక లేనిగొప్ప నెనసికొనుచు
వ్రేఁగు మోయుకొలఁదిఁ గృశియించ రెవ్వార
లనఁ గృశించె నంత నంత నడుము.

ఉ. కుచ్చెలపావడం దొడిగి కుప్పసముల్ బిగియించి యంఘ్రులన్
ముచ్చె లమర్చి ముద్దొలుకుమోమున జాలరు వైచి వేసలం
గచ్చులు గ్రమ్మి నిద్దపుసికం గుసుమంబులఁ గూర్చి యున్నచో
నచ్చెలువం గలీబమరునంగజుముల్కి గ నెంతు రెల్లరున్.

శా. ఆలీలం దనరారె మన్మథుని రాజ్యశ్రీ యొ యింద్రాదుల
స్త్రీలావణ్యనవావతార మొకొ బ్రాహ్మీమానుషీభావ మో
బాలాకారసుశీలసంపద యొ చెప్పం జూడఁ గా నిమ్మెయిం
దేలోపంబు నొకండుఁ గానఁబడ దంచెంచుం దగన్ వేడ్కతోన్. 7

ఉ. అల్పవిభూషలా సుదతి యంగము కెచ్చిపరాజితంబులై
పొల్పు వహింప వయ్యె శశిపూర్ణమరీచిచిరస్తతారకా
కల్పము తోచు సత్యము గఁ గౌముది యా సతిమేనికాంతి త
త్కల్పితమోదముం జనులకన్నవ వెన్నెలపుల్గు లొందుటన్. 8

. కలికిక్రొవ్విరిమల్లి గాఁ బోలుఁ గా కున్న
మృదుతీక్ష్ణరీతి చేఁ బొదలు నెట్లు
కాయమొందినమాయ గాఁ బోలుఁ గా కున్నఁ
జూచువారలమతుల్ దోఁచు నెట్లు
కలుగువెన్నెలముద్ద గాఁ బోలుఁ గా కున్న
మిలుమిట్లుగొలుపుచు మోచు నెట్లు
కమ్మబంగరుబొమ్మ గాఁ బోలుఁ గా కున్న
సమ్మోదమును వెద జల్లు నెట్లు
అనుచు నయ్యింతి వయ్యారి కరుఁగు వేళ
గుసగుసలఁ బోదు రచ్చటికొమరుపాయ
మమరులోకులు తత్సతి కమరలోక
తరుణి తర మని వివరింపఁ దరమె యహహ. 9

ఉ. అయ్యెడ బాలికామణిసఖ్యలు తజ్జనయిత్రిచెంతకున్
నెయ్యము మెలర్ప వచ్చి యతినిర్మలవాక్పటిమంబు మీఱఁగా
నొయ్యన నామె నేకతము నుండఁగ వేఁడి ముఖాంబుజంబులం
దియ్యనిమందహాసరుచి తేటలు గుల్క వచించి రీగతిన్. 10

ఉ. నీవు నెఱుంగ రానికరణీయము గల్గునె యైన మైత్రి యీ
త్రోవకుఁ ద్రోసె మమ్ము నెఱితో విను మింతవెడంగుపల్కు నీ
తో వినరింతు మిప్డు మనతొయ్యలి మేన జనించెఁ గ్రొవ్విరిం
దావియుఁ బోలె జవ్వనము దగ్గఱవారు ప్రమోద మందఁగన్. 11

క. ఇలలో వసంతకుసుమము
వెలఁపఁగ నల పొందుఁగాదె తారుణ్యమునన్
వలరాజు గుటికిఁ దార్చిన
బలితం బగుములికి యనఁగ నలదే దానిన్. 12

చ. కలకల లాడుచుం జెలిమికత్తెలచెంగట స్వైరవృత్తితోఁ
బలుకుచు నుండు ము న్నిపుడు వాతెరచెంగటివాక్య మంతలో
నిలుపుచు సంశయాకులితనేత్రము లించుక వంచి యే మొకో
తలఁపఁ దొడంగు నవ్వయసుతప్పు గదా యది బాల నేమనన్. 13

మ. తనలోఁ దానె యొకింత నవ్వుకొని యంతం బర్వ వ్రీడాభరం
బున లోలోపల సందియంబును గొనున్ ముద్ బెల్లికిం దార్చి యుం
చినయాబొమ్మలపెండ్లి సేయుతలఁపుల్ చిత్తంబునం గప్పి యుం
గొనుఁ దా నొల్లమి స్వోపయామవిధికోర్కుల్ దెల్ప మాశంకచేన్.

చ. తనసరిచేడియల్ ప్రియులఁ దప్పియుఁ గూడి చరించుచుండఁ గాఁ
గనుకని చెప్ప వేయక యెగాదిగఁ జూచి యొకింత సేపు నె
మ్మనమున నెద్ది యో తలఁచు మాడ్కిఁ గనంబడు బాల నూత్నయౌ
వనమున నుండుమానినులవాంఛలు లక్షణమాత్రగమ్యముల్. 15

శా. కానన్ మాయికప్రపంచము నుపేక్షిం గీటునం బుచ్చి కే
కానం గాఁ దగు బుద్ధియౌవనకులాకారాదులం దుల్యుఁ డౌ
వానిన్ సద్వరు నొక్కనిన్ మనసులో వాంఛన్ వడిం దెల్పఁ గాఁ
బూనం జాలరు సాహసంబునఁ గులప్రోద్భూతలౌ బాలికల్. 16

క. అన మీరు ప్రాణసఖు లౌ
టను దెల్పితి రింత యున్ వెడంగునుడు వనం
జను నే నా సుతభార
మ్మనయము మీయది య కా దె యూ స్తపకలిమిన్. 17

చ. తలఁప వరు న్వరప్రతిభుఁ దా వరియింపఁ గఁ జాలి యుండె మీ
చెలి మతిశీలవిద్యలఁ బ్రసిద్ధతఁ గాంచిన దేట నాపయిం
గలఁడు మదగ్రణిం డఖిలకార్యధురంధరుఁ డౌచు వానికిం
దెలిపెద యుష్మదుక్తిసరణిం దగువారలఁ బుచ్చి యం చొగిన్. 18

క. మేరీలూయిస యప్పుడు
వారలఁ దగురీతి ననిచి పరమాప్తుండున్
ధీరుఁడు ధీమంతుఁడు నౌ
బారన్ స్టాక్మారుఁ బిలచి పలికె ని ట్లల్లన్. 19

మహాస్రగ్ధర.

అనుజన్మం బోలె నన్నే నరయుదువు గదా భ్రాతృకారుణ్యలోచున్
ఘనకార్యారంభచింతా కలనచతురమౌ గాన యుష్మత్సమానున్
మనవిక్టోర్యాసధూటీ మణికనుగుణసంబంధ మొప్పన్ లియోఫా
ల్డు నయా లేకపన్నో లుపవిశమతు బ్బాని చింతింపుఁ డన్నన్.

ఆ. అక్కి కాక యనును నాత్మఁదు స్తోత్రంబు
పురహరం బనకును పరశి యప్పు డె
యనుజపల్కు లెల్ల నాలియోఫాల్డున
కెఱుఁగఁ జెప్పు నాతఁ డిట్టు లనియె. 21

ఉ. మిత్రమ యింత యేల నిను మీఱినవాఁడ నె మంగళార్థసం
ధాత్రధికారమందు నతితంబును మత్స్వ సకుంపలంపఁ డ
త్పుత్రికి నైన నేయెడలఁ బూనెద నింపుక నే సహాయతా
మాత్రము గాన నెంచకుము మామకవాక్యము నే ధ్రువంబుగన్.

సీ. ప్రద్యోతమానవై శద్యధీసంపన్ని
పద్యాయమానస ద్విద్యవాఁడు
ధైర్యసత్యౌదార్య శౌర్యాదిసద్గుణ
ధుర్యతాబంధుర చర్యవాఁడు
మక్కలదోర నెక్కసక్క మా డెడుమోము
పెక్కు మిక్కిలి యుఁ బెం పెక్కువాఁడు
కి మ్మనఁ గూడక సమ్మద మిడు గార
ప మ్మొప్పునాభిజా త్యమ్ము వాఁడు

ఆ. లాఁతి గానివాఁ డలస్థాంద్రినాబాల
కీడు గానివాఁడు మూఁడు నెలల
ఒక్క గుణములందుఁ ఒత్తుల్యుఁ డగువాఁడు
పూని చెప్పఁ జెట్ట లేనివాఁడు. 23

ఆ. అస్మదగ్రజన్ముఁ డైనట్టికోబగ్గ
సుతులలో ద్వితీయుఁ డతివినముఁ
డధికగుణులచెంత నాల్బట్టు నా నొప్పు
నతఁడు బాలఁ గూర్ప నర్హుఁ డగును. 24

చ. అతఁ డుపయించునాఁ డుదయ మందినయీతల పంత్ర కంతకున్
సతత్రము వానితోఁ బెఱుఁగ సాఁగుచు నుండుట వానివిద్యకై
జతనము లెన్ని యేని యును సల్పుచుఁ బాయక సర్వభంగులం
ఒతిపకుఁ దుల్యరూపుఁ డగునట్టులఁ జేయుచు నుంటి నాదటన్. 25

క. ఇప్పుని బాలపితృవ్యుల
కొప్పిదముం గాడ కాక యుండిన నాకుం
దప్పు దని తోఁచు దైవము
త్రిప్పుల నెఱుఁగుదు మె యెట్టిరీతి వో తలఁపన్ 26

ఉ. కావున నింతపట్టు మదిఁ గల్గినయట్టితలంపుఁ జెప్పితిన్
భావుకకార్యసంఘటనపాటవధుర్యతచే గరిష్ఠ మౌ
తౌనకచిత్తవృత్తి కెటు దాఁచుచు నుండె వినంగఁ గోరెదన్
నావుఁడు సంస్మితంబు వదనంబునఁ దోఁపఁగ నాతఁ డి ట్లనున్. 27

[illegible] లుకనిన౯ వినఁ గోరెదు గాక నీయఘి
[illegible] కృతికిఁ బాల్పడు నే యది యట్లు యగాఁ గదా
[illegible] తుల్యవయస్కులరూపశీలురం
[illegible] నిది సిద్ధము కాఁ బొడకట్టు చుండెదున్.

[illegible] కాంక్ష జనించి వధూవరుల్ మదుల్
[illegible] గాలులు యున్ మనవారిలో నిరా
[illegible] సమయు క్తి లభించె నేని మం
[illegible] చెప్పనికిఁ గిల్ల దొకించుక యంతరాయమున్. 29

[illegible] లొంద్రోరుల నొందినఁ జాలుఁ దదుత్తరార్థము
[illegible] నే విమలభానువ రీచులు సోఁగి సోఁగ కా
[illegible] గానఁబడం గుముదాకరంబులన్
[illegible] కాసము జనించుట సిద్ధము కాదె మిత్రమా. 30

[illegible] యాలియోఘాల్లుం దనయగ్రజుం డైన కోబ
[illegible] వృత్తాంతంబు సవిస్తరంబు గా వినం జేసి రహస్యం బన్యగ
[illegible] గా కుండ నియమించుకొని యాతనిం బ్రథమాపత్యం బైనయొ
[illegible] తోడను ద్వితీయతనూజుం డగు నాల్బర్టుతోడను బంధు దిదృ
[illegible] నం గొన్నింట్సను నగరంబున కరుగం బనిచె నంత. 31

మ. [illegible] గ నర్హావాహనములం గోబర్గుకేఁ డాసుత
ద్వ[illegible] ఒప్పుడు వెంట రా నెడ నెడ న్విశ్రాంతి కై నిల్చు చు
[illegible] మసరస్సరిద్గిరివనీవేశంతసంవీక్షణో
[illegible] మనస్కు లై మతుల మోదింపం జనెం గ్రక్కునన్. 32

మ. అని యామువ్వురుఁ గాంచి యగ్రమున నుత్సాహంబు సంధిల్ల భూ
వనితారత్నవిభూషణాయితలస ద్వస్త్వావలీశ్రీకమున్
వనవాటీచరవాతపోతవిచల ద్వాసంతికానీకము
న్వినదార్తాకముఁ బూఃప్రవేకమును గెన్నింపన్సమాఖ్యాకమున్.

ఉ. ముచ్చటఁ దెల్పుచుం జనులు మూఁగి బడిం బడిఁ దమ్ముఁ జూడఁగా
నచ్చట వాహనంబు డిగి యంతిపురమ్మున కేగి వేడ్కతోఁ
దెచ్చినయట్టిమేలియుప దీధనవస్త్రము లాదరంబుతో
నిచ్చెను మేనగోడ లతిమాత్రప్రగతిం జనుదెంచి యందుకోన్. 34

క. క్షేమానుయోగకలనలు
ప్రేమావిర్భావ విస్తరితవాక్కులు ను
ద్దామసుఖదుఃఖగోష్ఠులు
నామెరిలూయిసకు జరిగె నగ్రజుతోడన్. 35

మ. అలరెడ్వర్డుమహీశునాత్మజకు నయ్యాల్బర్టుకుం గ్రొత్తమా
వుల నభ్యస్తవిలాసనవ్యకుతుకాభోగప్రచారంబులై
తొలుదొల్తం జెలఁగెం బరస్పరము నందు న్మాధవారంభవే
ళ లతాభూజములం బరస్పరము రోలంబార్భకంబుల్వలెన్. 36

సీ. తమవారుగాంతు రన్ దలఁపునఁ గడకడల్
వింతగా నరయుచుఁ గొంతసేపు
ఇరువురిచూపులు నెదు రౌ నొకో యని
కొంకుచుఁ గొంకుచుఁ గొంత సేపు

[illegible] నెదిరించుచా పోవునమి
[illegible] దాంటుచుం గొంతసేపు
[illegible] మునం
[illegible]కక నిలుచుచుం గొంతసేపు
[illegible] గొంతసేపు
[illegible] గొంతసేపు
[illegible] ను [illegible]ప్పరము నెలమి
[illegible] చేసి వరసి రపుడు. 37

[illegible] యిర్వురి
[illegible]లు చూచువారి యీాక్షణము లెతా
[illegible] మునిమున
[illegible]లు కన్నుం జేసి యెన్నిరి సకియల్. 38

క. [illegible]యమున నన్యోన్యంబుం
[illegible]ప్వయనయనములు ను [illegible]నవి
[illegible] లగుచుం దత్సరి
[illegible]దృష్టులు ను మోదసాంద్రము లయ్యెన్. 39

క. అజప్వనులకుం జూపుల
యోజం బ్రసభప్రవృత్తి నొండొరులందుం
బీజావాపముం జేసె మ
నోజం డనురాగసంవృద్ధ్యనోకహమునకున్. 40

శా. ఆరామామణి మాతులాత్మజునితో నాహ్లాదసంధాయి వా
గారంభంబునఁ బ్రొద్దు పుచ్చుచును బాహ్యాళీవినోదార్థ మై
యారామంబున కేగి యాతతమదవ్యాకీర్ణగీకంబులన్
నారీయుక్తము లౌచుఁ దేంట్లు మధు పానం జూచి యగ్గించుచున్.

ఉ. అంకిలిమాట లాడుచు నిరంకుశతన్ రచియింప దాతనిన్
సంకరమూపుఁ జూచు ననివారితదృష్టులఁ జూడ దిచ్ఛమైఁ
గొంకుచుఁ దోఁడ నేగు నవికుంఠగతిం జన నోప దీగతిన్
శంకలు గల్గుఁగా ద మదినంపము వేఱుగ నున్నవారికిన్. 42

మ. ఇటు లామేనమఱంది యింతియును దా మెన్నంగ రానట్టియ
ప్పటియాకూరిమిసాక్షి మన్మథుఁడె తప్పన్ వేఱు లే కుండఁ గాఁ
బొటముప్పించక చక్కఁగా నిజమనోంభోజంబులం డాచి రం
తటిలో ముప్పదివాసరంబు లరిగెన్ బ్రాస్వంబు లై తోఁచుచున్.

క. తత్రత్యు లలరఁ గఁ బితా
పుత్రత్రితయంబు రాజపూజావిధికిం
బాత్ర మ్మైవాసరదశ
కత్రయ మప్పురమునందుఁ గడపె న్వేడ్కన్. 44

శా. తోయంపుంజను లాత్మ బెంగఁ గొన సైదోఁడుం దదీయాత్మజం
బాయం జాలక యెట్టకేలకును సంప్రాప్తప్రయాణోద్యముం
డై యింగ్లాండుసమాఖ్యరాష్ట్రమున మే లై దర్శనీయంబు లౌ
నాయాదేశము లెల్లఁ జూచుచు నపత్యద్వంద్వసంయుక్తుఁ డై. 45

క. అటు నటుఁ గోపక్షోభం
డటనశ్రమ మాఱఁ జిత్తదాలోకనము
త్క్రటమోఁడి మందుచు న్నిజ
పుటభేదనమునకు సౌఖ్యమునఁ జనుదెంచెన్. 46

చ. ప్రియుఁ డటు లేగు టూది గ విభీతమృగీదృశ యంత కంతికా
శయ మొకవింతగాఁ బొగుల సాఁగుచు లోఁగక యెన్న రానివి
స్మయ మొదవించుచుండుట విమర్శ మొనర్చి యుఁ దన్నిమిత్తని
శ్చయ మొనరింపఁ గొంతవడిఁ జాలక యుండెను బాల గావునన్.

ఉ. ముక్కు మొగిం బెఱుంగని యపూర్వపుమానిసి బంధు వంచుఁ దా
నొక్కఁడు గొన్నినా ళ్ళిచటనుండి తనంతట నేగెఁ దాను నా
చక్కటివార్త యుం దలఁపఁ జాలు నొ లే దొకొ యట్టివానికై
యిక్కరణిం దపించెద వ దేనిను నే మన మూఢచిత్తమా. 48

ఉ. పుట్టిననాఁటఁ గోలె క్షణము న్నను వీడక సర్వభంగి నేఁ
బెట్టినత్రోవల న్నడతు వే యటు లుండి యు నిప్పు డొక్క రా
పట్టినిఁ గూడి నాకు వశవర్తివి గాక చరించు చుండ నీ
కెట్టివివేక మింత నెగు లేటికిఁ జెందెదు మూఢచిత్తమా. 49

చ. అని యిటు లెన్నుచుం దమక మాపఁ గఁ జాలక లోనిచింత లో
నన యడఁగించుచున్ హితజనంబున కైనను దెల్పలేక నె
ట్టనఁ బరకార్యచింతలయెడన్ నడపించుచు ధైర్యమూఁది య
వ్వనరుహనేత్ర యుం గలఁతఁబాఱుమనంబును నిల్పె నేర్పునన్. 50

ఉ. వత్సర మిట్లు లేఁగ మునిపావకవారణచంద్రసంఖ్యసం
వత్సరమందుఁ బంచమపుమాసమునం దిరుబారినాఁడు త
ద్వత్సకు నాఱుమూఁడులగు వర్షము లేఁగఁగ భూరిభూతి జ
న్మోత్సవ మయ్యె నాదిమదినోత్సవముం దల మీఱుకీర్తిచేన్. 51

సీ. సంగీతభంగీతరంగీభవన్నృత్త
రంగీకృతోరుగేహాంగణంబు
ఘాటీకనచ్చిత్రశాటీకరంభిత
ఘోటీకలాపశృంగాటకంబు
కాంతావనిరుడ్లతాంతావళీసమా
క్రాంతావరోధనిశాంతకంబు
పారావతచ్ఛదాకారావిలద్ధూప
ధారావళీధ్వాంతసౌరపథము

గీ. భూరిపటహాదినాదవిస్తారదూర
నిరసితోపాంతవారాశినిస్స్వనంబు
నఖిలజనకర్ణనయనమోదావహంబు
నయ్యెఁ దజ్జననాహమహోత్సవంబు. 52

క. వెల్లి యగుమోదరసమునఁ
దల్లి యలర నపుడు ముద్దుతనయకు నొసఁగెన్
విల్లియ మిరువదినూఱుల
ముల్లియ వెల వెట్టిగానములవరపేటిన్. 53

ఉ. లుండెను పేటలు నప్డు సకల్యాహారనివేశము ల్సభా
మండలశిల్పిపాకసమాజము లెల్లను మూయఁ బంచి మే
ల్పండువు నయ్యాట విందు రసబంధుర మై తగ రాజొనర్చె ను
త్పండెడి రాజపాలిక కసంఖ్యము గా నరుదెంచె గానుకల్.

వ. ఇట్ల మ్మహోత్సవంబు నిఖిలజనమనోహ్లాదసంధాయకం బయి
గ నాపయిమాసంబగు జూనున వింశతితిననిశాసానంబున హూ
తాచార్యప్రభాసం డగుకాంటరుబెరీ సమాఖ్యుండు ను కానింఘ
నాఁ బరఁగు నొక్క ప్రభుముఖ్యుండు ను బ్రసూతిజనం బయి
త్కాలికసరోజాకరంబు ననుకరించు చున్న కెన్సింగ్టను నగరఁ
బ్రవేశించి రాజభవనద్వారంబు కడ ఘంటానినాదంబుఁ జేసి యు
వాటంబుఁ దట్టి యుఁ దపానసాన త్తనయిత్తు స్తనితాను కారిగ
భాగంబుల హెచ్చరించి యెట్టకేలకుం జేటీవిశ్రుత ప్రధాన ద్వా
ప్రైనమార్గ్య్యంబునకుం జని రాజకార్యావశ్యకత్వంబున
యెఱింగించి బాలామణిం దత్పరిచారికచే విగతనిద్రం గావించిన.

చ. అరవిరికొప్పు పృష్ఠమున నాడఁగ రేయి ధరించినట్టియం
బరము లోకింతి క్రొంబిఱుసు వాయ ఖరాత్ప్రతిబుద్ధ యాట
పరతరశాక్షియుగ్మ మెఱ తామరరేకులఁ గేరడింప న
ద్వారకోలఁపుంగుమారిక యుఁ దొందఱపాటున నేగుదెంచినన్.

గీ. చూచి లక్ష్మీవిలాసనం సూచిలక్ష
ణముల నొప్పాఱుత ద్వదనంబు సపది
వికసితాంభోరుహముసకు విందుసేయ
నలరి పల్కిరి ప్రస్తుత వ్యంజకముగ.

ఉ. రాజపరావనీధ్ర శిఖరంబునఁ గాలనిబద్ధుఁ డౌచు స
త్తేజము వాసి వ్రాలెఁ బరిదీపితసర్వదిగంతరాళి మై
రాజిలు భానుమూర్తి తిమిరంబుల నెల్ల నడంగఁ ద్రొక్కి యు
ర్వీజనమానసంబు లలరించుచుఁ బూర్వనగంబు నెక్కఁగన్. 58

క. కుముదాకర మిద్వేళం
బ్రమోదమును బాసి నిద్దుర న్మూర్ఛిల్లెన్
సముదితవికాసవిలస
త్కమల యగుచు నెల్లయెడలఁ గమలిని యొప్పెన్. 59

క. పరిణామజీర్ణ మగుచుం
జరమదశం జెందె రాత్రి సమయం బిదె వా
సరలక్ష్మి యలరు నిఁక ని
ద్దురఁ జెందఁగఁ దగునె నీకుఁ దోయజవదనా. 60

వ. ఇక్కరణి వక్కాణించు నెడ నక్కాంతామణి నిజమానసంబు నిరు
పాయులు గాఁ జేసి యొక్కటం బద్వచనంబు లాలింపుము నొక్క
టి నిట్లని విశక్కంచె. 61

ఉ. ఈనిశవేళ పిగ లిటకేగుట యేమి ప్రసుప్త వైనన్
బూనిక రాజకార్యభరమున్ వినుపింపఁ గ లేపు టేమి యా
పై నిటు ప్రస్తుతార్థమును బల్కక యీపెరత్రోవ యేమి యి
ద్దాని హినం గ నుంటి నొకదా మది తల్లడ మందె నీయెడన్. 62

[illegible] క్య [illegible]వము లుఁ హర్షోక్తిసంసూచనల్
[illegible] శంపుతెఱఁగుల్ దీనత్వ మిం దేటికిం
[illegible] గుతర్కం బంచుఁ చిత్తద్వయో
[illegible] యాధీమంతులుఁ వెండియుఁ. 63

[illegible] సు.సూ ఘోదారసంస్తుత్య నిఁ
[illegible] యుచిత స్నిగ్ధానురాగంబునఁ
[illegible] యుఁ సత్క్రియం జేరెఁ నినుఁ లక్ష్మితో
[illegible] నిర్నిద్రోరుశోభల్ వలెఁ. 64

[illegible] మన నక్కలు యీగతి దుశ్శ్రవోక్తులఁ
[illegible] పాలవధూర్వహుండు మ
[illegible] దనలసస్థితి నుండఁ గ రాణి యందు న
[illegible] వాప్యగలు న్యత్యయవాక్యల కోడరే యనఁ.

ఉ. [illegible] కలంకృతి విండ్సురురాజగేహమం
[illegible] రాక మాకు నివు దుర్విక యేఁడగు విల్లియంసమా
[illegible] నివాసమున నొల్లమిఁ జూపెను నేఁటిరాతిరిఁ
[illegible] ధరణీధర మెల్లను మోసె నీపయిఁ. 66

క. [illegible] కనఁగా
[illegible] లు భూతలంబు నేలి హితమతిఁ
[illegible]
[illegible] నీవు చిక్క నితరులు గల రే. 67



ప్రిన్సెసు విక్టోరియారాజ్ఞి. 85.

ఉ. నావుఁడు బాలికామణి యనంతవిషాదనిమగ్నచిత్తయై
దైవము నీకు నింతయు దప్పెనె నాపయిఁ బౌరుషోక్తుల్
భూవరు నక్షముల్ జనక ముఖ్యులు నన్నెడఁ బాసి రీభరం
బేవిధి నోర్చుదాన నను నెవ్వరు ఁజూతురు గారవంబునన్. 68

ఉ. సర్వధురీణు లౌనవకు జ్యాయసులుం జనకుండు నల్వురుం
బూర్వుల సన్నిధానమును బొందుచు బాలిక నైననాపయిన్
దుర్వహ భూమిభారమును ద్రోసిరి దీని భరింప నెట్లు గా
నోర్వఁ గఁ జాలుదాన సిరి కుబ్బుట కేవలమౌఢ్య మే కదా. 69

శా. వేలున్ లక్షలు కోటులుండు జనులుర్విన్ వారివాచాశతం
బాలింపన్ సదసద్వివేకములు సేయన్ ధర్మమార్గమ్మునం
బాలింపం దగునుత్తరంబులను దీర్పం గాసమూసాప్రిస్యుఁ డై
మేలౌనుత్తరవాదిగా వలయు భూమీపాలనం బల్పమే. 70

ఆ. ఆఁడుదానఁ బ్రియవయస్యలతోఁ గూడి
యాడుదానఁ గాని ప్రౌఢఁ గాను
నేల నేల నన్ను నేల తా నియమించె
దైవ మొక్కొ యింత దలఁప దొక్కొ. 71

చ. అనునుడి వెంబడిన్ సముదితాశ్రుభరంబు గళాంతరంబునం
డ నిలిపి గద్గదస్వర సమాకులితాక్షర యౌచు ధైర్యముం
గొని గురువర్య నైన మను కూలతఁ బూని సహాయుఁ డౌచు నీ
ఘనభరమున్ వహించునది గా ననుఁ గూర్చి నుతించు నావుఁడున్.

లు నొక కి సారసయుగ్మము దోయిలించుచున్
సర్వజగన్నిదానమా
మాన ప్రమోత్సవృత్తి యై
లుట కమలకృపామతిఁ దోయు నేయుమా. 73

యుటొలని నలిని
కి నందనంబుఁ జేసి
లు ను యి లించి యున్న
లు జేయు యామె కనిరె. 74

మేము వేడికొనుట ల్పశ్రేయముం గోరుటల్
మే లొనరింపు నీవు మముఁ బెంపం గోర్కెచేఁ గాకనీ
మహోపకారకృతి గా దుర్వ్యజము ల్నిల్పి త
కం బానకిద్యమింపుట ఫలేప్సాహేతుకం బే కదా. 75

మనస్కుఁడై కలసు పియ్యం బందు సర్వంసహా
వ్వడే యస్మాగారణముతో వారిం బిగం బుచ్చి యిం
గకార్య మియ్యది యటం చాత్మ న్నిరూపించి తే
నె నస్వపిత్రు స్యభామినికి శోకవ్యాకులత్వం బఱన్. 76

77

నిను నే నౌదార్యఁ గా నెంచుచుం
వ్యాపిరమూర కాట విగళద్బాష్పాక్షి నై వ్రాయుచో
కీవ్ర పీడుమనఁ గా నెల్లౌను సర్వజ్ఞ వా
నంఁ జెప్పుటకుఁగా నే నెంతదానం జుమీ. 78



రాణీగారి మొదటిసభ, కెన్సింగ్టను సౌధము. 11 ఉదయము. 21 జూను 1837. 87.

శా. నీకు న్నాఁ డయిఁ గల్గువత్సలతచే నేఁ బూనితిం జెప్పఁ గా
నేకాలంబున నెట్టిదుఃఖము సుఖం బేమానవుం డొల్లు గా
నేకర్మంబునఁ జెందఁ గా నగు నొ యట్లే సాఁగెడుం దీనికై
శోకం బందఁ గ నేల మాన్పుటకు నీశుం డైనఁ దా నీశుఁడే. 79

గీ. కాన నామాట యొకపెద్ద గాఁ గ నెంచి
వందురుట విడు మని చేతు వందనంబు
లనుచు లిఖియించి యాలేఖ మునకుఁ బయిని
నెడిలెయిడురాణిగారి కం చింతి వ్రాసె. 80

ఉ. వ్రాసినఁ బూర్వరాజ్ఞి కని వ్రాయఁ దగుం బయినామ మంచు విం
దొసఖి యొర్తు పల్క విని యామెకుఁ గల్గినమార్పు మున్న గాఁ
జేసెడుదాన నే యనుచుఁ జేసితిఁ గాక యెఱుంగ కుంటఁ గా
దాసతి తా నెఱుంగ దొకొ యంతటిలోపల బేల నాదు నే. 81

క. అని పల్కి పుచ్చె నట్లే
వనితారత్నము పితృవ్యవనితకుఁ గమ్మన్
ఘనము లగుతద్గుణంబులు
గొనియాడం దగ వె కోటికోటివిధములన్. 82

వ. అదనంతరం బానారీలలామంబు నిజజననీసన్నిధిం దత్కాలోచితంబు
లగునూహాపోహసమర్థకవాచోయుక్తులం బ్రొద్దుఁ గడపు చుండునంత.

మ. ముద ముప్పార నమాత్యముఖ్యుఁ డగుమెల్బోర్నుమాఖ్యుండు తా
మ్మిదియాగంటలవేళ నచ్చటికి నెమ్మి న్వచ్చి నేఁ డుప్పురం
బదునొక్కండవగంట నాంతరసభాప్రారంభ మౌఁ గాన నం
పదలంకారము వౌమి సత్యజనకాంక్షితం జెపిం గూర్ప నా. 84

[illegible] కిచ్చిపిరి
[illegible] వయస్సులకుం
[illegible]
[illegible] లయు నేఁ డని పలుకన్. 85

[illegible] చకము రాచేలంబులం దాల్చి యా
[illegible] ముఖ్యమంత్ర్యధిప మాకాలంబునన్ వచ్చె వ
[illegible] బోలె నిండుకొలు వాస్యాంభోరుహస్నిగ్ధమై
[illegible] రాజితె నామెచే నవదినాధీశోరుదీప్తిం బలెన్. 86

సీ. [illegible]కల్పకల్పన
నిం తింత యనరానిచింతఁ జిల్కు
[illegible] ప్రణయంబున
హేతుశూన్యం బగుప్రీతిఁ జిల్కు
[illegible] ప్రభుతచే
వెడవెడపాటుతో వెరగుఁ జిల్కు
[illegible] లేనిసిరిఁ బూను చుంటచే
గురుతరం బైన యబ్బురముఁ జిల్కు
తే. [illegible] నిన్నటిదనుక నొక్క
[illegible] గనుఁగొన్నవారి కక్కజము గాఁగ
[illegible]సంకీర్ణభావ మిట్లు
[illegible] నేఁడు దైవంబుచేత యరిది. 87

ఉ. అప్పుడు వీని మాఁకడినయుక్తిని గ సభ్యులయందు నొక్కఁడున్
గుప్పున నూర్పు నైన నిడఁ గూడక యుండెఁ దదీయనేత్రముల్
కెంపులు మోడ్పు కే యతిమితి న్నరరాజతనూసమాకృతిం
దప్పఁ గ నవ్యకార్యపరిస్థితి నుండె మహోత్పలాకృతిన్. 88

మ. జనరాశిప్రథమానధీరు లగు కంబర్లండు సస్సెక్సు నాఁ
జనువారల్ పినతండ్రు లిర్వు రెదుఁరై సంభావ్యతం జూపఁ గా
వినయానమ్రముఖాబ్జ యాచు సభకు న్విచ్చేసి రాజార్హపీ
ఠినిఁ గూర్చుండి పఠించెఁ జైత్రికకంకీర్తిప్రవాక్యంబులన్. 89

శా. ఓసాధుస్వాములార మామకపితృవ్యం డేపుసర్వంబులన్
వాసెన్ రాష్ట్రము నేలి భూమితలముం బాయం దదుచ్చాస్తితో
నీసర్వాసనిశాఁ మొక్కమొగిఁ గా నీచిన్నపాయంబునన్
మోసెన్ నాపయి దీని నేతెఱఁగునం బూనన్ సమర్థాత్మనో. 90

ఉ. ఇంతకుఁ దెచ్చినట్టివిధి యేమటి యుండు నె దీనిఁ బూనఁ గా
నింతబలంబు నా కొసఁగఁ డే సకలానుభవంబు గల్గుధీ
మంతులు శాస్త్రవృద్ధులు ను మాన్యవయస్కులు నైనవార లే
పొంతఁ జరింతు రట్టిగుణపూర్ణపథంబును నాకుఁ జూపఁడే. 91

ఉ. నామది ధర్మమార్గపరిణామవిశేషవిచారముం బ్రజా
క్షేమవిధానయోగపరిచింత యుఁ దోడ్పడి మల్కఁ జేయ వే
యీమహనీయభార మని యెంచుచు నాస వహింతుఁ గాక యు
ద్దామభరంబు నేఁ దలఁచి తద్ద యుఁ గ్రుంగక యుండ నేర్తు నే.92

...భవారిపవిశ్చలబుద్ధిసంపదన్
...ముఖ్యపక్షకయు రక్తి భవత్కృతంబు లా
...యు మది పుష్టిఁ బొందక విశ్వసించెదం
...పక్తకోలందిఁ బెంచెదన్. 93

...న్నుంతుం బ్రజాసంసుము
...సుల వక్షఃప్రక్రియం ద్రిప్పుదుం
...ప్రదారపది ముమ్మారు న్వచింతుం జూడీ
...పత్యైమను మి న్యాక్రుచ్చిన న్పభ్యులున్. 94

...ముకులిత ...బులు మూళి నంటఁ గా
...సాఁగిలి మొక్కి రనుక్రమంబు గా
...సరోజయుగ్మ వై
...మారి ... వి ని తెల్పుచాద్పునన్. 95

...
...రించి రాజభక్తిఁ దెలుపుదుం
...క్కి ...క్కి ...
...కులంబు మ్రొక్కుమ దేవున్. 96

...ము లప్పుడిన ఘర్మముచే శపథోక్తిపూర్వకం
...రాజ్ఞి యుఁ బడంపడి ప్రత్యభివందనక్రియా
...యాచు మది బెగ్గిలి మైఁ బులక ల్వహించె నం
...లు ...యు లిడీనం జలియింపక యుండ శక్య మే. 97



శ్రీ విక్టోరియారాజ్ఞి. రాజ్యప్రాప్త్యుత్సవమునాటి యుదయము. 91.

ఉ. ఆజననంబుగా ననుపమాతిశయసద్గుణరాజిసంపదన్
రాజముఖీలలామ మయి రాజిలుచున్నది రాజ్యసంపదన్
రాజలలామ మై యిపుడు రాజిలి సర్వకళావిభూతిచేఁ
దేజము మించ నా వెలుఁగుచీర వహించెను నిండుతేజుతోన్. 98

క. శ్రీపీఠ ముజ్జగించుచు
నాపినతండ్రులను గారవాపర భరముల్
దీపింప మ్రుచ్చుఁగొని చన
నీపతిసరమునకు నేగె నిశ్చలమతి గ్యై. 99

వ. ఇట్లాదినంబున నవీనరాజ్యలాభ సంతుష్టజనం బై యపూర్వప్రక్రియం జరిగిన మఱునాఁడు సకలమానవమానస సంస్తూయమానం బైన రాజ్యప్రాప్త్యుత్సవంబు నరేంద్రస్యమానకిన్నరీ పరీపాటీ మూరీకరణపటునారీజనసమాక్రాంత చత్వరంబును చటులతరనటనపటుఘోటక ఖురపుట సంఘట్టిత కుట్టిమ పటుపటాత్కార సముజ్జృంభిత ఘంటాపథంబును నుత్సవదిదృక్షాసమాయాత మనుజసంస్తుతాశీస్స్వనప్రతిస్వన గుంభితానంద్రశాలాశతంబును మహోర్మ్యా సమాగమ సమయాసమగౌరవ ప్రద్యోతిక శతఘ్నికా శత ఢాంకారనిర్ఘోషబధిరీకృత దిగంతానంతజంతుసంతానంబును వతికౌతుకిపవితత జనవిస్తార్యమాణ జయజయారావ సమాక్రాంతనినదాంతరంబును సంజ్ఞామాత్రప్రకటీకృత పరస్పరాభిప్రాయవిశేషంబున నిఖిలగేహోపాంత నిఖ్ఖతసాంద్రపరిపతాకాసముచ్ఛ్రయ విఘూర్ణన సంభూతప్రభూత చటచటారావ సంపూరిత వ్యోమాంగణంబును నై ప్రవర్తిల్లు చుండె. 100

క. అయ్యోధ్య భూతలరాజముల్
వెయ్యేఁడులు నడచునట్టివిధి నయ్యారే
చయ్యనఁ బై కెగయఁగ లే
వయ్యె నృపసాంద్రమానవారాశమునన్. 101

శా. ఉర్వీమండనలండనాఖ్యపురమం దుత్తుంగసౌధస్థలా
ఖర్వాగ్రాంచితశుద్ధకాచు లరయం గాన్పట్టకామృచ్ఛిలా
దార్వాదిప్రతిపత్తి లేక యతిచిత్రం బై నశిల్పక్రియా
నిర్వాహంబున మానవవ్రజముచే నిర్మించిరో నాఁ డిటన్. 102

మ. విలియంభూపతి యుర్విఁ బాయుట యు నవ్విక్టోరియా బాలికా
న్విలసద్రాజ్యరమాపదం బిడుట యు న్విఖ్యాతి పెంపొప్పఁగాఁ
దెలియం జాటఁగఁ జేసి యెల్ల యెడఁ బట్టశ్రీప్రశస్తక్రియం
గలయాచారము లాచరించిరి మహీకాంతప్రధానాధిపుల్. 103

వ. తదనంతరంబున. 104

క. అట్టియెడన్ ధైర్యంబున
దొట్టినకన్నీరుఁ దొలఁగఁ ద్రోయుచు నెదఁడం
బట్టికొని తల్లి యుండెను
పట్టమునకున్ రాణి యేగెఁ బటువేగమునన్. 105

ఉ. ఏగి సరోజదీర్ఘ మగునీక్షణయుగ్మమునందు నశ్రుపుల్
దోఁగుచుఁ జెక్కుటద్దములఁ దొట్టుచుఁ గ్రొంపలు కమ్మడింపఁ గం
వేగతి నాగుదాన జననీ మహిభారము నింతిపంబు గాఁ
దీగపయిన్ మహాఫలముతీరున మోసెను జిన్ననాఁడనన్. 106

ఉ. అమ్మగువం గనుంగొని తదంబ వచించు దురాపరాజ్యభో
గమ్ము లభింప మోదమును గాంచెదుపట్ల దురంతతాపముల్
గ్రమ్మినపోల్కి నిప్పగిదిఁ గన్నుల నశ్రుజలంబు నించె దే
మమ్మ యధైర్య మిట్లు తగు నమ్మ శుభంబగునమ్మ నావుఁడున్.

సీ. ఉరురాజ్యపీఠమం దుపవిశింపఁ గ నేమి
భుజపీఠి మేదినిఁ బూన వలయు
నిష్టభోజనములఁ దుష్టిఁ బొందఁ గ నేమి
జనులయాఁకలి వెట్టుకొనఁ గ వలయు
భృత్యోపచారాదికృత్య మొందఁ గ నేమి
పెఱవారికృత్యము ల్నెఱప వలయు
భూరిభోగంబులఁ బొల్పొందఁ గా నేమి
పరులయిక్కట్లకు వగవ వలయు

గీ. నితరమానవు లెంచ నాత్మైకదేహు
లఖిలలోకైకవిగ్రహు లవనిపతులు
కానభూపాలనం బతికష్టరక్ష్య
మిదిసుఖం బని యెంచుట యెఱుక లేమి. 108

గీ. రెండుకన్నులు మోడ్చుచు నిండునిద్రఁ
జెంద వలవదు బహుకార్యచింతనమునఁ
గడుపు నిండారునంతటికుడుపు సోరదు
రాజ్యసంపద యన సుఖభోజ్య మగు నె. 109

ఉ. కల్ల నిజంబు సేర్పఁ జను కార్యమునం బ్రతినాదిచిత్తమం
దల్లనఁ జొచ్చి వానిహృదయం బతిశైత్యముఁ జెంది మీఱఁ గాంచు మం
దెల్లము సేసి న్యాయమునఁ దీర్చెడు తేఁ దఖిలేష్టుఁ డౌ నె మా
చెల్ల తదన్యమానవు లిము స్సిద్ధిని నేర్పెదఁ బాస నచ్చుఁగా. 110

ఉ. నా మెరిలాయిసౌఖ్య హాసనంబున నొప్పెడుకన్నదోయిచే
నా మెను జూచి యింతదెసు లందఁగ నేటికి నిట్టిచింత యే
నీమహనీయగౌరవము నిల్పెడు నీశ్వరుఁ డుం గృపాప్తిచే
నోమెడు నంచు ముద్దుఁ గొనె నొప్పగుచెక్కిలి వేళ్ళ నంటుచున్.

మ. నరపాలత్వము నీగతిం గొనినయానాకశిరోరత్నమున్
నరపాలుం డన వచ్చు నో మఱి యిు వెన్నన్సర్వభూపాలశే
ఖరరత్నం బన వచ్చు నో యటులపయిం గాన్పించ దర్హాఖ్య గో
చర మైన న్నతి యెంతనామమునకుం జాలు న్వివర్కింపఁగన్. 112

ఆ. పారిజ్యరాజ్య మిట్టి పట్టబంధమునంబు
కొఱంత గాఁ గఁ జెంది కొమరురాణి
క్రొత్తమనసుఁ బెట్టికొని రాచకర్జంపు
చింతనంబు నాఁడె చేయఁగడఁగె. 113

శా. ఏకాంతంబున కేగి యాపిడప సర్వేశుం దయావంతుఁ దా
నేకాంతస్థితచిత్త యై పొగడె ని న్నే నమ్మితి న్నిత్య మం
చాకాంతామణి సర్వభారము ను నీ కర్పించితిం బ్రోవు మం
చేకాంతల్పరిఁబోల్పఁ గాఁ దగుదురయ్యేణీలసన్నేత్రకున్. 114



విల్లింగ్టనుమంత్రి. మరణదండనను రాజ్ఞికినివేదించుట. 95.

శా. విల్లింగ్టన్సమభీష్టమంత్రివరుఁ డవ్విక్టోరియారాజ్యసం
శ్లాఘం బౌనఁ గూడునంతకు సమీపం బైనకాలంబునం
దెల్లం బౌనపరాన మొక్కఘటుఁ డస్థం జేయఁ దచ్ఛీర్షముక్
గొల్లం జేయ లిఖించి శాసనము విక్టోర్యాగ్రమం దుంచినన్. 115

క. తనకరసరసిజమున శా
సనము మహారాజ్ఞి బూని చదువుచుఁ గరుణం
గనుఁగొనల జలము చిప్పిలఁ
గనుఁగొని ప్రెగ్గడను గళితగళకలరవ గ్గాయె. 116

సీ. ఈకార్య మనుమపుట కెద్ద యేని యు నొక్క
తంత్రంబుఁ గాన వే మంత్రివర్య
కాన రాఁ దీర్చెదు సేనను విడి మూఁడు
పడవలు వోయెను ధర్మరాజ్ఞి
మరలం గఁ బలపోసి మంచిచర్య యొకండు
చక్కఁగాఁ జెప్పు వే సచివముఖ్య
సైనికత్వం బెట్లు జరిపిన నోదేవి
సద్వర్తనము దని సాక్షు లండ్రు
గీ. అనిన నంపిన మనుమశాసనమునందు
సైచితి మటంచు లిఖియించి సంతకంబుఁ
జేసి సచివుని కిచ్చె నాచిన్నరాణి
వయసునకు మీఱెఁ దద్గుణవైభవంబు. 117

మ. అలనాఁడోడ నుదారదారుపతనవ్యాపత్తి పాండవర్సు ని
శ్చలుఁడై మాన్పుట నెంచి వానిఁ దనయాస్థానంబునం దెచ్చి సం
కలితోద్యోగునిఁ జేసి పిల్లతరముం గాపాడుచుండె న్మహిం
గల రే యింతకృతజ్ఞు లంచు నటఁ బెక్కం డ్రాత్మలన్ మెచ్చఁ

ఆ. ఎల్లవారు నామెయేల్బడిలోపలఁ
దల్లిచెంత నున్న పిల్లలక్రియఁ
బవలు రేయి మోదభరితు లై రల్లౌటఁ
బ్రజలనంగ వారు బరఁగి రేమొ.

క. నెమ్మి చివు రెత్తు చుండఁగ
నమ్మగువ లమిన్న కప్పు డాల్బర్ట్ తగం
గమ్మవిలుకానియానతిఁ
గమ్మ యిటుల వ్రాసి పంపె గౌరవరీతిన్. 1

ఉ. ఓహృదయప్రియా! సముచితోచ్ఛ్రయముం గరుణించెనకును
సాహసధైర్యముఖ్యగుణ సంపదకై ముది మంది యాశ్వగుం
డీహితసిద్ధి కెంతయును హెచ్చినవేడ్క నొకింత వ్రాయఁ గా
నీహ జనించె దీనికయి యించుక కాలము వెచ్చపెట్టు మా. 1

ఉ. యూరపుఖండమందలిస ముచ్ఛ్రితదేశపురాణి వౌట ని
ద్ధారుణిలక్షకోటిజనతాసుఖ మెల్లభవత్కరంబునం
జేరెను గాన దానిఁ బరిశీలనఁ జేసెడునట్టిశక్తి యున్
ధీరత యు న్నిరంతరము దేవుఁడు నీకు నొసంగుఁ గావుతన్. 1

చ. అస మసమంబు గాఁ బ్రజల నాదృతి మీఱఁ గ దీర్ఘకాలముం
బస దనరార సౌఖ్యపరిపాలన మీ వొనరింప వారు వి
శ్వసనము రాజభక్తి యును బ్రత్యుపకారముఁ గాఁ గఁ జూప నిం
పెసఁగఁగ నుండు నంచు మది నిచ్చ సహించుచు నుంటి నెంతయున్.

ఆ. బానునగరి నుంద్రు మేనమామతనూజు
లని తలంచు చుండు మప్పు డప్పు
డుల్లమందు నిడుము తొల్లింటిప్రణయంబు
ననుచుఁ గోరి యుంటి నర్హ మగుట. 124

ఉ. నీపయి నిల్చె మామదులు నిశ్చయ మింకను బెక్కు వ్రాయుచు
న్నీపని కంతరాయ మిడ నేరను గానఁ గలంబు నింతతో
నాపెద నిల్పు సేవకుఁడు నాస్తవిధేయుఁడు నాలుబర్టటం
చాపినరాణికిం బనిచె నంపినయాప్రియలేఖఁ జూచుచున్. 125

చ. పలుమఱుఁ గంట నద్దు నగు బాష్పము లుప్పతిలంగ నొత్తుఁ బెన్
పులకలు గ్రమ్మ మేనిపయిఁ బుట్టముఁ జేర్చును జెంత నెవ్వరేఁ
గల రని దిక్కు లారయును గద్గదవాక్కుల దేవు వేఁడు ని
శ్చలమతి నయ్యెడం గుసుమసాయకుఁడు న్వడి వేసె మీసముల్.

ఆ. అప్పు డపుడు పరిణయంబునకై మేన
మామ కమ్మ వ్రాయ నామె యెంచి
పంచవింశవర్ష పర్యంతమును వల
దనుచు మారుకమ్మ ననుచుచుండె. 127

క. పదిలముగ రాజ్య మేలెడు
నదనున సాంఘికసదస్యు లారాణికి ము
ప్పదియెనిమిదిలక్షలయేఁ
బదివేల నొక్క మిడిరి ప్రతివర్షంబున్. 128

ఉ. ఎట్టిది నైన మంత్రి యొకయించుక చీటిని దెచ్చి ముందటం
బెట్టినఁ జక్కఁ గాఁ జదివి మేలు గ నాయ మటంచుఁ జిత్తముం
బట్టిన వ్రాలు నించు నొకపాటిది గా మదిఁ దోఁచె నేనియుం
బుట్టను బెట్టెఁ గాని మఱి ముట్టదు హేతుసహస్రకల్పనన్. 129

వ. ఇట్లు జరుగు చుండ నొక్కనాఁడు. 130

చ. సచివుఁడు రాజకార్యహితశాసన మొక్కటి వ్రాసి తెచ్చి యం
దుచితమహోరరీకృతికి యుక్తులు సెప్పఁ గ రాణి యి ట్లనుం
బ్రచురపరీక్ష సేయుము విపక్షసపక్షము లెన్ని చూచున
ట్టిచదురు లభ్యసించితిని డెంద మభీష్టపరంబు గాదు గా. 131

ఉ. అంతటఁ బోక యాతఁ డను బ్రౌఢిమ మీఱఁ గ నొక్కి చెప్పుచున్
సంతక మిం దవశ్యమును సల్పనిచోఁ జెడు నన్న రాజ్ఞి యుం
బంతము పట్టి చూచి యవిమర్శసహంబు నిరాకరించుట
త్యంత మవశ్యకృత్య మని యయ్యది త్రోసెను వ్రాలు నించకే. 132

క. ఈరాణి సచివతికు దశ
భూరమణామాత్యత యను బోలదు కష్టం
బౌరా యనుకొను నఁట మె
ల్బోరన్ సమభిఖ్యమంత్రి పుంగవుఁ డంతన్. 133

సీ. ఆదేవి మేల్కాంచి యర్ధరాత్రంబున
రాచకర్జములసారంబు నెంచు
నెంచి ప్రెగ్గడలచే నిపమిద్ధి మనిపించి
యది యాచరించుట కాజ్ఞ సేయుఁ
జేసిన యాత్మీయశాసనం బన్యథా
భావ మందక యుండఁ బారఁ జూచుఁ
జూచి యించుక భేదసూచనఁ గల్గినఁ
గ్రమ్మర నొడ్డోలగమునఁ దెచ్చుఁ

గీ. దెచ్చి గుణదోషముల నెల్లఁ దీర్పు సేసి
కడఁగి యవ్యాహతక్రియ నడపుచుండు
నార యింతటిచాతుర్యమభ్యసింప
నెవ్వరికిఁ గల్గు నని జను లెంచు చుండ. 134

ఉ. పుట్టియె యభ్యసించె నొకో పుట్టక నేర్చె నో రాజ్యతంత్రముల్
దిట్టరి యైనిరాకులతఁ దీర్చుచు నుండె నయారె యంతఁబల్
మట్టుగ నేలుచుం జిరము మాన్యతఁ గాంచినచక్రవర్తులుం
గుట్టు చెడంగ డీల్పడఁగఁ గోమలి యేలుచునుండె నేర్పునన్. 135


చ. తమతొలిభూమినాయకులు దాల్చినయట్టికిరీట మాత్తభా
ర మగుటఁ జక్కఁగా నదియె క్రమ్మర దిద్దుచు నుంటచేత నా
యమకుఁ బ్రభుత్వ మబ్బినను నాతతపట్టనిబంధ మొక్కని
ష్ఠము కడముట్టనంతకును సాఁగక యుండెను దైవచోదనన్. 136

క. పదియొనిమిదిశతములను
పదియొనిమిది యైనయేఁట వరలెడుజూని
పదియొనిమిదవదినంబున
పదమాలరాజ్యాభిషేకసంస్కృతి యయ్యెన్. 137


క. ఈనాఁటి నేమి చెప్పుదు
నానాటం గల్గుమానవౌఘంబు నిజ
స్థానముల నెల్ల వీఁగము
లానె మహోత్సవదిదృక్ష నరిగెడు వేడ్కన్. 138

సీ. వారిసాదనలక్షీకావాప్రింతసంస్థాపిత
కలశంబులను లతల్ కెలయుచుంట
వస్త్రరుపన్నీరు లగరుగంధంబులు
కొంపి దైయె తావులు నింపుచుంట
నాకాలమునఁ గల్గునలరుల జివురులఁ
పౌరగేహము లెల్లఁ బ్రబ్బి యుంట
వనసుభూతచరంబు లగుభూరిఫలములు
విపణివీథులయందు వెలయుచుంట

గీ. దారుశేషంబు జేసి యుద్యాన మెల్ల
వలస వచ్చిన దొరకొ యుత్సవంబుఁ జూడ
నవుడు వనలక్ష్మి వీటికి నసఁగ నొప్పెఁ
దక్కువారలు వచ్చుట లెక్క యేల. 139



రాణిగారి సింహాసనపుకుర్చీ. 101.



కిరీటాభరణములు. 101.

ఉ. పువ్వులబంతు లాడుచునుఁ బొల్పుగఁ బాడెడువార లొక్కెడం
గ్రొవ్వెద లాడ నాట్యములు గుల్కుచుఁ జేసెడువార లొక్కచో
నవ్వుమొగంబులం బ్రియజనంబులఁ బల్కెడువార లొక్కట
న్నివ్వటిలంగ నప్పుర మనీదృశవాచ్యతఁ బొల్చె నత్తఱిన్. 140

మ. ప్రజ లెల్లం బటపత్త్రిచక్రములు మారాజ్ఞశిరోరత్నమున్
విజయాఖ్యాతు లొసంగి యేలుత సదావిశ్వేశుఁ డంచుం జల
ధ్వజచేలాంచలధూతరేణుచయవిస్పష్టాక్షరంబుల్ దగ
న్నిజగేహాంతికమందు రథ్యకడలన్ నిల్పించి రుత్కంఠచేన్ 141

చ. కిరణము లేటవాలు పడి గేహములం గిటికీలత్రోవలన్
ధరణికి సోఁకి మ్రుగ్గుల విగ్రంబును జూప దినాధినాథుఁ డం
బరశిఖరంబుపైకి నెగఁబ్రాఁకుటకుద్యతుఁ డైనవేళ నా
గరపరిచారకుండు పదిగంటలు వేసెను ఖంగుఖంగునన్. 142

క. వృక్షముల స్వీయమానస
దృక్షము లగునీడలందు దెలుపరు లెలమిన్
విక్షోభ ముడుపఁ గోరి క్ష
ణక్షణమున్ నిలచి యుల్లసం జనువేళన్. 143

గీ. అమ్మహోత్సవ మితరలోకమ్ములకును
దెలియఁ జేయుచు మనునట్టితలఁపున నన
వింశతిశతఘ్నికలు దెసల్ ప్రేలు నాదు
లొప్పఁగ నగారులను జేసి రొక్కమొగిని. 144

[illegible] లా[illegible] రె[illegible]గు రాణి శిరంబునఁ దాల్ప నేగును
[illegible] ప్రకా[illegible]శి మూమకుటంబుఁ గావునం
[illegible] మని చెప్పె కాకో ప్రతిసీర మింట నా
[illegible] కపి రా[illegible]తాక నమ్ముచ్చ రయ్యెడన్. 145

[illegible] 146

[illegible] లక్షణములం బోలంగ వీక్షించుచుం
[illegible] రాజగేహమగుబక్కింఘామునఁ దా వెల్వడె
[illegible] రాణి యంమండమలోనన్ మానవుల్ బల్కుచున్
[illegible] గాఁ గ మూఁగి రఁట సామంతాదిదీనాంతిముల్.

ఉ. [illegible] శేతమేసఁ [illegible]గుభూషణవస్త్రము లొప్పు రాణిరా
[illegible] మొ యిలాసతి యో యన రాచత్రోవకుం
[illegible] గుఱాలు గట్ట మహీనాథునకుం దగినట్టితేరిపై
[illegible] నెకరాజులువారిరిపార్శ్వ యుగాగ్రపృష్ఠయై 148

సీ. [illegible] రయుల నింపుగైవారి నీక్షించె
దీర్ఘదీర్ఘంబగు దృష్టిచేత
[illegible] లగువారి మన్నించి పల్కెను
దీర్ఘదీర్ఘంబగు దృష్టిచేత
[illegible] ములకుఁ బ్రత్యభివాద మొనరించె
దీర్ఘదీర్ఘంబగు దృష్టిచేతఁ
[illegible] లాసంగునుడుగరల్ జేకొనె
దీర్ఘదీర్ఘంబగు దృష్టిచేత



విక్టోరియారాజ్ఞి. పట్టాభిషేకసమయము. 102.



రాణి ప్రొటెస్టెంటుమతమునిలుపుటకై ప్రమాణముచేయుట. 103.

గీ. నందటికి నన్నిరూపుల నమరు చుండఁ
జూచునైపుణ్య మద్దేవిసొమ్ము గాఁగ
ధాత్రిఁ గలమానవుల నొకత్రాఁటిమీఁడ
నడపు నే యని సంశయపడఁగ నేల. 149

మ. ఉరుహేషాపరిజృంభమాణ మగు మన్ యుగ్యాష్టకంబుద్ధతిం
బరవం జూడఁగ నంచవాగెల బిగిం బట్టిం దగన్ వెస్టుమిన్
స్టరు నా నొప్పెడుదేవళంబు విజయస్థానంబు లొప్పార భా
సురతం జెందెను తేరు పౌరులు విరుల్ వాద్యంబు గాఁ జల్లఁగాన్.

క. జయ జయ యనుపటునిస్వన
మయ మైశద్వాంతరంబు మార్వ డె రాజా
లయము నొమ్మిదలు గ దేవా
లయము పనుక భూరిమనుజలక్షలు గ్రమ్మన్. 151

శా. సౌధాగ్రంబుల నున్న వారలకుఁ బిక్షామోద మొప్పార రా
డ్వీధిన్ రక్తసితాసితాదిపటసంపీతాత్ము లెంతేని సం
బాధంబొప్పఁగ నేగునోఁ గనఁడెగం బట్టాభిషేకోత్సవ
ప్రాధాన్యంబు గఁ జిత్రకంబళములం గ్రమ్మించి నట్లప్పురిన్. 152

క. ఆగుడికిఁ గౌతుకమ్మున
నేగి మహోత్సవముఁ జూడ నిచ్చ గలజనుం
డాగమనపత్త్రమునకై
యీఁగ వలసె రౌప్యముద్రలిన్నూ టెలమిన్. 153

గీ. అందు డిగి దేవి దేవతావందనంబు
లాచరించుచు నతనిభృతాత్మ యగుచు
మున్న భృత్యులు రచియించి యున్న మేలి
విష్టరవరంబునం దుపవిష్ట యయ్యె. 154

ఉ. కార్యవిధానవేది యతిగౌరవభాజన మైనతత్కులా
చార్యవరుండు సేయఁ దగుసద్విధు లెల్లనుఁ జేసి యయ్యెడన్
సూర్యమరీచులం దెగడుచొక్కపురత్నశతంబులం బ్రభా
ధుర్యతగల్గుమాళిఁ బలుతోరము గా నిడె రాణియౌదలన్. 155

క. పదునొకలక్షలపై ము
ప్పదివే లౌప్యములవెలను బడసె రతనముల్
పదునాలుగువందలు న
ర్వదిమూఁడుం గల్గు నందు వజ్రము లెన్నన్. 156

ఉ. ఆమకుటప్రభల్ గలిసి యక్షులకు న్మిరుమిట్లు గ్రమ్మఁగా
నామెను జూడఁగా వెరచి యందలిమానవు లెల్ల నంబరో
న్నేమొ సుధాప్తమానుడికి నెన్నఁగ రానియనేకవర్ణయు
బ్భామినరీతి దోఁచె నని భ్రాంతమనస్కతఁ గాంచి రయ్యెడన్.

సీ. ఈమెకుఁ దగుమాలి యీమె మాలికిఁ దగు
ననుచు నానందంబు నందువారు
అలయలజ్జాంద్రినా యగు నొ వే యొకతె [illegible]ము
యనుచు సందియమున నగయువారు



రాజ్ఞి శిరముపై ప్రధానమతాచార్యుడు కిరీటము నుంచుట. 104.



రాజింపోత్రపు దేః దేవుడు. 105.

దేహకాంతి కిరీటదీప్తియు నేకమై
వెలుఁగుచుండె నటంచుఁ దలఁచువారు
మెఱలూయుసాఖ్యకు మేలికాన్పు లభించె
ననుచు వేమఱుఁ గొనియాడువారు
గీ. నింతసిరి యబ్బుటకుఁ గాదె యింతిచిన్ని
పాప్రియమవ్వ డె సద్గుణభాసమాన
యయ్యె నని యెంచువారలు నైరి రాజ్ఞి
యాదలను మాళి ధరియించ నచటివారు. 158

ఉ. భూరికిరీటరత్నరుచిఁ బొల్పు వహించినయాస్య మొప్పఁగా
నారమణీలలామఁ గన నయ్యె మనోహరలీలఁ జెంగటం
దారక లుల్లసిల్లుహిమధామునితోఁ బరిదీప్యమాన మా
శారదరాత్రిపోల్పుఁ గొనఁ జాలి జనాక్షిచకోరపర్వమై. 159

శా. రాణిం బ్రోవుత దేవదేవుఁ డితిసాంద్రప్రేమ నంచుంజనుల్
శ్రేణుల్ దీరిచి నిల్చి పల్కువిజయాశీర్వాదనాదంబు లుం
బాణుల్ విస్ఫురణంబు లొక్కమొగి నభ్రిం బంటఁగా లేచి యా
యేణీలోచన వచ్చి రాజశకటం బెక్కెన్ శుభశ్రీకయై 160

ఉ. బీదల కందుఁ గోరినయభీష్టములన్ సమకూర్చి యామె స
మ్మోద మెలర్పఁ బౌరజనముల్ గనియాడుచు మాటిమాటికిన్
సాదరదృష్టిఁ గ్రొత్తలయి యారయుచుండఁగ రాజలక్ష్మిసం
భేదవిశేషవేద్యనిజవేశ్మముఁ జెందెను మందయానయై. 161

[illegible] శ్రీ[illegible]
[illegible] యంత్రిపురమునం
[illegible]
[illegible] మంచెన్. 162

[illegible] నతాలతరంబున నెల్లవారు నె
[illegible] పు [illegible] సుఖయుక్తులంగా నొనరించె రాణి యె
[illegible] వృత్తిపయి వాంఛ వహింపరు దుష్ప్రవర్తనల్
[illegible] కొనరు కల్లలనం గలలయ్యె నయ్యెడన్. 163

[illegible] నయుక్త గలమంత్రులు శాసన మొందు దెచ్చిన
[illegible] నరిరు [illegible]రుచు సమాజమునం దిడ నయ్యెడం జన
[illegible]వాదులు నిరాకరణం బొనరింప వారలున్
[illegible] పీడం దొలంగిరి మంత్రిభాగముల్.

[illegible] మైనమేల్కొరను ప్రధాన
[illegible] నెదుటిపక్షమందు
[illegible]నాడం [illegible] చుమొనయుసర్ రాబర్టు
[illegible]లుడొరకు నిడెం ప్రెగడతనము. 165

[illegible] లమెంటులోన స్థితిపాలనకర్తలు వృద్ధికారు లం
[illegible] రెండుపక్షముల నై తొలిరీతులు ద్రిప్పంగూడ దన్
కారణవాదులుం బగినకాలమునం దగుమార్పు లొప్పు న
[illegible]లు నొంచకొరుల్ బెరసి వాదము సేతురు రాచకర్జముల్.

క. అందు జనప్రతినిధిసభ
యం దధికము గాఁగ సంఖ్య నందనివారల్
పొందుదు రమాత్యపదమును
గ్రందు గ నుభయులకు వాదు గల్గుచు నుండున్. 167

క. అ ట్టియ్యు దేశసౌఖ్యము
గట్టిగఁ జేయఁ గఁ దలంపు గలవా రగుచున్
నెట్టుకొని వాది మా డెదు
పట్టున నేకీభవింత్రు పలుమరు వారల్. 168

క. ఈరీతి గ నధికారము
జేరనపక్షంబువారిచెలువలు తలపై
గౌరవమునకై రాట్పురి
వారంబునఁ జేరు మింద్రు వాదుకకలిమిన్. 169

సీ. తద్గతినుండ బ్రధానప్రధానత్వ
శాలిసర్ రాబర్టుపీలభిక్షుఁ
దప్పరివారంబు దప్పించి నూతన
పరివార మేర్పరుపం గ వలయు
నని యట్టికాంతల నవల ద్రోయుతలంపుఁ
గల్గి శ్రీరాజ్ఞికిఁ గమ్మ వ్రాసె
నందుల కద్దేవి యంగీకరింపమి
వా డామెతో మంత్రివరులం జేసి

[illegible] పితృత్రివ్వులఁ బహు
[illegible] యసకథ[illegible]
[illegible] దవేని యనవ్యసా
[illegible] వృత్తిమాన్య గాఁ డే. 170

[illegible] రించిన వృత్తాంతంబుం దనపురాతనసచివముఖ్యుం
[illegible] కథువున కామహారాజ్ఞీమణి యి ట్లని లేఖపత్త్రంబు
[illegible] వ్రాసె. 171

[illegible] దేడి యేపాటున శ్రమంబును దూరముఁ జేసి యిట్లు వ్రా
[illegible] యొంచఁ గా వలదు చెన్నుగ మామకమంత్రు లెల్ల నా
[illegible] ముం దొలఁగ నెంచి రొకప్పుడు నాదుసేవక
[illegible] ద్రోయ నెంతు రని భావమునం బొడకట్టు చుండెడిన్.

క. [illegible] గాఁ గల
నాకిం దొలఁగింప నెంత్రు బాలిక వలెన
[illegible] నాడింపం
[illegible] యుదయించె నేమొకో వీరలకున్. 173

ఆ. [illegible] నింతవఱకు ననుచును
[illegible] మంచె నేమొ తోఁచుఁ గాక
[illegible] కెప్పు డింగ్లండురాణి నన్
మాట నెఱుకపరతు నాటి యుండ. 174



ఆల్బర్ట ప్రభువును వరించిన విక్టోరియారాజ్ఞి. 109.

మ. అనుచుం జీటి లిఖించి పుచ్చి మదిలో నదేవి చింతించు ని
ట్లని దుర్భావ్యము లైనయట్టిగురుకార్యంబుల్ తటస్థించుచో
ననురూపంబుగఁ జింత సేయుచు నుపాయం బిచ్చు సామర్థ్యముం
జనువుం గల్గినయొక్కమానిసి యవశ్యం బుండ నౌఁజెంగటన్. 175

ఉ. బుద్ధిబలంబు గల్గి యధిపుం గుఱి సేయక స్వామికార్యసం
సిద్ధి దలంపఁ బోక చెడఁ జేతురు కొందఱు కొంద ఱీశసం
పద్ధితకారు లయ్యు మతిమంతులు గామిఁ గ్రియావిధానపుం
బద్ధతిఁ దప్పఁ ద్రొక్కుచు విపద్దశ ముంతురు భూమిపాలకున్. 176

చ. ఉభయవిధంబు లేక తన కొవ్వనివాఁడు ను గాక ప్రాణస
న్నిభుఁడయి రాచకార్యములు నిశ్చలయోగమునన్ రచించుచున్
విభునిసమృద్ధి యే తనదువృద్ధి యటంచుఁ దలంచునట్టివాఁ
డభిమతకార్యసిద్ధులకు నాకర మౌఁ గద ఱేని కెన్నఁగన్. 177

ఉ. ఇన్నిగుణంబుల న్మిగుల నెన్నికఁ గాంచి యు ఱేనిచెంగటం
బన్నినభీతిఁ గార్యములపట్టున నొక్కి వచింపఁ జాలమిం
బన్నము గల్గఁ జింతిలకుఁ బాల్పడు చుందురు కొంద ఱక్కటా
తిన్ననికార్య మింతటికిఁ దెచ్చితి మంచును ఖిన్నచిత్తులై. 178

ఉ. కావునఁ బ్రాణబంధుఁడును గామితసిద్ధుల నెల్లఁ గూర్పఁ గా
దైవము మంత్రవేళలఁ బ్రధానుఁడు నాధి నడంచువెజ్జు మేల్
త్రోవల నెంచి చూపఁ గ గురుండు ను నిష్టసఖుండు నౌఁగదా
భావుకశీలయుక్తుఁ డగుభర్త యె కాంతల కెల్లభంగులన్. 179

గతి [illegible]ముల కాథ్యుఁ డౌటఁ
[illegible] నాకు నిక్కమ మటన్న
[illegible] రాష్ట్రికిఁ దద్వివాహ
[illegible] కొక్కంత యవల ద్రోసె. 180

[illegible] యుఁ జెప్పినట్టిగతి నత్తన్వంగి తాఁజిన్నమా
[illegible] విఖ్యయింపపత్త్రికలయందుఁ వేడ్క నాల్బర్టుకా
[illegible] సేమమును బ్రస్తావించుచుఁ మంత్రిప
[illegible] తొ బుపాలున సహాయోత్కంఠ యుఁ వ్రాసినఁ.

[illegible] బిడ యనుచుఁ
[illegible] రాజనికుమారుల లండఁ
[illegible] బుచ్చెఁ
[illegible]మిన్న మేనమామయునంతఁ. 182

[illegible] వొమ్మిది మూఁడు నెన్మిది యు నొకటి
[illegible] నెల నంత నాఁట జరిగెఁ
[illegible] వచ్చినకంటె నేఁ డలకుమారు
[illegible] త్రియ మధిక మయ్యె. 183

[illegible] మాడ్కి నంగము లెల్ల
మిక్కిలి మెఱుఁగుతోఁ బిక్కటిల్లెఁ
[illegible]ముత్త లతండు మెఱుఁగువెట్టెడుసాన
గతి భుజాంతర మతివితత మయ్యెఁ



రాణిగారిభర్త అల్బర్టు ప్రభువు. 110.



22 ఏండ్ల యీడుగల విక్టోరియారాణి   111.

జెక్కులచెంగటఁ జిక్కనిమెఱుఁ గెక్కి
గఱగఱమీసంబు కఱకు మీఱె
మోముదమ్మికి వింతగోము రెట్టించుచు
ఫాలతలంబు విశాల మయ్యెఁ

ఆ. గౌను సన్న మయ్యెఁ గన్గవ విరివి యయు
నోష్ఠ మెఱ్ఱ నయ్యె నొడలు తెలుపు
మనసు మెత్త నయ్యె ఘన మయ్యె శక్తి యుఁ
వొంటియుతఁ డటంచుఁ దోఁచ దయ్యె. 184

ఆ. జన్మసిద్ధ మైనసౌందర్యమునకును
గనకగోళమునకు గంధము క్రియ
జవ్వనంబు మేలిసొరు గల్గఁ గఁ జేసి
కలికిమిన్న కయ్యె నలవుమందు. 185

శా. ఆలావణ్యము వేఱ చెప్ప నిఁక నేలా ధీర యారాణికిన్
వాలాయంబు గఁ బంచవింశ మగునబ్దం బే వివాహక్రియా
కాలం బందు నొనర్చినట్టియలదీక్షం బారఁ గాఁ ద్రోలెఁ ద
ద్వేలాలీలవిలాసవీక్షణసముద్వేలత్తానురాగోద్ధతుల్. 186

ఉ. ప్రాకటరూపయౌవనవి భాసురుఁ డై గుణశూన్యుఁ డైనఁ గిం
పాకఫలంబుఁ బోలె మదిఁ బట్టునె యవ్వరుఁ డక్కుమారికిన్
లోకవిలోకనీయ మగురూపును జవ్వనమున్ లసద్గుణా
స్తోకత గల్గి యుంట మదిఁ జొచ్చె రసాలఫలంబుకైవడిన్. 187

[illegible]
[illegible] నాది [illegible] జెలిక
[illegible] రాగము
[illegible] కా[illegible] లుపు [illegible] న్మిగులన్. 188

[illegible] పలుపట్టను వీడక యుండె నామె యి
[illegible] వివాహ మటన్న వ్రతంబు కాంతుఁడుం
[illegible] పల్చన యాచుఁ గ్రమక్రమంబునన్
[illegible] గడవం బటుశక్తి నాపినన్. 189

[illegible] గలనేర్పరు లొక్కెడ నుందు రంటయా
[illegible] తులఁ గ్రాలుదు రంట స్వతంత్రు లంట కన్
[illegible] గలవా [illegible] ధైర్యము కొల్ల సేతకుం
[illegible] డె దీక్షలు సాఁగ నిచ్చునే. 190

[illegible] డంతు నొకొ యూరక యుందు నొ యూర కుంటినా
[illegible] మండెఁ గుసుమాస్త్రుఁడు తెల్లముఁ జేతు నేనియుం
[illegible] నను బేల యనం గమకింతు రంచుఁ బె
[illegible] న్నచిత్తమున మానిని కొండొక సంశయించుచున్.

[illegible] నాత్మహృదయంబును దెల్లముఁ జేసి యామనో
[illegible] నియంతరంగ మమితప్రమదాంబుధి నోలలాడఁ బై
[illegible] ముబ్బఁ జేసెఁ గలభాషిణి యీశుభవార్త యప్పురిన్
[illegible] వ్యాప్త మయ్యె సలిలంబునఁ దైలకణంబుచాడ్పునన్.

అచటియాచార మఖిలజనాదృతంబు
ఏరుఁడు కన్నెను వరియించువరుసఁ గలుగ
గాని నయ్యెడ వ్యత్యయ మూనఁ జేసె
గాణి కాతనిపైఁ గలరాగపటిమ. 193

బంధువుల కెల్ల నట్టిసంబంధ మధిక
గార్షదంబు ను ఏరునికిఁ దర్షదంబు
గుటఁ దత్త్ప్రసూచకవ్యాహృతులను
లికి రాలేఁడు వారు ను బహువిధముగ. 194

శ్రీరాణియు బారక్ష్టా
స్హారునకుం బినదుపిన్న మాతులునకు గం
రిమృదుమధురభాషల
ారవమున సంతసంపుకమ్మలు వ్రాసెన్. 195

ది యె ట్లన్న నస్మత్ప్రియమిత్రుఁ డైనస్టాక్మారుగారికి నింగ్లండు-
ాణి యగు నలగ్జాండ్రినా విక్టోరియా వందన పూర్వకంబు గాఁ జే
ము విజ్ఞాపన మే మన మన్మాతులసూనుం డగు నాల్బర్టునామకసుం
దంగు నైజగుణంబుల మనీయమానసంబుం గట్టి స్వాయత్తంబు జేసి
ొనిరెను. నీశుభదినారంభంబున మాయిర్వురికి నన్యోన్య రాగద్యోత
ంబుల గు దృఢనిశ్చయంబు లయ్యె. నాతండు న న్నమందానంద
ార్ధి నోల లాడించు నని గాఢం బగు నమ్మకం బొదవె నప్పుగిది
ాతనిం బ్రమబాహృత్ప్రవాహంబున నీదించుట కింపుక యుశక్తివం
వఁ జేయుదానం గాను దీనికై మాచిత్తంబున సందేహంబు నొంద
బడు. 196

ఉ. [illegible] [illegible]నను వేడుకతోఁ బినమామ కిట్లు మీ
[illegible]పై మనసుఁ జేర్చితి నేఁ దుదయంపువేళ నా
[illegible] [illegible]నికి నూకొనఁ జేసితి నాతఁడు న్ననుఁ
[illegible] [illegible] మగ్నమనస్కు నొనర్చె నియ్యెడన్. 197

[illegible] [illegible] మదిఁ గోరిక యాతనిపైనిఁ గల్గె గా
[illegible] [illegible]ర్పుఁ గానలవి గానిసుఖంబుల నందఁ గల్గు నే
[illegible] [illegible] [illegible]యము నందను నాదగుభాగ్య మెంత గాఁ
[illegible]తి [illegible]ర్పుదాన మదిఁ బట్టక యుండెఁ బ్రమోద మెంత యున్

ఉ. [illegible]ర్యమైని వృథ [illegible]చు మదాత్మను విస్తరిల్లునా
[illegible] మాటలం దెలుప రా దిఁక లోకమునందుఁ గల్గు స
[illegible] [illegible] నావశముఁ బొందె నటంచుఁ దలంతు వాని కిం
[illegible]తి [illegible]తు నని హర్షముతోడఁ బ్రతిజ్ఞఁ జేసెదన్. 199

శా. నాకిం దొల్లిఁటికొంతకాల మది స్వప్నప్రాయ మైతోఁచె సు
శ్లోకిం డాతఁడు నాకు నబ్బె నని యిచ్చో మానసం బెంతి యుం
గా కుండెన్ స్వవశంబు మోదమున నిక్కం బెద్ది యున్ వ్రాయఁగా
[illegible] [illegible]న్ వెడఁగింతి యంచు నను గేలిం బెట్టఁ గాఁ బోకుఁడీ. 200

గీ. ఇట్టిసంధలేఖ వాక్యము లెంచి చూడ
రాణి కాల్బట్టిపైఁ గలరాగపటిమ
యడఁగక యు నుడుగక యు వ్యాఖ్యాత మయ్యె
నడఁగి యుండు నె పుడమి రాగాంకురంబు. 201

క. హృదయాలవాలమందు
నొ్మదలం గప్పఁబడి యుబ్బి మొలకయి బయలై
పొదలుచు సాఁగం దొడఁగె
న్మదవతియనురాగవల్లి నాఁట న్వాఁటన్. 202

క. తనకు హితుం డగుస్వాకాొ్మ
రునకున్ లిఖియించె నప్పురుండు ను నాకీ
దినముఖమున విక్టోర్యా
వనితారత్నంబు తనదుపలపుం దెలిపెన్. 203

ఉ. చూపె ననుగ్రహంబు వరసుందరి నాపయి నేఁటి కిందరు
ద్దీపితభూరిరాగమునఁ దేరితి నంచును సంభ్రమంబుచే
నీపని యిట్టు లయ్యె నని యించుక యైనను నమ్మ యుండఁగా
నోపక యుంటిభీతి యొకో యుత్సుకభావ మొకర్తె నామదిన్ 204

క. చిత్తము సంభ్రమమున స్వా
యత్తము గా కుండె సమ్మదావేశం బే
నిత్తటి వ్రాయఁగ లే నని
తత్తరపడి సంగ్రహముగఁ దా లిఖియించెన్ 205

శా. అన్యోన్యోపనిబద్ధరక్తమతులై యకాంత యకాంతుఁడున్
ధన్యాకారుల మైత్రి మంచుఁ దలఁపం దత్పాణియోగంబు రా
జన్యప్రక్రియఁ బార్లమెంటున సభాస్తారోరరీకారస
మ్మాన్యత్వంబును బొందఁ గొండొకవిలంబం బొందె నట్లుండఁ గన్

మ. దరియం జేరఁగ రానివా రగుచు నుత్కంఠల్ జెలంగం బర
స్పరసంవీక్షణభాషణమ్ము లాదవన్ సంకల్పముల్ స్వాప్నిలం
జ్ఞార లోలోన నడంచు చాయువవరుల్ జో [illegible] వేశ్యోఁ బం
జరబద్ధం బగుకీరయుగ్మమునకున్ సంభూతకామంబులన్. 207

చ. ఒకపనిఁ జేయ సాఁగి మఱి యొుం డొసరించెద నొండుమల్కు నా
లుకను వచింపఁ గాఁ దలఁచి లోలత నొండు నచింతు [illegible]
యొక రాకరిన్ [illegible]సించుటకు నొల్లక యుండిర స్వానుభూతి వే
బ్రకటము గాఁ గ వారలు పరస్పరచేష్ట లెఱిఁగి యుం[illegible]చేన్.

క. జనవరినెలలోన సభా
జనభాజనతావిశిష్ట సద్గుణులు సభా
జనవరులు కూడునంతకు
దినములువారలకు దీర్ఘదీర్ఘము లయ్యెన్. 209

సీ. ఆరామమును జొచ్చియారామ నెద నొచ్చి
నిశ్చేష్టితాంగుఁ [illegible] సలప యుం[illegible]
నయ్యాళికేతెంచి యొయ్యారయూ [illegible]
పాటలు [illegible] బ[illegible]క నిం[illegible]
గోష్ఠి సల్పుచు మధురోష్ఠి లో నిల్పు[illegible]
సూక్తులు దోఁచమి నూ[illegible]
బంతి మీటఁ గడంగి యింతిపై మన [illegible]గి
యంత చే సాఁగమి నా[illegible]

గీ. చెంగటిఫలంబుమీఁదికిఁ జెంగిలించు
గృహ్యకము దృఢరజ్జుసంకృష్టిచేత
వాసయష్టినిఁ జెందెడువరుస నతని
మానసము ధైర్యమునఁ జెందు మఱలఁ బ్రకృతి. 210

సీ. కలము చేఁ బూని దస్కతుఁ జేయ కంతలోఁ
గార్య మాలోచించు కరణి నుండు
మంత్రులమనవికి మారుత్తరం బీక
యంగీకరించినయట్లు లుండు
పుస్తకంబును జేతఁ బూని పఠించుచు
నర్థ మారయురీతి నాగి యుండు
సఖులతోఁ బల్కుచుఁ జయ్యన సద్యుక్త
లూహించుపోలిక నూర కుండు

గీ. నిటుల వేలు గ నున్నట్టిభూపుదయ మన్య
లెఱుఁగ కుండఁ గ మాటుచు నిందువదన
చతురవృత్తినిఁ గాలంబుఁ జరుపు చుండె
మరుఁగు వెట్టఁ గ లే దయ్యె మనసిజునకు. 211

క. ఇరువదిమూఁ డైననవం
బరుదినమున స్వాభిమతము మంత్రులసభలో
సరసగతిఁ దెలుపుతలఁపునఁ
దరుణీమణి యంతనా సదస్థలి కేగెన్. 212

ఉ. నాయెద పైని యాదృశసునాయకరంజిత హాసము నుండె నో
నాయెద లోనఁ దాదృశసునాయకరంజిత హాసము నుండె నం
చాయెలనాగ సిగ్గున నిరాదరవృత్తిన్ వచియించుచుండె నా
నాయకుసపర్యరూపున సమంచిత హాసలికంబుఁ దాలిచెన్. 213

క. నాహృదయేశ్వరుఁ డితఁడను
నూహను మనుజులకుఁ దెలుపుచుండె ననంగాఁ
దాహృదయంబునఁ దాలిచె
నాహితుచిత్రమున నొప్పునందపుతాళిన్. 214

గీ. ప్రథమయౌవనముననున్న భామ రాష్ట్రి
ముఖ్యులౌ మంత్రివర్యులమోసలకును
వచ్చి నిజపాణిపీడనవార్తఁ దెలుప
నెంతిలజ్జవహించు నో యేల చెప్పు. 215

ఉ. తప్ప దవశ్యకార్య మని తద్దయుఁ గొంకుచు వచ్చె నేగతిఁ
జెప్పు నొ యంచు వేడుక నశీతిజనోత్తము లందు నుండి యా
యొప్పులకుప్పపై నయన ముంచి కనుంగొని రట్టియుత్సవం
బెప్పుడు నెట్టివారలకు నెచ్చట నైనను జూడఁ గల్గునే. 216

క. అతివకు వినిశ్చయము గాఁ
బతిభూషణ మనెడుమాట ప్రకటము గఁ బతి
ప్రతిబింబాంకిత నాసతి
నతికుతుకము మీఱఁ గాంచి రచ్చటివారల్. 217

మ. పుడమిన్ మెల్లనఁ బాదవారిరుహముల్ మోపం గ నద్దేవి య
య్యెడకున్ వచ్చి మనోజలక్ష్మి యని వా రీక్షించఁ గా హస్తముల్
వడకం గాఁగిత మొందు విచ్చి సరగన్ వ్రాక్రుచ్చె గంఠంబు మా
ర్వడఁ గాఁ గోకిలకాకలీకలకలా భంగారవప్రక్రియన్. 218

చ. ప్రకటనపత్త్రిముం జదువఁ బొల్పడెఁ గాని సదస్యు లెవ్వరో
ప్రకటము గా నెఱుంగ ఓట పల్కెడుపల్కులు దా నెఱుంగఁ జా
లక యె వచించె నైన వికలత్వ మొ కింత యు లేక చక్కఁగా
సకలసభాసదుల్ వెఱఁగు సంతసముం గనఁ బల్కె నిట్లు గన్.

క. నా మేనమామతనయుం
డైమహితగుణాఢ్యుఁ డైనయాల్బట్టనకున్
నామది ధ్రువము గ నొసఁగితి
ధీమహితుం డతఁడు తనమదిన్ నా కొసఁగెన్. 220

ఉ. ఈగతి సిగ్గునన్ శిరము నించుక వంచు మఁ దన్మిషంబునన్
రాగ మెలర్ప హారగతినాయకరూపము జక్కఁ జూచుచున్
వేగ మె యాసభాజనులు విస్మయ మంద వచించి మెల్లఁగా
నేగుచు నుండ మంత్రి యొకఁ డి ట్లనెఁ జెంగట నిల్చి నమ్రతన్.

శా. రాజ్ఞీరత్నము యీసుపత్త్రిక మనోరమ్యస్థితిన్ సర్వలో
కజ్ఞాతం బగునట్లు గాఁ బ్రకటనం గావింప నౌఁ గాన న
ట్లాజ్ఞం గోరుచు నుంటి నన్న వినయవ్యానమ్ర యై యప్పుడా
ప్రజ్ఞాశాలిని తత్కరంబున నిడెం బత్త్రింబు నిర్వాక్య యై. 222

క. [illegible] గ్రి
[illegible] మ్మలుం చొసఁగి గురు
[illegible]ముకుఁ జని
[illegible] స్వతార్థ సైతి నటంచున్. 223

[illegible] యారమణీమణి యీసమస్తముం
[illegible]పుస్తకమునన్ లిఖియించె నయారె యాద్య యా
[illegible] పత్రికకు వచ్చి స్వకీయవివాహవార్త వా
[illegible] న్మదముఁ గూర్చె దె చూచెడువారి కయ్యెడన్. 224

క. [illegible]
[illegible] మె నా కీర్తి రూఢిగ నిడెఁగా
[illegible] నే వచింపఁగ
నో[illegible] నే యనుచు నామె యూహించె మదిన్. 225

ఉ. [illegible] నెల్లవారలకు నీప్సితముం బ్రకటించి యంత నా
[illegible]కచానతంసము వివాహమహోత్సవమధ్యగామ్యహా
[illegible]క్రము నెల్ల నొక్కమొగిఁ జయ్యనఁ ద్రిప్పి సమీపగామి యా
[illegible] నాకుఁ జేకురునుపాయము గల్గునె యంచుఁ జింతిలన్. 226

ఉ. [illegible] నప్పటికి వచ్చెడుతొందర దాని మించుతొం
[illegible] తోడఁ బల్కుతటి దానిని మీఱినవేగపాటు నిన్
[illegible] నంచుఁ జెలి పల్కఁగ దానిని మించి యుండె నె
[illegible] నేడు స్పష్టపడ లక్షగుణంబగువేగపాటొగిన్. 227

చ. గడియలులెక్కఁజూచుచిటుకాంతయుఁగాంతుఁడుఁజెంతనుండి యుం
బడయగ రానికామువెతపా లయి యుండిరి యుక్త మిట్లుపేరి
ముడి గద యుత్తరోత్తరసముత్సుకతం గనరానికోర్కులన్
వెడఁగులఁ జేయు నెంతటి గభీరమనస్కుల నైన లోలతన్. 228

ఆశ్వాసాంతము.

క. భద్రాధిరాజవాహన
భద్రాయితసుగుణజాలపాలనపరి శుం
భద్రావణపాటవశుం
భద్రామాప్రీతికరణ పటుతరలీలా. 229

మాలిని. ప్రకృతిపురుషయోగాపాదికాంతార్ధరూపా
ప్రకృతివిరమణాంచత్పౌరుషైకస్వరూపా
ప్రకటవిమలభక్తప్రాప్యమాణాష్టరూపా
సకలమునిజనాత్మాసాద్యచిన్మాత్రరూపా. 230

గద్యము.


ఇది శ్రీమన్మంత్రిప్రెగడ వంశపయఃపారావార రాకాసుధాకరరాజ
బిరుదాంకిత భుజంగరాయామాత్యపౌత్త్రి హారితస గోత్ర పవిత్ర
దుర్గామల్లికార్జునప్రసాదరాయవరపుత్త్రి శ్రీమార్కండేయవర
ప్రసాదజనిత సరసాష్టావధానాది విచిత్ర కవితాధౌరేయ
బుధజనవిధేయ భుజంగరాయనామధేయ
ప్రణీతం బయినవసంతకుసుమ మను
మహా ప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీరస్తు.

శ్రీమార్కండేయస్వామినేనమః.

వసంతకుసుమము.

తృతీయాశ్వాసము.



కర కరభూషణద
ర్వీకరనిధ్యానసంవివిగ్న గిరిసుతా
చైకురబంధవిభీతిప్ర
ధాకుపరాలోకజాతదరహాసముఖా. 1

గీ. అవధరింపుము వారలన్యోన్యరాగ
బద్ధచేతస్కులై యుండఁ బార్లమెంటు
సభికు లూరీకరించిరి జనవరియును
జరిగె నవ్వలికిం బిబ్రవరి యు వచ్చె. 2

క. నవహాయవర్షంబునఁ బి
బ్రవరిన్ బదియవదినంబు భాగ్యంబే మో
నవనవరీతిం బురమా
నవు లాదృతి నెదిరి కన్గొనన్ సాఁగి రహో. 3

ఉ. ఎక్కడఁ జూచినం బుడమి యీనినకైవడి నప్పురంబునం
గ్రిక్కిరియన్ ధనాధికు లకించనులుం బ్రతిపత్తితుల్యతన్
లెక్క యొనర్పఁ గావశము లేక చరింపఁగఁ జిత్రచిత్రముల్
జెక్కినయంద మౌపటము చెన్ను వహించెను భూమి యయ్యెడన్.

మ. పౌరు గి శ్లేగుతలంపునం దనదుగేముల్ వెల్వడం గార్యపుం
ద్వరచేఁ జయ్యన నేగుచో నిజగృహద్వారాంగణం బాదిగా
ధరణిం బాదము వెట్టఁగాఁ దెరపిఁ జెందన్ లేక యన్నాగరుల్
పరగం బోయెద రెట్టకేని జనసంబాధంబునం మూలుమన్. 5

మ. జిలు గొ్ప్రాంతపనిం బసం దనరు మేల్ జీబుల్ విచిత్రింపువ
న్నెల నిం పౌరచనావిశేషముల నాణెం బొప్పఁ గాఁ దాల్చి మైఁ
బలుచందమ్ములసొమ్ములం దొడగి చెప్పం జాల కున్నట్టి యు
త్కలికం గాంచిరి పౌరు లెల్ల రమణీకళ్యాణకాలంబునన్. 6

చ. పుడమిపయిన్ గృహంబులను బువ్వుల చేరులఁ బూలబంతులం
గడు నలరించి యవ్వరుసగా గగనాంగణసీమ నెంతయున్
సిడములబారు లెత్తి కయిసేసిరి పౌరజనంబు లప్పుడ
ప్పుడఁతుకపెండ్లి భూచరనభశ్చరతుష్టిద మంచుఁ దెల్పుచున్. 7

క. ఆతరిపీటికిఁ గలకై
సీత న్వర్ణింప నేల చిహ్నం బగు రా
శ్కేతనము సెప్పె నన్యని
కేతనములఁ గలియురాజ గృహవర్యంబున్. 8

శా. [illegible] గాదిలివయస్యల్ సంతసం బొప్పఁగాఁ
[illegible] కరము [illegible]నిచి పద్మాభామినిన్ దేవతా
[illegible] లజ్జకుటి నుపవిష్టం జేసి కై సేయున
[illegible] యలంకరించి రెలమిన్ డెందంబు లుప్పొంగఁ గన్. 9

ఉ. [illegible] తానమానియలఁ జేర్పుటఁ దళ్కులు గ్రుమ్మరించఁ గాఁ
[illegible] పెన్నెరు[illegible] బయల్పడ దంతకంకతిం
[illegible] నేకమాల్యములఁ జిత్రితశిల్పవిశేషచాతురిన్
[illegible] పాసిముల్ నెరపువేణి యొనర్చె నొక్కర్తు బాలకున్. 10

మ. [illegible] గాంతిదయ మంగము సర్వము నావరించి య
[illegible] గాఁ గడలఁ దూలుచుఁ మంజుమరీచిపుంజముల్
[illegible]లతాంత గుచ్ఛములు వేడుకఁ జిమ్మెదుపోల్కెఁ దోఁపఁగా
[illegible] మొక్కచెలి రాజ్ఞిగళంబునఁ గూర్చెఁ బొంగుచున్. 11

క. [illegible]మయంబు ను మణిగణ
[illegible]ంబు ను నైనవరవిభూషణయుగముం
[illegible]ంబులఁ దాలిచి సము
[illegible]తోడ నపుడు దేవి యెసంగెన్. 12

క. [illegible]గాఁ బడివే ల్వెలుఁగల
[illegible]గం బనరారునట్టి చక్కనిమొకమాల్
సిరిమించువల్వఁ గై సే
సిం చెల్వలు చెల్వచెల్వు జృంభించంగన్. 13

ఉ. మేలిపసిండిదువ్వలువ మేను సమస్తముఁ గ్రమ్మనయ్యెడన్
మేలిమిసుం గిడన్ ననుమ మించెడుభామినివక్త్ర మంబుర
ష్ఠాళిపరీత మాసరసిఁ దోఁచెడుతమ్మియుఁ బోలె నొప్పెఁ బ
చ్చేలము పేర మంగళవిశేషిత మూపికి యాదరించె నాన్. 14

గీ. ఇట్లు మంగళనైపథ్య మింతి దాల్చి
యల్లయాల్బట్టుపూర్వ సమాజ్ఞతోరు
పుణ్యదేవత యో లేకపువ్వువిల్తు
మోహలక్ష్మి యొ యనఁ జాల మురువుఁ జూపె. 15

ఉ. పెండిలి గాక మున్న తనపృథ్వి వసించెడువారిలోన నొ
క్కండయి యుండి రాణియధికారములోఁ బడ నట్టివాఁడు గా
నుండుట కాలుబట్టువిభుఁ డొప్పి ప్రతిజ్ఞ యొనర్చె సర్వభూ
మండలభర్తృభతన్ యనుమాన్యతకన్నను భాగ్య ముండునే. 16

సీ. బాలసూర్యుఁడు సర్వభువనంబులకు లేఁత
చేతులఁ జేవురుపూఁత వెట్టెఁ
బద్మిని యచ్చటిప్రజలమోములతోడఁ
జక్కఁ గాఁ బటువికాసంబుఁ గాంచె
నెల్లచోఁ జేఁకటినల్లవల్వలుఁ ద్రోచి
తెలివల్వలనుఁ బూనెఁ దెసలు మఱియు
నిదురమబ్బుదొలంగి నిఖిలజంతువులును
జకచకఁ గార్యదక్షత వహించె

సీ. నట్లు కళ్యాణగరిమచే నలరుకల్య
సమయమున నెల్లవారలుఁ దమకుఁ దగిన
తొడవుల ను వేడ్క మీఱంగఁ దొడఁగి చనిరి
మున్ను మున్నుగ దేవళమునకు నంత.

గీ. అవ్వధూవరులను దేవతాలయమున
కపుడు గురువులు బంధువు లూరిజనులు
నాదరంబునఁ గొని చని యనువు మీఱు
పీఠములఁ గూరుచుండంగఁ బెట్టి రెలమి.

గీ. ఏమిచిత్రమొ కోవెల కెల్లవారు
జరుగునంతట దానివైశాల్య మపుడు
వారిసమ్మర్ది మోర్వఁ గ వశముగాక
తాను నెచ్చటి కేనియుఁ దరిలఁ బోలు.

చ. పరునకు సర్వభంగులను వారక లోఁబడి యుందు నంచు న
ప్పరిణయవేళలన్ వధువుఁ బల్కుట యుక్తవిధాన మయ్యు నె
క్కరణి వచింపఁ జేయుటకుఁ గా [illegible] ప్రవృత్తులై
గురువరు లొండొరుల్ గొణుగుకొందు వితర్క మొనర్చి

ఉ. అక్కట యెల్లవారిఁ దనయాజ్ఞకు లోఁ బడఁ జేయురాణి
మక్కువతో నిజప్రకృతిమండలమానవసంనివిష్టుఁ డౌ
నొక్కనియాజ్ఞలో మెలఁగు చుందునటంచు వచించు మన్న
నెక్కరణి న్వచించు నిది యెట్లు పొసంగు నటంచు నేర్పున

ఉ. ఆమెసమీపదేశమున కల్గిన నేగి గురుండు వల్కె నో
స్వామిని యిందు భర్తకు వశంవద నవ్వలుకుం ద్యజింపఁగా
నీమది కిష్ట మే యనిన నిశ్చలవృత్తి వచించె నెల్లనో
భామల కెట్టి లట్టిగ వివాహవిధుల్ సహసం వగుం జూఁడీ. 22

గీ. తంతులో నింపక యు పీడఁ దగదు రాజ
ధర్మమం దట్టి లుండఁ గ దారధర్మ
మందుఁ దక్కటిచానలయట్లు నేను
భర్తృవశగామినిని నోట పాడి గా దె. 23

మ. అనినన్ సర్వజనంబు లప్పలుకులన్ హర్షాప్లుతస్వాంతులై
విని తన్మార్దవశాంతిధర్మరతుల న్వేమారు గొండాడఁ ద
జ్జనకభ్రాతృ గుణౌఘసంవిదితుఁ డాసన్నైకస్వనామాంకితుం
డనివార్యప్రమదంబునం బొదలి కన్యాదానముం జేసె న
వ్వనితారత్నము నాలుబ ర్టమితలాభం బంచు లో నెంచఁగన్. 24

ఉ. వీరలకుం బరస్పరము వేడుక నీశ్వరుఁ డిచ్చె నన్నయా
శీరవముల్ జయధ్వనులు చెన్నగుమంగళతూర్యరావముల్
సారగుణాఢ్యు లిద్దఱికి జక్కనియోగము గల్గె నంచుఁ దై
వారము సేయుమానవులవాఙ్నినదంబులు గ్రమ్మె నెల్లెడన్. 25

మ. గురువర్యుం డొకఁ డప్డు లేచి యనె విక్టోర్యాసతీ కోర్కెచేఁ
బరిణీతుం డయినట్టిభర్త గద యాల్బర్టితనిం గూడి యీ
శ్వరసందిష్టవివాహయోగమునకున్ సంమోదముం జెందుచుం
దిర మాచిత్తముతోడ నుండెదవు గా దే రాగ మొప్పారఁ గన్. 26

గీ. ఎల్లభంగుల లోఁ బడి యిట్టివృత్తి
గౌరవంబును బ్రేమ యుఁ గల్గ సేఁ
జేయు చారోగ్యమున నున్న జీర్ణుఁ డైన
వ్యాధి గల్గిన నొకరీతి నరయ వలయు. 27

క. మేలుగ మీ రిర్వురుఁ గల
కాలమునం దన్య మెల్లఁ గడ కొత్తి రహిం
దాలిమి నాత్మార్పణసం
శీలత నుండెద వె యనినఁ జెచ్చెర సతి యున్. 28

శా. ఆవైవాహికగేహ మందుఁ గలవా రాసక్తిసంయుక్తులై
ఘోషంబుల్ గఱఁగింపఁ జాలునిజసద్వాక్యంబులన్ వీనులం
ద్రావం బల్కె ధ్రువంబు గా నిపు డె యాత్మన్ భర్త కర్పించితిన్
దైవం బీతఁ డె నాక టంచు మృదుకంఠస్వాన మొప్పారఁ గన్.

చ. తనమది దీర్ఘలోచనపథంబున నెల్లరుఁ జూచుచుండ నా
తనికి నొసంగె నో యనఁ గ దామరసాయతనేత్ర ప్రేయసుం
గనుఁగొనె శీర్ష మెత్తి యతికౌతుకు లై జను లెల్ల నీసతీ
జనతిలకంబువాక్యములు సత్యము లంచును విశ్వసింపఁ గన్. 30

క. విధివిహితంబు గఁ బరిణయ
విధినడువఁ గ నవ్వివాహవేది విడచి య
వ్వధువు వరుఁ డిష్టబంధుల
బుధులం బ్రణమిల్లి గురువిబోధితు లగుచున్. 31



శ్రీ విక్టోరియారాణి, ఆల్బర్టుప్రభువు. 129.

ఉ. స్యందనవర్యముల్ నృపతిసంఘము లప్పురివారుఁ గూడి యా
నందమునం గడంగొన ననంతవిలాసముతోడ వారిద
స్పందతురంగముల్ శచియుఁ బాకవిరోధియుఁ బోలె నెక్కి రా
ణ్మందిర మేదెంచుతఱి మాగధముల్ గిక్కిరిసెం బురంబునన్. 32

వ. అయ్యెడనప్పౌరు లెల్ల నొక్కుమ్మడిం దమనయనోత్పలంబుల వ్వి
ఘూర్ణపయిం జల్లుచుం దదేకాయత్తంబు లైనచిత్తంబులు మరలిం
చం జాలక యల్లనల్లనం జనుగునాశకటంబు దూరం బగుచుండం జిం
తాకులు లగుచు నొండొరులుం దమలో నిట్లనిరి. 33

సీ. పుష్పతోఁ గూడినతావి చందంబున
దీపంబుతోఁ గూడుదీప్తి పోల్కి
ఘమునఁ జెందినపటురుచి కైవడి
మేఘంబు నంటినమెఱుపుఁ బోలె
గిరులలో నున్నపసిమి చాడ్పున మేలి
దర్పణంబున నొప్పుతళ్కు రీతి
మలయమారుతమునఁ గలచల్వ తెఱఁగున
నవనీజమున నొప్పుచివురు వలెను

ఈసరోజాక్షి యీతని నెనసి యుండె
రాజ్యలక్ష్మివిభూషిత రాణి తనకుఁ
దా వరించినవలపులదేవి యయ్యె
నితనిసుకృతవిశేషంబు నేమి చెప్ప. 34

క. తా నెల్లభూతలంబును
బూనినభూనాథ యయ్యుఁ బొలఁతియు నిన్
వైనయికవృత్తి నాథునిఁ
గా నొంది నిజార్పణంబుఁ గావించె నహో. 35

ఉ. చక్కనిచాన గోరుదురు చాన లటంచు వచింతురు గా
నిక్కడఁ గల్గె రాజ్యరమ యీలలనామణిఁ జెందె నీ యున్
మక్కువ నాలుబర్టు నతిమాన్యతఁ దా వరియించెఁ గావునం
జక్కనివారిలో నితఁడు చక్కనివాఁ డని చెప్పఁ గాఁగున్. 36

గీ. ఇట్లు మూఁగినజనులచే నిరకటంబు
గాఁగ శకటంబు మెల్లనఁ గదలఁ గ్రోశ
దశకమాత్రప్రమాణ మాదారిఁ గడచి
రాణివాసంబుఁ జెంది రారాచవారు. 37

వ. తదనంతరం బామాసంబున నష్టావింశ దినంబున రాజ్ఞీశ్వశురుం డైన
కోబర్గప్రభుండు తనపుత్త్రీద్వయంబు లండనుపురంబున నుని తత్ర
త్యబంధు మిత్త్రాదులం దగురీతి నామంత్రించి నిజప్రదేశంబునకుఁ జని
నం బితృదూరంబునకుం గన్నీ రొలుకం జింతించునాల్బర్టు నమ్మ్రా
జ్ఞీమణి యౌదార్య నామె కాంతం డిట్లనియె. 38

చ. జనకుని నీ వెఱుంగమిని సాంద్రతర మ్మగుతద్వియోగసం
జనితమహాభరం బెఱుఁగఁ జాలవు నా కటు లౌనె దేవి యా
జననము గాఁగ బంధుజనసంఘము వీడక యుండి యుండి గొ
బ్బున విడి యుండ నామదికిఁ బుట్టక యుండునె తాప మెన్మెయిన్

శా. సంతోషంబునఁ బుచ్చితిం దొలిదశన్ స్వైరస్థితిన్ నాకు నే
డెంతే ప్రేమము గల్గుమానవులయం దెన్నేష్టు దక్కంగ న
త్యంతం బెల్లరు దూర మైరి గద నాయం దుండునీప్రీతి నో
కాంతా యీగతి నంతు వేని మరతుం గా దె మదీయాప్తులన్. 40

మ. అనినం దేవి యుఁ జింత సేసె మది నాకై మత్ప్రియుం డక్కటా
జననిం దండ్రిని సోదరాదుల స్వదేశంబున్ విడెం గాన నీ
తనికై జాలి జనించె నాకు నిపు డాస్మన్ దేవుఁ డెల్లప్పుడున్
నను నేఁతత్ప్రియసమ్యగాచరణచింతన్ ధన్య గాఁ జేయుతన్. 41

ఉ. శక్తికొలంది నాప్రియుని సౌఖ్యము లోపము నొంద కుండ నా
సక్తి వహింతు నంచు దినచర్య లిఖించి సతీలలామ మ
య్యుక్తికి వ్యత్యయం బొడవ కుండఁ గ నాత్మసుఖంబు నెంచ కే
భక్తిని యత్నమున్ సలిపె భర్తృసుఖంబునకై త్రిశుద్ధి గన్. 42

ఉ. ఏలిక గైనయట్టితన కెట్లటు గౌరవ మాత్మభర్తకున్
మేలు గఁ గల్గ నేర్పరచె మించినరాగము తోడ వార లీ
లీల మనోవిభేదములు లేక మిథఃప్రణయప్రచారముల్
దూలక నాఁడునాఁటగురితోఁ గవ గూడిరి సమ్మదస్థితిన్. 43

సీ. ఆరాణి రథమున నరుగు చుండె ననంగ
భర్తతో ననుమాటఁ బలుక నేల
యామె యింపుగ నాట లాడు చుండె ననంగ
నాల్బట్టుతోఁ గూడ ననఁగ నేల

శ్రీరాజ్ఞి గానంబు సేయుచుండె ననంగ
ధవునితో నంచు నడువఁగ నేల
రమణి చిత్రపటంబు వ్రాయుచుండె ననంగ
దయితుతో ననుమాటఁ దడవనేల

గీ. యామె చదువంగ నాతఁడు నతఁడు చదువ
నామె వినుచుండు నిట్టు లన్యోన్యబద్ధ
రాగులై యుండియును నామె రాజ్యవిధుల
మేలుకాంచుచు మిక్కిలి మేలుఁ గాంచె. 44

క. రాజ్యక్రియాకలాపముఁ
బ్రాజ్యంబుగ నెల్లయెడల రాణికిఁ దోఁడై
పూజ్యుం డాతఁ డొనర్చె న
మజ్యాజన మెల్లఁ బొగడ మంత్రి యుఁబోలెన్. 45

మ. ప్రకృతిక్షేమవిధానకృత్యము లెదం బాటించుచున్ స్వీయకా
ర్యకలాపాదృతి లేనివాఁ డగుటచే నాల్బర్టుపై నెల్లవా
రికిఁ బాణిగ్రహవేళకంటె నటుపైఁ బ్రేమాతి భారంబు న
మ్మిక యుం బెంపును గల్గె నట్టగుఁ గదా మేలౌగుణం బున్నచోన్.

గీ. స్వాధికారానుగుణముగా నాత్మధవుని
కఖిలరాష్ట్రస్థమనుజులకన్న మిగుల
గౌరవం బాదరంబును గలుగుచుండ
రాణి నియమించెఁ జేసిరి ప్రజలు నట్లు. 47



సెయింటుజేమ్సు ఆలయములో రాణిగారు, ఆల్బర్టుప్రభువు వివాహ మహోత్సవము. 10 ఫిబ్రవరి 1840. 132.

క. ఆయేటితొమ్మిదవనెల
నాయాల్బర్టువిభుఁ డంతరంగసభికుఁడుం
జేయఁ బడిరాచకార్యము
లాయాతని నడపు చుండు నతిదక్షుం డై 48

క. రాణి యుఁ బ్రియుఁడు ను నీగతిఁ
బ్రాణం బొక్కటి గ నధికరక్తత నుండన్
భ్రూణపతి యయ్యె నంతట
నేణాయతనేత్ర యాతఁ డెద సంతసిలన్. 49

ఉ. ఆలు ను భర్త యున్ వనవిహారకుతూహలాల ముప్పతిల్లఁ గా
నాలుగురథ్యముల్ గలసునంబగుస్యందన మెక్కి సప్పటుల్
నాలుగుదిక్కులం గొలువ నాల్గవమాసపుగర్భవేళ భూ
పాలకగేహమున్ వెడలి పశ్చిమదిక్కునఁ బ్రొద్దు వ్రాలఁ గన్. 50

చ. ఒకగిరిచెంత నేగుతఱి నొక్కరుఁ డచ్చపలాక్షిపైనిఁ ద
ప్పక గురి నేసి బిట్టుగు తుపాకినిఁ గాల్పఁ గ నాలకించి య
మ్ముకురనిభాస్య లేచి తనమో మటు ద్రిప్పి కనుంగొనం గ నా
యకుఁడు ను గొబ్బునం దిగిచి యారమణిం దనచెంతఁ జేరిచెన్. 51

గీ. అంత మానక మరలఁ గ నాదురాత్ముఁ
డాకెఁ గురిఁ జేసి వేఱుతుపాకిఁ గాల్చె
నది యు దైవానుకూలత నవలఁ దప్పెఁ
బట్టి రంతట నారాజభటులు వాని 52

శా. పోక్కం బిష్ఠ కఠోరవార్తవిని మమ్ముం గూర్చి నిక్కం బటుం
చక్కంతామినే భర్తతోడ న తపియాగారముం జెంది త
న్నక్కుంజేరిచి యామె సంతసెల నుద్యానంపుత్రోవన్ రహిన్
బక్కింఘామ మనురాజగేహ సదనముం బ్రాపించె నత్తెరున్ 53

క. కల చే యంత్రోద్ధరలు
వెలవెలఁబారుట యె తక్క వెరువను సతియా
కులప న్మరునాఁ డైనం
దలఁకుచు రథయాత్ర విడువఁ దలఁ పూన దహో. 54

శా. ఆవార్తల్ బురి నెల్లవో నొకమొగిన్ వ్యాపింపఁ బౌరుల్ జయా
రావం బొప్పఁగ రాజదంపతులదుర్వారంబు గాఁ గ్రమ్మి తం
త్రీవార్తల్ ముఖవార్తఁ బత్రికలుఁ బృథ్వీపాలవిశ్వాసు లై
వేవే లంపిరి మిత్రబాంధవులకున్ వేగంబు గా హృష్టు లై 55

వ. అంత నెడ్వర్డాక్సుఫోర్డనం బరగు నానృశంసుం డపరాధవిమర్శనం
బున నిర్భీకుఁ డై రాజ్ఞిపై నగ్నియంత్రప్రయోగంబు మత్కృతంబ
ని యు నిట్టి క్రూరకృత్యంబువలనం బ్రసిద్ధిఁ గాంచం గోరి యుద్య
మించితి నని యు వేఱుకారణంబు లే దని యు వక్కాణించి కా
రాగారనిబద్ధుం డై ముప్పదివర్షంబు లుండి తద్దేశ నిస్సారితుం డై
యాస్ట్రేలియా ద్వీపంబునం జిత్రకారవృత్తిచే బహుకాలంబుం బు
చ్చె నిక్కడ. 56

ఉ. అలయిక దోఁచె మేన రుచిరార్ధము లిప్తము లొట చెప్పె వె
న్నెలదొరఁ బోలు మోమునకు నిండగు వెన్నెలతేట మించి పైఁ
బలుచదనంబు గల్గె జనపాలన భారము గాఁ గఁ దోఁచె ని
చ్చలు శయనించి యుండ బరియె సౌఖ్యముగా మదిఁదోఁచెనింతికిన్.

సీ. అతితుంగరాజ్యపీఠాధిరోహిణి యయ్యు
సతి యింపయరు కొక్కుఁ జాల పెద్యో
నఖిలభూభారంబు నవలీలఁ దాల్చియుఁ
దొడవులు దాల్పఁగ బడలు చుండె
రాజకార్యము లెల్ల నోజ సల్పెదు రాణి
పరికర్మరచనకుఁ బ్రాలుమాలె
నరిరాష్ట్రములు గొనఁ బరువెత్తు నడ్డేవి
యవనిపై నడు గిడ నలయు చుండె

గీ. నెంతఘనకార్యమును నిర్వహించి పలుకు
రమణి చెలులకుఁ దగు నుత్తరం బొసంగి
నోప దయ్యెను గురుగర్భయోగమునను
బాటవము లేక యున్న య ప్పుడఁతిమిన్న. 58

చ. అతిబలమిన్న రాజ్యభరణాక్షమతం గొనఁ దత్పితృవ్యుల
ప్రతిహతశక్తు లుండినను బాటి యొనర్పక యామె ప్రేయసుం
బ్రతినిధి గా నొనర్చి రఁట రాజ్యముసేయఁ గఁ బార్లమెంటువా
రతనిగుణంబు లింకఁ గొనియాడఁగ నేటికి వేయిభంగులన్. 59

[illegible] లవలు
[illegible] వనంబు నెల ని
[illegible] మున న
[illegible] ప్రథమపుత్రిక యంతన్. 60

[illegible]
[illegible] యనరాక మదిన్
[illegible]
[illegible] తిపిలోలులఁ జేసెన్. 61

[illegible] యొక్క త్ర్యాదింశవర్షంబున సీబ్రవరిం బదియవనాఁడు [illegible] జోత్సవదినం బానత్తించుటం జేసి యా దంపతు లా [illegible] కు విక్టోరియా యెడిలెయిడు మేరీలూయిసా యను [illegible] నామ సంస్కారంబున నొనరించి రి ట్లానందంబున [illegible] వచిన మరునాఁడు. 62

[illegible]
[illegible] భృత్యులును వెంట రాఁ జని విభుఁడుం
[illegible] పై నొక
[illegible] లీల రొప్పు నేగుచు నుండన్. 63

[illegible] హిమానవరణంబు విభగ్నమై తటా
[illegible] యమున నాతఁడు గూలఁగ సేవకుల్ నిజ
[illegible] ద్రోచిల నుపాయము దక్షమయోచితంబు గాఁ
[illegible] రాణి వరిఁజేరిచె నవ్విభు వేగపాటునన్. 64



బక్కింగుహాముసౌధమున విక్టోరియారాణి గారి ప్రథమపుత్త్రికానామకరణ మహోత్సవము. ఫిబ్ర. 10-1841. 136.

ఆ. ఆమె యించుకంత యాలసింపక వచ్చి
విభుని మిత్తినోట వెలువరించె
నాయు వెన్ని యెన్ని యాపదలను గాని
యవలఁ ద్రోయుఁ గాదె యబ్బురముగ. 65

ఉ. దాదులు తల్లి యు న్మిగులఁ దత్పరతం దను వీడకుండి స
మ్మోదము మీఱఁ దెల్ల నగుపొత్తులపై శయనింపఁ జేసి దు
గ్ధాదు లొసంగుపట్లు సమయంబును దప్పక జాగరూక లై
యెదఁగ నాఁడునాఁట మది కింపు లొసంగెను బాల చూడ్కికిన్.

క. అల్లారిముద్దు సేయుచుఁ
దల్లియుఁ దండ్రియును సముచితప్రియకృతులన్
వల్లని వనపాలుర వలె
నుల్లాసము మీఱఁ బెనుచు చుండిరి బాలన్. 67

ఆ. రాణి పిన్ననాఁడు రమ్యవస్తువు లెవ్వి
యాట లాడుకొనఁ గ ననువుపడియె
వానితోడ నిపుడు బాలికామణి యును
నాడుచుండె తల్లి ననుకరించె. 68

ఉ. భూపరిపాలనోద్యమముఁ బూని యు రాణి దినంబు దప్ప కా
పాపకు బుద్ధులం గరపి పాఠములం దగ బోధ సేయుచు
ద్దీపితసద్గుణంబులను దేజరిలం గ నొనర్చెఁ దల్లి వి
ద్యాపరిపూర్ణన్ నిర్మల పథంబున బిడ్డలఁ బుచ్చు టబ్రమే. 69

మ. [illegible]రాయ మింతి బడయుం బ్రహ్మాఖ్యదేశాధిపుం
[illegible]త్రుని శిష్యుం ప్రేపేరికుఁ హాపణంబునం గొంచు సం
[illegible] బగులంపనాఖ్యపురముం బ్రాపించి యందుండఁ గా
[illegible] ప్రేమానుశీప్వయంబు మది నన్యోన్యంబు పై రాగముల్. 70

సీ. [illegible]కాలు ను నారిజాంపత్యమునకును
హాపణసంపన్నమనోజ్ఞు లైరి
[illegible]యము ను దెలుపునంతకు రాణి
యుపయామనిశ్చయోద్యోగ ముడిగి
[illegible]పడి షోడశాబ్దమునఁ బ్రధానంబు
బాల కష్టాదశవత్సరమందుఁ
[illegible]యంబు నొనర్చెఁ బారలమెంటులో
నాల్గులక్షలు వారణంబు మఱియు

గీ. [illegible]యసంబునకు ను నయుతాష్టకంబు
రూప్యకంబుల నొసఁగంగ రూఢమైన
శాసనముఁ గల్గె నీరీతి సకలమనుజ
సన్నుతంబౌచుఁ గళ్యాణసరణి జరిగె. 71

శా. ఆయూరపుఖండమందు మఱియొక్కతె యింతసమర్థురాలు లే
దాయె నంచు నెంచుసతి నాతఁడు నాదగుభాగ్యదైవమీ
ధరన భూమికై యరుగుదెంచె నటంచు విభుండలంచు నా
నాతినేత్ర వారిమదిచందము రాగము నెంచ శక్యమే. 72

గీ. ఆమె కేకోనవింశతిహాయనముల
ప్రాయమున సంభవించెను బ్రథమపుత్త్రిఁ
పెత్తెఁడు రెండవవిక్టోరియం బనఁ గఁ బరఁగి
జర్మనీచక్రవర్తిత జరుపు చుండె. 73

క. ఆరాణిపుత్త్రికయుఁ దన
దారకులకు నేమరిలక తల్లియుఁ బోలెన్
సారతరవిద్య బుద్ధియు
నేరుపునం గఱపుచుండు నిచ్చలు సద్దన్. 74

క. ధాత్రీనేత్రికిబుత్త్రీ
పుత్త్రులుఁ దత్సుతులు వృద్ధి బొందుచు నిటు ద
హిత్రాదులు పెక్కం డ్రై
గోత్రం బతివిదిత మయ్యె గోత్రాస్థలిపై. 75

శా. ఆరాజ్ఞీపుత్త్రిక తల్లిఁ బోలి నిఖిలవ్యాపారనైపుణ్య మే
పారన్ శ్రీ గలదాన నంచు నవలేపావేశముం జెంద కా
కారవ్యాపృతిచిత్తముల్ సమము లై కాలం బ్రవర్తించుచుం
గారాబంబున బిడ్డల న్నిపుణులం గావించుఁ గర్జంబులన్. 76

క. దాసిం బిలువక యొకనాఁ
డాసనముం దానె తెచ్చునంతం ద్వరతో
డాసిన చేటిం గనుఁగొని
యాసారసనేత్ర యిట్టు లనియెన్ నగుచున్. 77

ఆ. రాజ్యలక్ష్మి యైన రాజ్ఞి యయ్యు
ప్రేమించెడుఁ బ్రేమముల్ రెండుఁ దెచ్చె
నా కప్పు నాఁ డుత్కృష్టముల్ పెక్కు జేయు
ఇప్పటిస్వభావము మాతృక యది కొలంతియె. 78

వ. ఆ వృక్షరాజకూఁతురు కాలక్రమంబున శాఖోపశాఖల వెలసి వృద్ధిం
గాంచుచుండె నంత మఱియు. 79

క. నలుబదియొక్కటవయేఁటం
నెలగాన నవంబరున సుగుణగణ్యుఁడు పుత్త్రుం
ఇలరాజ్ఞికి నదితికి ముని
బలభేదినిఁ దుపయ మొందు పరిపాటిం దగన్. 80

ఆ. కలిగె నుత్తరాధికారి రాజ్యమునకు
నదుచుఁ బ్రకృతిజనులు నంద రాని
సంతసంబుఁ జెంద జనని యు జనకుండుఁ
జెందినట్టిముదముఁ జెప్ప వశమె. 81

క. పరిచారకాదిజనులకుఁ
బరితోషద్రవ్యవర్షపటిమంబున నా
దొరబిడ్డఁడు బుట్టినదిన
మును వార్షికదివస మనఁగ నొప్పెం దలఁపన్. 82



ప్రిన్సు అఫ్ వేల్సు ప్రభువు నామకరణ మహోత్సవము. సెయింటుజార్జి ఆలయము. 141.

చ. నవనవకౌతుకంబున ఘనస్థితి నాఁ డొనరించినట్టియు
త్సవ మది యిట్టి దిట్టి దని తద్దయు వర్ణనఁ జేసి చెప్పినం
దవులుచు శ్రోతృమానసమనంబున నిలిచియో యంచు సర్వము౯
విస్మృతి నొనర్పఁ జాల మిని వీడుట యుక్తము సన్మానాంశము౯. 83

ఆ. తండ్రి పేరుఁ దల్లితండ్రి పేరు ను గూర్చి
యక్కుమారకునకు ననువు మీఱ
నాఖ్య నొసఁగి రప్పు డాలుబర్టెడ్వర్డ
నాగ వాప౯ మెడఁద నాఁగ లేక. 84

మ. పని మీఱం దనమేనమామను లియోపాల్డుప్రభుం గూర్చి లే
ఖను శ్రీరాజ్ఞి లిఖించె నాతనయునాకారంబుఁ జూడం గ నె
న్వనిఁ బోలం గలఁ డంచు వింత యగు సర్వప్రక్రియం దండ్రితో
నెన యౌఁ గాక యటంచు నిశ్చయము గా నీశుం బ్రశంసించెద౯.

ఉ. కొందఱు రాచబిడ్డలను గొల్చుచు భూరిముఖస్తవంబు ల౯
మందులు వెట్టి వారి నతిమందులఁ జేయుచు నుండ్రు వార లుం
గ్రిందు ను మీఁ దెఱుంగక చరించుచు గర్వధురంధరత్వముం
జెందుచు దుష్కృతిప్రసనశీలుర జాల్ములు గాక యుందు రే.

శా. ప్రాతేయోరుఘనాంతరాళగత మాపాషాణముంబోలు మం
బాలత్వంబున వృద్ధలం బగుగురధ్యాసంబు నానాఁటఁ బై
కాలంబందు ను వెల్వరించుట కశక్యంబై ను గాన౯ జనుల్
మే లౌకార్యములందు బాలురకుఁ గూర్మిం జూప నర్హంబు బగు౯.

గీ. కాన నారాజమిథున మీక్రమ మెఱింగి
ప్రమదయపత్యములకు ను సద్ధర్మనిరతు
లైన పరిచారకుల నుపాధ్యాయవరుల
నేర్పరచి సద్గుణంబులు నేర్పు చుండ్రు. ౮౮

శా. ఆయాల్బర్టువిభుండు రాణియు నపత్యప్రీతిచేఁ దా ముపా
ధ్యాయు ల్వారికిఁ జేయుబోధములు విద్య ల్వృద్ధి యా రీతి వా
ఱాయం బొప్పఁ బరీక్షఁజేయు చొకవేళం గొన్నియంశంబు లిం
పాయుక్తు ల్బచరింపఁ దెల్పుదురు సమ్యగ్జ్ఞానసంసిద్ధికై. 89

ఉ. చెప్పఁగ నేమి రాజ్ఞి మృదుశీలము బిడ్డలయొజ్జసానికొ
క్కప్పుడు రుగ్ణయౌ జనని కై యుపచార మొనర్పఁ గోఁ తా
నిప్పని వీడుకొందు నన నే మెవచింతుము వీరిపారముల్
తప్పక సౌఖ్య మబ్బినపదంపడి ర మ్మని పుచ్చె నెమ్మదిన్. 90

క. పలుమరు నారాజ్ఞీమణి
కలవడి విధివశముచేత నాపద లెన్నే
తొలఁగి చనె నామెస్థైర్యము
నిలుకడ ధర్మానుగతి యు నేర్పుఁ దెలుపుచున్. 91

ఉ. కోవెల కేగి దంపతులు గొబ్బున నచ్చుచు నుండ ము న్వలెం
డ్రోవను గృష్టుఁ డొక్కరుఁడు తొందరపాటున వారిపై పునం
జేవడి గాఁ దుపాకి గురసేయఁగ దైవము కాచి యుండుటం
బోవక మంట దయ్యె నట బండి యు రివ్వన నేగె నంతలోన్.

ఉ. తాలిమి ధైర్యముం గలుగుదంపతు లామరునాఁడు వెండి న
య్యాళికి నేగుచుండఁ గ గురాత్మకుఁ డంతటిఁగోఁ దుప కినిం
దూలఁ గ మీటె నద్దియును ద్రోచెను దైవము రాడ్భటాళి యా
కూళను బట్టి వానికడ గుండుతుపాకి యు లాఁచె నుద్ధతిన్. 93

వ. జాన్ఫ్రాన్సి స్సనునీఘాతకుం డే యతీతదినసంబున జిఘాంసుం డ
య్యె నని యాల్బర్టు తద్రూపలక్షణంబులచే నిరూపించె నంత ధర్మా
ధినాథులా రాజద్రోహికి నామమాత్రావశేషం బై యుండునట్టి
దండంబు నియమించిన నావృత్తాంతంబు నిజకర్ణగోచరంబు గాఁ గ
నాభూపాలికామణి కటకటం బడి యాదండనంబు మాన్పి ద్వీపాంత
రవాస శిక్షాపాత్రుం జేసి టాస్మానియాకుం బుత్తెంచె నట మున్ను.

క. తమతో రథయాత్ర న్ని
త్యము విడ కేతెంచుయోగ్యదాసిం గని యా
ప్రమదారత్నము వాజ్మం
జిమ మొప్పారం గఁ జేరఁ జీరి వచించెన్. 95

క. వయ్యాళికేగుతతి ని
న్నయ్యరదం బెక్క నలవ దంటివి మదిలో
నెయ్యది దోఁచె నో నీకుం
జయ్యనఁ బుల్లటిలె మోముచందం బపు డే. 96

చ. నిను వల దన్న కారణము నిశ్చయ మొప్ప వచింతు నొక్కదు
ర్జనుఁడు తుపాకికిన్ మము శరవ్యము గా నొనరించి సంభ్రమ
మ్మున బెగ డందు చుండ వెసఁ బోయెను గావున నా కపాయముం
బొనరచ కుండ మానఁ డనుబుద్ధి జనించె నసంశయంబు గాన్. 97

గీ. నేఁ దలంచినరీతిగా నేఁడు వాఁడు
మమ్ము సమయింపఁ గాఁ గోరి మరల నొక్క
యగ్నియంత్రంబు రగిలింప నచ్చెరువుగ
దైవవశమున నది యును దప్పి చనియె. 99

ఉ. దైవము నన్ను నేగతికిఁ దార్పఁ దలంచెనొ యట్టిదాను గా
కీవెత నన్యులుం బడయ నేటికి నాకయి యంచు నెంచితిం
గావున నిన్ను మానిచితిఁ గాని యనాదరవృత్తిఁ గన్గొని
న్నాభవము వేఱు గాఁగ నెడఁబాతునె యంచు వచించె నెమ్మితోన్.

క. ఆనాఁటిరేయిఁ గుతుకము
తో నాటక మొకటి దంపతుల్ గనువేడ్కం
బో నచటివారు వారి య
నూనం బగుధైర్యగరిమ నుతియించి రొగిన్. 100

సీ. మఱునాఁడు తనమేనమామతో రథమున
దేవళంబున కరుదేర నుండె
మొనసి మధ్యమార్గమునఁ దుపాకినిఁ గాల్చె
జాన్విల్క్సుబను నృశంసుఁ డదియుఁ
దప్పె నద్దేవికి దైవ మడ్డుగ నిల్వ
నెన్నిశస్త్రంబులు నేమి సేయు
నిల ధర్మమున నేలునేలిక కాపద
లంటమి ప్రజలభాగ్యంబు గాదె



, విక్టోరియారాణి ప్రథమ పుత్రుఁడు. 144.



వేల్సు ప్రభ్వి, రాణీగారి పెద్దకోడలు. 145.

గీ. రాజఘాతం బొనర్చుదుర్నయుల మరణ
దండమును ద్రిప్పి వాని నుద్దండకశల
మోది కారాగృహంబున మూఁడువర్ష
ములు నునిచి రష్యు శాసనం బెలమి నయ్యె. 101

ఆ. కశల మోదు టరయఁ గడు దుస్సహం బగు
మరణశిక్షకన్న మరణమునను
గొబ్బునను దొరంగుఁ గ్రుక్కెడు ప్రాణము
విడచి విడువ కుసుఱు వెతలఁ గొనునె. 102

వ. అంత నాయాల్బర్టెడ్వర్డు యువరాజు పలుతెరంగు లైన విద్యావిశే
షంబు లనేకదేశికులవలన నభ్యసించి సుమేధోగ్రగణ్యుం డై మఱి
యు నిడింబరు పురమునఁ గల పాఠశాలం గొంతకాలంబును నా
క్స్ఫర్డును కేంబ్రిడ్జి యు నాఁ బరఁగు శాస్త్రపాఠశాలాద్వయం బునం
గొంతసమయంబును దత్తచ్ఛాస్త్రంబులం గఱచుచు సహపాఠుల సర
కు సేయక ప్రవర్తిల్లు చుండె. 103

క. పదియవమార్చి నతం డరు
వదిమూఁడవవర్షమున వివాహం బయ్యెన్
ముదితనలగ్జాండ్రన్ స
మ్మదమున డెన్మార్కుదేశమహీపతితనయన్. 104

ఉ. ఎక్కటిచక్రవర్తినికి నిష్టతనూజుఁడు రాజ్యపీఠిపై
నెక్కఁగ నున్న భూవిభుఁడు జ్యేష్ఠుఁడు వేల్ యువరాజు నామిఁ బెం
పెక్కినయట్టిబల్దారి కహీనముదంబునఁ జేసినట్టియా
చక్కనిపెండ్లియుత్సవపు సంపద నేమని సన్నుతింప నౌ 105

[illegible] నాల్పత్త విస్తరణ
[illegible] కవ [illegible]సుతులు
[illegible]కలు వ ముప్పది గల్గె రీగతి గాఁ
[illegible]తి యము నసుమీఁ బ్రబలె మిగుల. 106

[illegible]గుణంబులు
[illegible] వరాతిజయ మీాడిపై శ్వర్యంబుం
[illegible]యకి [illegible]కిఁ బోలెన్
[illegible]గుల సతింప విస్తృతిఁ జెందున్. 107

[illegible]నాథుఁ డాతఁడు సముత్సుకుఁ డై జను లబ్బ మొందఁ గా
[illegible]న సువేశ్మము నొందు రచింపఁ జేసి యం
[illegible]శిల్ప[illegible]స్తువులు నచ్చట నచ్చటఁ గల్గ ధాన్యముల్
[illegible]ము లనంతము గా నిడె మాద్రికై తగన్. 108

మ. తెలిపంద్రమ ల్వాలె నీతఁడుం దనయపత్త్యంబుల్ లసద్విద్యలన్
తెలియం జేయుచు నొక్క దేశికునితోఁ బృథ్వీతలం బంతటం
గలయం జూడఁగ నోడపైఁ బనిచె నాకాలంబునన్ నావికుల్
గలముం బుచ్చెదునట్టినేర్పుల నెఱుంగం జేసె నానాఁటికిన్. 109

క. సిరిగలవార మటంచున్
దొరపెద్దల మనుచు పీఁగుదురు పెరవా రా
దొరబిడ్డ లిర్వురున్ [illegible]య
[illegible]సేనానాయకతలు దాల్చిరి వేడ్కన్. 110



ఆల్బర్టు, విక్టరుప్రిన్సు అఫ్ వేల్సు ప్రథమపుత్రుడు. 11 సంవత్సరము. 146

వ. ఇత్తెఱంగున మహారాజ్ఞీప్రథమపుత్త్రుం డగు నాల్బర్టెడ్వర్డు సంతతి ల
తికాప్రకాండంబు చిగురించుచుండె నంత. 111

క. సదనులుఁ డతఁ డుదయించిన
పదియేడవ నెలను భూమి పాలామణికిం
బదపడి పుత్త్రీరత్నం
బుదయించెన్ బంధుజనుల యుల్లము లలరన్. 112

ఉ. ఆలి సనంగఁ జేరుఁ గని యాశిశు వాటల హాస్యవృత్తులన్
బాలిక యైనకాల మొకపాటిగఁ బుచ్చి క్రమక్రమంబునన్
మేలి వివేక మన్యులకు మే లొనరించెడిబుద్ధి గల్గి మే
ల్మేలనఁ దండ్రికి న్విశదలీల నొనర్చు మహోపచారముల్. 113

శా. నిస్సాపత్న్యత భూమి నేలునలరాజ్ఞీరత్న మక్కన్నియన్
హెస్సీదేశము నేలుతానిసుతుఁ డై యాపృద్యాప్మకుం డైనలూ
యిస్సంజ్ఞాకునిహస్తమందు నిడె భర్తృస్నేహ మొప్పార వ
ర్చస్సౌశీల్యము లొందె బాల యఖిలాశాస్యస్థితిం దాలిచెన్. 114

ఉ. బిడ్డల నాత్మమాత వలెఁ బెంచుచు దీనులయిండ్ల కేగుచున్
సడ్డ వహించి వారలకు సాయ మొనర్చుచు సత్కృపం దెవుల్
వడ్డజనాళి నేదఁ దగువారల నిల్పుచు వైద్యశాలలం
జెడ్డలు సోఁక కుండఁ బరిశీలన సేయఁగ వచ్చి పోయెడున్. 115

ఉ. భామలవైద్యశాలపరిపాలిక రోగిణు లైనవారితో
నీమెను మీ రెఱుంగుదు రటే యన నోర్వక యామె పేరికిన్
క్షేమమొకో యటంచుఁ బరికింపఁ గ సోదరి నైతి నింతె కా
కీమెయి సన్నుతింపఁ దలఁ పేటి కటంచు వచించె ధీరయై. 116

ఉ. [illegible]హీం[illegible]కావ్య మే ప్రవరుం బాటిగ ముఖ్యమటంచు నెంచునా
[illegible] యందు నెక్కుడు వారక మిక్కిలి గారవంబు నా
[illegible] జూపు చున్రదు విదితంబుగఁ బూజ్యత నింద్య భావము
[illegible] నెంచి చూడఁగ గుణంబులచేఁ గద సంభవించెడున్.

క. [illegible]కాళికృతము భోక్తవ్య మే కద
[illegible]వారి కైన నట్టిసుగుణ
[illegible]తుఁ డొకండు సౌధపతితుఁ డై యీల్గుటఁ
[illegible] జూచి నగిలఁ గిలఁగ నలసె. 118

క. నాల్గవయుగస్థు నలునది
నాలవ[illegible]మున భూమినాథామణికిన్
నాల్గవయపత్య మాత్రేడు
[illegible] చెప్పకృతిజనులు కౌతుక మందన్. 119

ఉ. నాటిక సేనకుం బ్రథమనాయకుఁ డై మహిమత్స్యవార్ధి నే
నాటి నేలె నాతని నొకప్పుడు క్రూరుఁ డొకండు చంపఁగా
ఘాతనఁ జేసి కొట్టెను దపాకి న టయ్యెఁ జికిత్స సేయుటన్
దైవకృపన్ విపద్దశకుఁ దప్పి యథాపుర మొందె సౌఖ్యమున్. 120

క. నాటిగుణసమలంకృత
యౌ రుష్యాచక్రవర్తి యాత్మోద్భూతన్
మేటి యనఁ దగు నట్టికు
మారీమణిఁ బెండ్లి యాడి మహి వర్ధిల్లెన్ 121




ఆస్బోరనులోని సంతోషదినములు. 148.

యః

మణి



రాణీగారి ద్వితీయపుత్రుడు, ఎడింబర్గు ప్రభువు. 148.



ఆస్బోర్ను సౌధము. 149.

ఉ. నలువదియాఱువత్సరమునం దగ నిర్వదియేనునాఁడు మెయ్
నెల నిలయేలునట్టిరమణీమణికిం జనియించెఁ గ్రమ్మరన్
నలినదళాయతాక్షి హెలినా యను పేరఁ బ్రసిద్ధిఁ గాంచి యా
కులము ననాకులం బగుచుఁ గోరికతోఁ గొనసాఁగుచుండఁ గన్.

శా. ఆరాడ్రత్నము చిన్నవారికి జనవ్యాకీర్ణ మూ వీఁటిలో
నారోగ్యం బొనగూడ దన్ దలఁపుతో నాస్పో రనన్ పేరిర
మ్యారామంబును నిల్పి యందు నతిరమ్యం బౌ విశాలస్ఫుటా
గారంబున్ రచియింపఁ జేసె నిలిపెన్ గారామునం బిడ్డలన్. 123

సీ. మరునిపెన్మ్రులికి రైయై మరునంపుమొలక వే
మఱుఁ గాముకులమది మరలుకొల్ప
దమనంబు విరహిబృందమనంబులకుఁ జాల
దమనం బొనర్చుచందమునఁ బొపలఁ
బొగడఁ గఁ దగినట్టి పొగడలు మే లైన
మొగడ లెత్తుచుఁ జాల నెగడుచుండ
మావిళ్లు సుమశరుమావులమొత్తము
తావు లగుచుఁ బలుతావు లీన

గీ. మఱియు మేలితరంబు లౌ మహిజలతలు
వెలయుచుండఁగ నగ్గ్రము నలుదెసలును
నందనం బన మదికినానంద మెసఁగ
నలరఁ జేయించెఁ జూచువా రలరుచుండ. 124

సీ. తుమ్మెద ల్విరులపైఁ గ్రమ్మి మొత్తమ్ముల
ఝుమ్ము ఝుమ్మన రొదల్ జిమ్ముచోట్లు
పూజొంపములురాశిఁ బోసినకైవడి
గుజ్జుమ్రాఁకులవిరుల్ గొరలుచోట్లు
చల్లనిజలములవెల్లువల్ జంత్రముల్
పెల్లుగాఁ బైపయిఁ జల్లుచోట్లు
పలుచన్నెపూరేకు లిలఁ గ్రమ్మి చిత్రంపు
రంగవల్లిక లై చెలంగుచోట్లు

గీ. వాలుగొమ్మలు పుడమిపై వ్రాలి గాలిఁ
యూలుచును బాలకులతోడఁ గేళి సల్పు
కరణిఁ దోఁచెడివోటులుఁ గల్గి యొప్పు
నట్టియాక్రీడ మది క్రీడ కనువుపడదె. 125

ఉ. తల్లియుఁ దండ్రి యట్టిప్రమదావనముం బ్రమదమ్ము మీఱఁ గాఁ
జల్లనిగాలివీచు నెఱిసంజలఁ జక్కఁగఁ జూపుచుండ న
ప్పిల్లలు నొండొరు ల్గలసి ప్రీతి యెసంగఁ గఁ గ్రీడ సల్పుచుం
బల్లవపుష్పమంజరులు మంజుశిఖావళి దాల్తు రింపుగన్. 126

ఉ. అం దొకమంటపంబుఁ బృథుకార్థము గా రచియించి వేఱుగా
నందపుచిన్నిపుష్పవన మందటికి న్విరచింప వార లా
నందము మీఱఁ గా దినదినంబు ను నించుక సేపు చెట్లకుం
బొందుగ నీరు వెట్టుచును బోదులు దిద్దుచు నుందు రేపునన్. 127

గీ. తత్తదాఖ్యాంకితంబులై తనరుచున్న
చిన్నదోహదకరణముల్ చేతఁ బూని
వారు పనిసేయు లోకయాత్ర వలె నెసంగు
బాలకులచేష్ట సమ్మదావహము గాదె. 128

మ. జనకాజ్ఞన్ బహుశిల్పకర్మవితతిం జాతుర్యముం బూని య
మ్మనుజాధీశ్వరపుత్త్రు లన్యజనసంపర్కంబు లేకుండఁ గా
ననుఁ గొంచక్కనిచిన్నకోట నదియున్ వ్యాయామమై తోఁచఁ గా
నొనరం జేసిరి వారిద్దైక్యముఁ దమదోర్యోగంబులుం జిత్రముల్. 129

చ. అచట రచించి రందపుమహానస మొక్కటి యందు బాలికల్
రుచు లెసఁగంగ నాత్మపరిరోపితవృక్షఫలాలుముఖ్యముల్
పచనము చేసి స్వాదుతరభక్ష్యములన్ రచియించి సోదరా
ద్యుచితుల కెల్ల విందిడుచు నొక్కపు డింపుగఁ దింద్రు తాము గన్.

వ. ఇత్తెఱంగున నారాజార్భకులు చేఁత వారలనభ్యసింపం దగినవిద్యలం బ్రవీ
ణులగుచుండి రాహెలీనా కన్యారత్నంబుచే నాగస్టెంబర్గు మహారాజ
సూనుం డగుక్రిష్టియన్ కుమారవరు నలంకరించి రాదంపతులుం బ్రా
ప్తాపత్యులై వర్ధిల్లి రంత. 131

క. జననాయకునకు నలువది
యెనిమిదవది యైనమార్చి నిరువదియొక టౌ
దినమున లూయిస యనఁగ
ల్గైను లోరన్ భర్తబాలకేల గ్రహించెన్. 132


శా. ఇ ట్లాకన్నియ గల్గినట్టిశుభ మా నేఁటన్ మహారాజ్ఞి యున్
స్కా ట్లాండన్ విషయంబునందు విలిచెన్ ధారాళవారంబు నా
పట్టు న్సొంపగుశైలదుర్గ మొకటిన్ బాల్మోరలన్ దాని నా
చె ట్లా ప్రాంతనదీతరంగములవాసి న్వాకొనన్ శక్య మే. 133

మహాస్రగ్ధర.

సెలయే ళ్ళుర్వీధ్రసంధిన్ జిలజిలవొరుగం జేరి యం దాపుచుం గొం
డెలసామల్ ద్రాఁకుచున్ వేడ్కలు జివురడ పట్టంపుపూజొంపము ల్వా
స్నెల గాయం జిన్నిగోరుల్ నిలపి తునుముచు న్నిచ్చలుం బాలురాచెం
తలఁ గేళిం దెలుదు ర్మోదమున జననియుం దండ్రియుం జూచుచుండన్

సీ. అం దుండు సమయమం దాల్బర్టు రాణియుఁ
బేదవారలయిండ్ల కొఁచిరమున
నరిగి క్షేమంబు లారసి విందుల
కరణి సించుక యరమరిక లేక
తగుసత్కృత్తు లొసఁగి యింపు గ మేలుఁ బల్కుచు
నాతురవృద్ధుల కౌషధాగు
లిడి పాఠశాలల కేగి విద్దెలు విమ
ర్శించుచుఁ బారితోషికము లొసఁగి

గీ. రమణుఁ డాఖేట మొనరింప రమణిశైల
తటవిహార మొనర్చునంతటను దేవి
యప్పుడుండి యు రాజ్యకార్యక్షణమున
జాగరూకత మరువదు సమయగతిని. 135



బాల్మోరల్ దుర్గము. 152.

ఉ. వేకువ లేచుచుం బ్రహరవేళ భుజించి విహార మాత్మకా
ర్యాకలనం బొనర్చి యపరాహ్ణము మంత్రులఁ గూడి రాజ్యతం
త్రైకమతి న్వసించి యటు స్యందనయాన మొనర్చి సంధ్యనం
గీకృతవిద్యనై నిశ నొగిన్ భుజియించి పరుండు రాజ్ఞి తాన్. 136

శా. భూమీపాలిక యొక్కనాఁడు శకటంబుం జెంది పో విల్లియమ్
హోమిల్టి న్సమభిఖ్యుఁ జేసె హుతభుగ్యంత్రంబు నద్దీవి పై
నేమందుం దొలఁగించె దైవ మది యున్ ద్వీపాంతరావాసశి
క్షామేయాపద నొందె వాఁడు సహియేం ద్లంహఃకృతు ల్సహ్యులే.

గీ. రాణి కార్థరుఁ గెన్నాటుప్రభువు ననఁగ
రెండు పేరుల నొప్పుసుతుండు గలిగె
నేను నెలమొదటిదినమం దేఁబదియవ
వషఁమునఁ దత్పురీజనుల్ హర్షమొంది 138

వ. అనంతరంబున మాసం బతిక్రమింప నొక్కనాఁడు 139

క. పినతండ్రి నామయావిం
గనుఁగొని యేతెంచురాణి కడకు న్వడిగాఁ
జని లెప్పె నెంటువే టనఁ
దనరెడువాఁ డొక్కకట్టుఁ దలపై మొత్తెన్. 140

గీ. రాణితలపైకుళాయి శిరస్త్రి మనుట
సాక్షాకంబు గ శిరముఁ గాపాడెఁ గాని
యిచట విధివ్రాఁత మంచిదం చెన్ను కరణి
గాయ మొక్కటి నొసటిపైఁ గాన వచ్చె. 141

గీ. ఉన్నవంతకుఁ దుష్టుఁ డనుచుఁ గొంచ
అనికి తప్పించి వారికు వైరజనము
లెట్టు లయ్యును హామిల్టు ననుభవించి
నట్టివంధంబునకుఁ బాతుఁ డయ్యెఁ ముదకు. 14

శా. ఆయాల్బ్రష్ట జగంబునం గల విశిష్టార్థంబులం బ్రోవుఁగాఁ
జేయ న్నాత్రనవు లెల్ల వానినిఁ బరీక్షింప న్మహావర్యనో
చ్ఛ్రాయం బైదుదినంబు లైదునెలలు న్సాగించె లండన్ పురిన్
డాయం బోయి రసేన లేఁబదొకయేటం దజ్జనోద్యానమున్. 14

క. ఆకెన్నాలువిభుండుం
బ్రాకటగుణ లూయిస యమ్మప్రభ్యాధిపజం
జేకొని సుతుఁ డొక్కరుఁడు గఁ
దోకత్రితయంబు గాంచెఁ దొయ్యలియందున్. 144

క. మరలఁ ద్రిపంచాశద్వ
త్సర మేప్రెలుమాసమందు సప్తమదిన మా
ధరణీపతి కుదయించెఁ గొ
మరుఁడు లియొపొల్డనంగ మహితాఖ్యుం డై. 145

క. ఆల్బనివిభుఁ డై యొప్పుచు
బల్బలమొందక యు విద్యఁ బటుగుణగరిమన్
మేల్బంతి యగుచు నాతం
డాల్బర్టుం బోలి యుండె నాబాల్యము గన్. 146



వస్తుప్రదర్శనమునాటి ఆల్బర్టుప్రభువు. 154.



1851 శ్రీరాణిగారు ఆల్బర్టుప్రభువుగారిచే తెరువఁబడిన లండను వస్తు ప్రదర్శనము. 155.

వ. ఆలియోఫోల్డుకుమారుండు హెలీనా రాజకుమారికయందు స్త్రీపుం
సాపత్య యుగలంబుం బడసె మఱియును. 147

ఉ. ఏఁడులు నాల్గు నాఁడులవియేడు ను నాతనికన్నఁ జిన్నయై
వేమక మీఱ సర్వపృథివీపరిరక్షణదక్షు రైనయా
చేడియ కుద్భవించె నొకచిన్నికుమారి బియాట్రి సంచఁ బ
ల్పోడిమి గల్గునామమునఁ బొల్పవహించుచుఁ దాఁ గనిష్ఠయై. 148

క. జననికిఁ బ్రాపై యుండుట
కెనిమిదియిర్వదియు నేఁడు లీచెలికరపీ
డన మొల్లకుండి హెన్రీ
టను బాటెన్బర్గురాజు నాత్మజు నటుపై 149

గీ. పతిఁ గఁ జేకొని తనతల్లిభవనమందు
వాస మొనరించె నీమె వివాహకాల
మున కె రాజ్ఞికి మనుమలు మనుమరాండ్రుఁ
గలరు ముప్పదినలుగురు లలితరీతి. 150

ఉ. తామరతంపరై యిటుల దద్వరవంశము నాఁడునాఁటికిం
గోము వహించె దైవ మనుకూలము గావున నెన్నిసారులో
యామహినేత్రికిం గలిగినట్టివిపత్తు తొలంగి పోయెఁ గా
కే మనవచ్చుఁ గాలగతి యెంతటివారికి దాట శక్య మే. 151


క. అష్టాపిశశతకంబులు
షష్టియు నొక్కటియు నైన సంవత్సరముం
దిష్టముల మార్చి మార్చియె
కష్టంబులఁ జూపమొదటికాలం బయ్యెన్. 152

ఉ. హా యిఁక నేమిచెప్పఁ దగు నంతటిదాఁక సుఖంబు లొందుచున్
హాయిగ నుండె రాష్ట్రకిని బ్రాణపదం బగుచంద్రి బాల్యమం
దాయువు వీడ నక్కట యితండె గ నీక ముదంబు నొంప గాఁ
జేయుచునున్న తల్లియును జెందె నచింపనశక్య మౌ దశన్. 153

ఉ. చిన్నతనంబునన్ జనకుచేటు నెఱుంగక తల్లిపోషణన్
మన్ననఁ గాంచుచున్న సతి మాతృవిపద్దశఁ గాంచి యాత్మలో
నెన్నిదలంచి కుందె నొకొ యేమినచింపను తల్లిదండ్రు లా
పన్నత నొంద ధైర్య మెడఁబాయక యుందు రె యెట్టిధీరులున్.

ఉ. అంతకు మించి భర్తృవిరహోత్థ వధూజనదుస్సహంబు గా
వంతలఁ బెట్టు చుండుఁ గద వసన్ మతిశము గాక మున్న య
క్కాంతకు నట్టిదుర్దశ యుఁ గల్గి ప్రణంబున నుష్ణ జల్పిన
ట్లెంతము లేనిశోకమున కగ్గము గాఁ గ నొనర్చె నక్కటా 155

శా. ము న్నాల్బట్టి దినద్వయంబును లిపర్యా లేగ గా నెంత యున్
ఖిన్నత్వంబున స్వాకుమారుదొరకు న్నిర్వేదముం దెల్పుక
మ్మన్నారీమణి వ్రాసి పుచ్చె నట యమ్మాడ్కి న్మనోనాథుఁ డా
పన్నుం డౌటకు నెట్టిదుఃఖమునకుం బాత్రంబు గా కుండు నో. 156



లండనులోని ఆల్బర్టు మిమోరియలు. రాణీగారిభర్తజ్ఞాపకా
కట్టించబడెను. 156



ప్రిన్సు ఆఫ్ వేల్సు ప్రభువునకును ఆలెగ్జాండ్రా రాణీగారికిని జరిగిన
వివాహమహోత్సవము. 157

మ. అకటా యీశ్వరదంపతుల్ తమకు నత్యాసన్న మానార్తిఁ గా
నక యయ్యెట నిజోపయామదినసానందోత్సవంబుల్ సము
త్సుకులై చేసి రెఱుంగ శక్య మగు నే దుర్దైవకృత్యంబు ని
వ్వికలత్వం బొనరించువాఁ డహహ యతిప్రేమంబు నే నేటికిన్. 157

సీ. అతిగుణశాలి యానాత్మేశుఁ బాసిన
నెవ్వగఁ గాయము నిలయ మయ్యెఁ
ప్రజలసంతాపంబుఁ బాపుకర్జంబున
జాగరూకత గల్గి సంచరించె
ఖనిజముల్ ద్రవ్వెడు మనుజశతద్వయం
బం దొకపెట్టుగా నడఁగిపోవ
వారికళత్రాదిబంధుజనంబుల
రావించి సాంత్వవాగ్రచన మీఱఁ

గీ. దత్తదుచితంబు లైనవిత్తంబు లొసఁగె
భర్తృవిరహంబు గలనెల బాయ కుండఁ
దనదుదుస్తరశోకంబుఁ దడవ దయ్యె
నౌర శ్రీరాజ్ఞి గుణరాశి యనఁగ వలదె. 158

చ. ఇలు వెడలంగ లేక చిర మేకత ముండియు రాజకార్యముల్
గఁలతపడంగ నీక యొసకంబునఁ జేయుచు జ్యేష్ఠపుత్త్రిపెం
డిలి యగుచుండునప్పుడు గడిందివిపన్నత దేశళంబునం
దల యొకయింత వంచికొని దవ్వుగ నుండెను రాజ్ఞి యొక్కచోన్.

గీ. దేశసంక్షోభ మిటుల వర్ణింప నామె
వ్రాసి నయ్యేఁట సచివుతో భర్తతోడఁ
దలఁచి యిర్వదివేలలేఖలను నన్య
దేశరాజ్యప్రవృత్తులు దెల్పుమండి. 168

శా. లండన్ పట్టణమం దొకప్పుడు నికాల స్నామరష్యామహా
శుం డేతెంచి యు రాణి గారవమునం జూడం గఁ దుర్కీమహీ
శుం డౌనాసులతాను క్రైస్తవుల హెచ్చుల్ మాన్చి బాధించునం
చుండన్ రాజ్ఞి యుఁదత్ప్రధానులును దా ముద్రోషులౌచున్ వినన్.

గీ. ఇస్లాము సుల్తానుపైఁ గోప మెఱియఁ జేసి
వెడలి రాణి యు సచివులు విడువ రాత్మ
పడి మిన్నంటుమానవుల్ బవరమునకుఁ
జాల రనుచుఁ దురుష్క దేశంబుఁ బట్టె. 170

గీ. అయినఁ క్రైస్తవబాధల నణఁచు నెపముఁ
బూని టర్కీయుఁ దద్రాజధాని యౌచుఁ
దనరు కన్‌స్టాంటినోపిలుఁ గొనుచుఁ గృష్ణ
భూమిమధ్యసముద్రాంతభూమి నేలి 171

క. చిరకాంక్షిత మగుహిందూ
ధరణిపయిం దుపకు వెడలఁ దలఁచి దురాశా
పరుఁడై యుండుట నెంచుచు
వెర వొప్పఁగ నపుడు రాజ్ఞి విజిగీషఁ దగన్. 172

చ. దురమున బ్రేంచివారలను దోడ్పడ రష్యకు దాడిఁ బుచ్చె ను
ద్ధురగతి రష్యవార లురుదోర్బలు లయ్యును మంత్రిసైనికే
శ్వరులకుఁ గల్గు లోపమున వారల కాక్రిమియాదురంబునన్
జరిగెఁ బరాభవంబు పలుసారులు దుర్జయహూణసేనచేన్. 173

ఉ. ఇట్టిపరాభవంబునకు నెంతయు నంత మనంబులోపలం
బుట్టఁగ రష్యనాయకుఁడు బోరెను దినంబున కందు శస్త్రసం
ఘట్టితు లైనవారలకు గాయము లెల్లను మాన్పి ధాత్రులం
బెట్టి యొనర్చె నొక్కసతి వేసట లేక మహోపచారముల్. 174

వ. ఫ్లోరెన్సునైటింగేలను నాసతీమణి యొనర్చిన యామయావి సంరక్ష
ణంబు లక్షముఖంబుల నైనం బొగడఁ దరంబె యామెకు శ్రీ మహా
రాజ్ఞీమణి మగిరాలం గూర్చిన పతకంబుఁ బారితోషికంబుగా నొసం
గెఁ దదనంతరంబ. 175

శా. బంగాళాభటు లుర్వి కేని నెదిరింపన్ వార లుత్సాహ మొం
దంగా దుష్టులతోడఁ గూడుకొని నానాసాహె బుద్రిక్తుఁ డై
పొంగన్ మానిచి క్రూరతన్ మనుజులం బోకార్పఁ గా నీక క్వా
న్నిం గన్ కేనిమతంబుతోఁ గలసి పూనెన్ రాజ్ఞి యంచద్దయన్.

ఆ. అందువలన సదయ యగుప్రభు వని జనుల్
హాస్యము గ నొనర్చి నట్టిపేరు
సార్థకంబు గాఁగ జరుపుచు నానాఁటఁ
దగినబిరుదు గాఁగఁ దాల్చె దాని. 177

శా. బాలస్త్రీజనముఖ్యబాధకులు భూపద్రోహముల్సేయు దు
ష్టులున్ దండ్యు లంటన్న మీమతము నేఁ జేకొంటి నింగ్లాండుభూ
పాలోద్యోగు లనేకులుం బగలు గీర్పన్ మాన్పుయత్నంబున
న్నీలోఁ గూడితి నంచు రాడ్రమణి యంపెం గమ్మ క్యాన్నింగుకై.

క. పదునెనిమిదిశతముల నేఁ
బదియెనిమిదివత్సరపు నవంబరునెలలోఁ
జదివిరి హిందూరాజ్యా
స్పదము ను శ్రీరాజ్ఞి గొన్న ప్రకటన మెల్లన్. 179

వ. ఇ స్లైడం బ్రకటించిన యీ పత్రంబున శ్రీరాజ్ఞి గుణ విశేషములం
దెలుపు తద్వాక్యంబులం గొన్నింటిం జెప్పెద నెట్లం జేని. 180

క. క్రీస్తుమతంబును మేము ప్ర
శస్తం బని నమ్మినం బ్రజలస్వాచార
స్వస్తులఁ జేసెదుతలంపున్
వాస్తవము గఁ బూన నంచుఁ బలుకుచు నుంటిన్. 181

మ. స్వమతాచారము లెవ్వ రేవిధమునం బాటించినన్ వారి న
క్రమదండార్హులఁ జేయ జాల మఱి ధర్మం బొప్ప రక్షింతు ను
త్తమపూజాకులధర్మమార్గములచెంతం బోవునుద్యోగులన్
నిముసం బోర్వక నిగ్రహింతు నిది నా నేమంబు వాక్రుచ్చెదన్. 182

ఆ. ఎట్టిజాతివార లేనియు నేతెగ
వార లేని యోగ్యవర్తనమున
విద్యచేత సద్వివేకంబుచే నర్హు
లేని రాచపనుల నిడుదు మరసి. 183

ంసత్కృప న్మరల దేశము నెమ్మది నొంది యుండ హిం
రదేశసంస్థితజనుల్ సుఖియించుపనుల్ రచించి లా
రా నైనమార్గమున నంపతి నేలఁగ భూరిశక్తి మా
సర్వశక్తుఁ డగు నీశ్వరుఁ డంచును మ్రొక్కి వేఁడెదన్. 184

రిం దనయుద్యమ
క్షి సమస్తజనులు నానందింపన్
ప్రకటింపఁగ విను
గాఁమెం బొగడి రధికవాఖ్యఖలన్. 185

మూస్థానమునం దొకప్పుడు ను ము న్నెన్నంగ లేనట్టికో
ం బాప్పఁగ ఢిల్లిలో జరిగె మే లై డెబ్బదేడేఁటియా
నం బ్రకటించె లిట్టనను మంత్రిశ్రేష్ఠుఁ డారాజ్ఞికిన్
మాదేశపుచక్రవర్తిని యనన్ హెచ్చైన పేరబ్బుటన్. 186

దియేడుసంఖ్యగలయేఁటను దొంబదియేడువత్సరం
పరరాజ్ఞి రాజ్యమును బొందినయేఁబదియవ్వదేఁడు లా
బహుళోత్సవంబులు కడంగి యొనర్చిరి హిందువుల్ మహీ
ంతగర్మకార్యములు సల్పిరి యెల్లెడ రాణిపేరటన్. 187

రెండవయుత్సవమందు నెల్లి
సురాట్ప్రతినిధి నిఖిలాననీసు
సిమ్లానగరసభ నెన్ని మెచ్చె
యోగ్యప్రవృత్తులు రాజ్యకృతులు. 188

సీ. ఇద్దేవి రాజ్యంబు నేలుకాలమునందు
దురము లెచ్చటనొ నిద్దురను జెందెఁ
ప్రజలు సౌఖ్యంబునఁ బ్రబలుటఁ దత్సంఖ్య
బడిబడి హెచ్చి యిబ్బడి వహించె
మహి యెల్లయెడ నదీమాతృకమ్మై పండ
ధనధాన్యములు ను వర్ధనముఁ జెందె
ననురక్తి మీఱంగ జనుల నేలుచు నుండ
రాజ్యంబు నానాఁటఁ బ్రాజ్య మయ్యె

గీ. సేనలకుఁ గల్గులెక్క యనూన మయ్యె
రమణఁ బుడమినిఁ బాలించురమణి చిరము
నాయురారోగ్యములఁ జెంది యప్రతిహతి
నేలవలె నని కోరి రెన్నెల జనులు. 189

మ. కలలో ధూమశతాంగధూమవనౌకల్ తంత్రివార్తాదులం
దెలియం జాలనియెల్లమానవులకుం దేటయ్యె దేశస్థితుల్
బలిసెన్ సద్వ్యవహారముల్ బగఱచే బాధల్ గడల్ బ్రస్సెఁ జో
రులవే ర్మాసెను రాజ్ఞి యేలుబడిలో ద్రోహంబు లారెన్ మహిన్.

శా. విద్యంభ్రస్తుతిచే మదుద్ధలములన్ నామంబులున్ మాసె స
ద్విద్యాశాలలు వైద్యశాలలు మహిన్ వృద్ధిన్ వహించె న్మహీ
శోద్యోగంబులు హెచ్చుమీఱెఁ బదవుల్ యుక్తోరుఘంటాపథ
ప్రద్యోతస్థితిఁ దాల్చెఁ జేపడియెఁ జిత్రం బొప్పునిష్టార్థముల్. 191



రాణీగారి జూబిలీరూపము.   164

క. తనజనులమదియుఁ దనమది
యనువుగ నేకీభవింప నాసతినిజయా
సనమున ముదిమినిఁ బ్రజలం
దనిపెన్ గౌరవవివేకతత్పర యగుచున్. 192

చ. అతులితరాజ్యవైభవసమన్విత యయ్యుఁ బ్రజానురాగ సం
యుతమతి లౌకికాంగనకు నుద్దవహించుచు నుండు నీమె స
న్నుతచరితం బె యచ్చటి యనూనచరిత్రలయందు దీర్ఘ మై
మతిఁ గరఁగించె నెల్లరకు మాటికి మాటికి గణ్యమాన మై. 193

చ. మతములు నీతివిద్యలు ను మార్పులు బోధలు రాచకర్జముల్
శతము సుప్రస మై జనులస్వాంతములన్ శిలలందుఁ జెక్కిన
స్థిరతరరీతిన్ విడక యంటుట వెన్నెలఁ బోలెఁ జక్కనౌ
చతురతదీయరాజ్యగతి సంస్మృతిఁ బాయదు మానవాళికిన్. 194

ఉ. ఆమె గతించె నేలుబడికన్నఁ దదీయచరిత్ర మెల్లరున్
వేమరు సన్నుతింత్రు పృథివీధుర నీమె వహించునట్లు నీ
గ్రోమహిలోనఁ బ్రాంత యగుకూర్మిరపుబానిసవృత్తి నాఁడునాఁ
డే మయి పోయెనో శ్రుతికి నేనియు రాదు బ్రిటీషుసీమలోన్.

మ. ఇటు శ్రీహూణమహీశరాజ్య మెలమిన్ హెచ్చొందఁ గా జర్మనీ
యిటలీఫ్రాన్సులరాజ్యముల్ విసమతాహీనస్థితిం బూనెఁ ద
క్కటిరాజ్యంబులపేరుమాత్ర మొకటోఁ గాన్పించె హిందూల్ పరి
స్ఫుటకీర్తిం గన రాక కొన్ని చెడె దుర్యోగస్వరూపంబు లై. 196


వ. ఇట్లనేకదేశంబు లనేక వ్యత్యాసంబులచేఁ జెడిపోయినను రాజ్ఞీ
మణి క్రమక్రమంబునఁ గాలంబు గడచుకొలందిం బ్రజానురాగి విశ్వా
సపురస్సరంబు గాఁ బ్రవర్తించుచు దేశాభివృద్ధ్యేకపరత్వంబున స
ర్వజనాదరణీయచరిత్రంబునం బ్రవర్తించు చుండె. 197


చ. ఒకయెడఁ గ్రుంకుచో నుదయ మొందును వేఱొకప్రక్కఁ బద్మనా
యకుఁడు తదీయరాజ్యమున నట్లగుటన్ రవి సంతతంబు వీ
డక పరమాదరంబునఁ గడంగి కనుంగొను నామెపాలనా
ధికత నటంచుఁ దోఁచఁ దగు దేశము నేలె నిరాకులంబుగన్. 198

గీ. తొల్లి జార్జులు నల్వురు తుర్యవిల్లి
యమ్ము హానోవ రనువంశమందుఁ జిరము
రాజ్యభారముఁ బూని రీరాణి వారి
మించి బహుకాల ముర్విఁ బాలించె నహహా. 199

ఉ. అచ్చెరు వీవసంతసుమ మాతతరాజ్యమదాతపంబుచేఁ
బొచ్చెము లేక వాడుదలఁ బొందక సత్సుమనోమనోజ్ఞ మై
హెచ్చు సహించె సత్కవుల కెందఱి కేని యుఁ దద్గుణంబులన్
ముచ్చట గా వచింతు మనుపూనిక చెల్లు నె సత్యమారయన్. 200

గీ. ఆమె చాతుర్య మే మొ ప్రజానురాగ
బీజ మొక్కటి వెదఁ జల్లి పృథులమనుజ
విశ్వసనభూ[illegible]ులు వేలకొలఁదిఁ
గాఁగ మొలపించు నానాఁటఁ గడఁగి పెంచె. 201





జూబిలీనాటి దీపావళి, అగ్నిక్రీడ. 167.

చ

నసు

వ. ఇట్లు సకలజనమనోహ్లాదం బతిశయించం బృథ్వీమండలం జేలుచున్న విక్టోరియామహారాజ్ఞీమణికి నేకోనసప్తతివర్షంబులును దద్రాజ్యాధికారంబునకు నేకోనపంచాశద్వత్సరంబులుం గడచె నందుఁ బంచాశం బగు షడుత్త్యష్టాదశశతవర్షంబున జూనుమాసంబున నేకవింశవాసరం బుత్సవోచితం బయ్యె రాజ్ఞీనిదేశం బగుట నా మరుచటి వత్సరంబున 202

క. జూబిలియుత్సవ మెసఁగెం
జూబిలి వెలుఁగొంచు నిఖిలజననాథులు నా
నాబలికరులయి కనుఁగొని
రే బలియున కైవఁ గలవె యింతటివేడ్కల్. 203

శా. శ్రీరాజ్ఞీమణి యుత్సవాగతజనోత్సేకంబు వాతాయన
ద్వారమ్మం బరసెన్ దదీయజనవాత్సల్యంబు స్పష్టంబు గా
నౌరా యిర్వదియైదువేలజనులన్ హర్షించి హిందూస్థలిం
గారాగారనిబద్ధుల న్విడచి రాకాలంబునన్ వేడ్కకై 204

ఉ. ఏమరుపాటు లేక ప్రజ నేఁబదిసన్నము లొక్కరీతి ను
ద్దామదయాస్వభావము ను ధర్మముఁ దప్పక యేలినట్టియా
ధీమతికిం గృతజ్ఞతను దెల్పుట కయ్యెడ మంచివేళఁ గా
నేమనిచెప్పనచ్చు జను లేపునఁ జల్లినవాక్సుమంబులన్. 205

శా. వేలున్ లక్షలుఁ గాఁగ నచ్చటికి నై విచ్చేసి యున్నట్టిభూ
పాలాదుల్ దగ నొక్క టొక్కటినిఁ గాఁ బాలొందియారాజ్ఞిస
చ్ఛీలాదుల్ గొనియాడఁ దద్గుణగణ శ్రీసంఖ్య హెచ్చౌటచే
వేలున్ లక్షలు గాఁ గనొక్కఁ డొకఁ డే వేడ్కం బ్రశంసించఁ డే

ఉ. అప్పుడు రాష్ట్రఘంటల జయారవము మ్రోయుచు సంపువెల్లునల్
తెప్పర మాటఁ గాలినడఁ దీరుగ సాఁగ పటమ్ము నెంచి పూ
రెప్పను జెందె నోయనఁ గఁ దీరుగ రత్నవిభూషణాఢ్యమై
యొప్పులు గుల్కు రాజ్యరథము నొందె మహీపతి స్వారి యేగఁగన్.

చ. ప్రకటితవాద్యముల్ నృపుల బంధుపరీశకటంబు లామెపా
త్రికలును మీగడం బొరయ తేటగు తేజులఁ దేజమీఱుత
త్ప్రకటము రా యథాక్రమత సాఁగిరి వెష్టుమినిష్టరాబికిన్
బ్రకటరసానుకూల మగు భానమునం బ్రజ వచ్చి చూడఁ గన్. 208

క. మాతృవులు పేటికృతాములు
పోకలును బ్రతినినాద మింగుముననఁదామున్
వేసిక మంగళగానము
బాహం గాఁ దొడఁగె శుద్ధ భానం బెసఁగన్. 209

క. వివిధరుచికలితకాచ
ప్రవిమలజాలాంతరముల భానుమరీచుల్
పలిలి యొకవింతగలిగెం
జెవిసెలునోఁకింతుఁ జూడఁ జెల్లుం దానిన్. 210

ఉ. ఈగతి దేవళంబునకు నేగి మహోన్నతవైభవంబుతో
బాగుగ రాణి బల్కె మహీభారముఁ బూనిన పెక్కునాళ్ళకే
వేగుడిఁ జెంది వెండియును నీశ్వరుఁ గొల్వఁ గఁ గంటిఁ దక్కు లపన్
సాఁగుచు నుండె రాజ్యము ఘనంబుగ వర్ధిలె నాఁడునాఁటికిన్. 211



రాణిగారి జూబిలీ పండుగ జూచుటకై నిరీక్షించుట. 168.

క. ధర్మాధర్మముఁ గను నెడ
నిర్మలగతి నాదుమదిని నిలచుచుఁ బ్రత్తి
త్కర్మములఁ త్రోవ లెల్ల ప
మర్మకము గఁ దెల్పనట్టి మాన్యులఁ గొలుతున్ 212

గీ. అనుచుఁ బ్రార్థించువారో నవు డచట నున్న
వారిమేనులు పులకలు వారు టురు ద
యానుడువు లెల్ల వినుల నానువారి
దేహములు గగ్గురించు సందేహ మేది. 213

వ. ఇట్లు కొంతెడడ వయ్యెం దదనంతరంబ. 214

ఉ. రాజగృహంబుచెంత కమరం జనుదేరుచు నుండునప్పు డా
రాజవరాలి పైఁ గురియు రమ్యతరంబగుపూలవాన నీ
రాజనరత్నదీపికల రాజి యుఁ గన్నుల కింపుఁ బెంపుచున్
రాజిలె వేడ్కఁ జూడ నగరంబు వహించినకన్నులో యనన్.

మ. చెలులుం జుట్టలు నష్టలుం బరిచితుల్ చిత్రోత్సవం బయ్యెడం
గలయం జూడఁ గ నెంచి అంచలో కొ యాగ్రామంబునన్ వచ్చినం
దెలియం జాలక యుండె నొక్కఁడు ను వద్దేవివినిక్షిప్తదృ
ష్టుల నన్యంబున సోఁక నీక మదిలోఁ జొక్కెం దదద్వైతతన్. 216

శా. ఆరాజ్ఞీమణియింటి కట్లరిగ శేషాహంబు వేవేగఁ బో
నారేయుత్సవ మేమి చెప్పఁ గలఁ డయ్యారే సహస్రాస్యుఁడున్
తారామార్గము నంటఁ గా వెలుగుమొత్తం బై నపల్వంజులన్
ధీరుల్ కృష్ణవలక్షపక్షములు భేదింపంగ లే రైర హో. 21

సీ. దివ్వెదివ్వెన నంత రిక్కలయినకుఁ బోవు
తారబాణంబుల మేర యెంత
వివిధపుష్పపేత వృక్షంబు లన నొప్పు
చిచ్చుబుడ్డుల చెన్ను చెప్ప నేమి
కణఁదురుల్ రేఁగిన కైవడిఁ జెలరేఁగు
నల విసిండ్రీ లెన్న నలవియేది
శశిసహస్రము వెలు సరణిఁగాన్పించెడు
పగలువత్తుల కెద్ది పాటిగలదు

గీ. చాలు నే నిట్లు వర్ణింప సాఁగు టేమి
కొంత కొంత వచించంగ నింతపాటి
దనెడిబుద్ధిజనించు నో వినెడువారి
కకట! చెడఁ జేయుచుంటి నో రాపలేక. 218

చ. అపుడు సెయింటుగుబ్బలికి నందఱుఁ బంజులతోడ నేగి త
ద్విపుల తటంబులం గలసి విచ్చుచుఁ గూడుచు భూరివాద్యముల్
విపులయు నింగి భోరుకొన వెల్గఁ గఁ జేసిన వహ్ని యయ్యెడన్
స్ఫుటితకీలజిహ్వలను జాచి నభస్థలి నాకె నుద్ధతిన్. 219

ఆ. రేయి వచ్చె నని నిరీక్షించువారలు
తెల్లవారె ననుచుఁ దెలుపునట్టి
వారితోడఁ గొంతవా దొనర్చి రమేయ
దీప్తిచేత రాత్రిఁ దెలియ లేక. 220

క. లండనులో ముద్రక్రియన్
నిండినయుత్సవము విరియ నెరయుచు హిందూ
ఖండమున నొప్పె నప్పుడు
పండితులకు నుడువ లేనిపాటిది యగుచున్. 221

సీ. కచ్చిబీహారుభూకాంతుండుఁ దత్సతి
పరిషియాదేశభూపాలకుండు
మణికిరీటవిరాజ మానుఁ డౌహోల్కారు
హైదరుబాదు కేఁ డగునిజాము
అలసయాందేశేశుఁ డగుదేవవంగస
పరప్రకా రనుమహీ వల్లభుండు
తేజమొప్పుజపాను రాజౌకొమాచు నా
ము న్నగుహిందుభూ భుజులు వచ్చి

ఆ. రపుడు నూరుపెట్టె లంపిరి హిందువుల్
కాన్క లెల్లవారుఁ గలసి మఱి యుఁ
గాంత యొకయణా ప్రకారము డెబ్బది
నైదువేలు పౌను లంపి రటకు. 222

సీ. స్కాట్లాండుదేశజుల్ కంచుతో శ్రీరాజ్ఞి
ప్రతిమ నొనర్చి యర్పణము సేయఁ
బ్రిన్సాఫువేల్సు స్థాపించె నప్పుడు రాణి
బహుమతు లొసఁగెను బహుజనులకు

... లు గావించె
... కుసు మేలితొడవు లొసఁగ
... లు
... ప్రమోద ముప్పతిల్ల
... నిమి దేఁట
... రాష్ట్రి
... నకటఁగ నందు
... కులు 223

... డెక్కు డుగౌరవ మొప్పఁ జూచు ...
... కి యింమక నాదగుబర్వఁ దగ్గఁ జే
... జెన్నుగ నెన్బదితొమ్మిదేఁట శో
... ప్రెస్సులజాయిని సమ్మదంబుతోఁ. 224

... బరియం బొనరించి యథోచిత కృషులం
... బొందిరెండవయేఁట. 225

... కృధమపిశాల
... హాలులోన
... మనుమరాండ్రఁ
... స్వాంత మలర. 226

... కెన్నింప్పిను
... నామె
... ముల దాఁక
... ంబు. 227

సీ. హిందుదేశపుకవు లెంగ సేనీ యుస్సె
ఐంబు వర్ణించిరి బహురచనల
ని స్కాట్లదేశస్థు లెంచి రింకొకవింత
గలదు రష్యాదేశ కాంత యొకతె
బీద యయ్యును గోర్కె యేది యు లే కామె
నీక్షించి ముప మంది యేగసార
వృద్ధ యయ్యును వనయేర్పాటునకు భేద
మించుక లే కుండ సంచరించుఁ

ఆ. దన్నుఁ బెంచినట్టిదాదివలన వేగ
లేవ నభ్యసించి వేవినంత
ధాతవస్త్రములను దాల్చి యిం పగుచోట
నల్పభుక్తిఁ జేసి యరుగ స్వారి. 228

చ. కడునడి వచ్చి రాజ్యగతి కార్యములం గలకాగితమ్ము లే
ర్పడఁ బరికించి ధర్మ మెడబాయుచు బూనక సంతకమ్ములన్
గడుకొని చేసి సౌధతలగామిని యై స్వసుకా బెజీయనం
బడుసుమకుంజ మొంది యటుపై జను సాతిధి యౌచు భుక్తికిన్.

సీ. ప్రిన్సెస్క్రిస్టియన్ పేరొందుకూఁతుతో
భుజియించి శతపదంబులను నడచి
తనరహస్యపుకమ్మలను వ్రాసి రాజ్యతం
త్రము దినచర్యాపాత్రమున వ్రాసి

[illegible]పఠనలు కొన్ని పఠనమును జదివింపఁ
పైని హిందూస్థానభాషఁ గఱచు
[illegible] పైన వివిధవస్తుప్రవ
ర్తనమున కనుపైనసన్నకుట్టు

• [illegible]లు గాంగిల చిల్పముల్ ఓపఁ జేసి
[illegible]లుమి న[illegible]పైని చిత్రాదివివిధవస్తు
[illegible]మె కొంచు పనునిశ్చయ మంది తెచ్చు
[illegible]కమాన[illegible]లు పగిన కుండ. 230

సీ. [illegible]పిస్త్రీల విమర్శనార్థమై యిచ్చిన
గ్రంథము ల్పత్రికల్ గడఁగి చూచు
[illegible]ప్రాప్తైన బంధుసఖిబాలకాదుల
కనుఱూపబహుమతు లంపు చుండు
[illegible]తో నిష్టభుక్తి యొనర్చి
గీతసత్కథల నంగీకరించుఁ
[illegible]మిలిపచనము ల్బలికి నిద్రించు నీ
గతి దినదినమును గడపుచుండ

గీ. వర్ష దశకంబుఁ గడనఁ దొంబదియు నేడు
సంఖ్యగల క్రీస్తువర్షంబు జరుగు చుండ
నొక్కనాఁ డష్టవాహసంయుక్తరథము
నెక్కి యధికోత్సవంబున కేగుదెంచె. 231



డైమండు జూబిలీనాటి రాణిగారి రూపము.   175.

అష్టదిశాగతజను లతి
తుష్టిం బ్రాపించఁ గా నతులితోరుశుభా
విష్టం బై రాజ్ఞీ మణి
షష్టితమాబ్దోత్సవంబు జరిగెం బిదపన్. 232

అరయ డైమండ నెడుపేర నధిక మౌచుఁ
దొల్లిటిది యైనజూబిలితోడ నిదియు
నిరువమునఁ జిన్నదయ్యెను బరువునందుఁ
బంత మొనరించి యధికతఁ గొంత జూపె. 233

నాయెడ జనులకు గలనిర
పాయపుభక్తికిఁ గృతజ్ఞభావముతోఁ ద
చ్ఛ్రేయముఁ గోరుచు ననుతం
త్రీయంత్రపువార్తఁ బుచ్చె దేశంబులకున్. 234

లండ నెల్ల గులాబిదండలతో నిండె
హిందుదేశంబున నెన్నఁ దగిన
ఘనుఁ డౌ ప్రతాపసిం గనువానినయ్యెడ
నతిముదంబునఁ జూచి రఖిలజనులు
గ్రాఫిక్కు మొదలుగాఁగలసభ లలరించి
రింద్రలోకమ్మున కెన యనంగ
మకుటధారణమహామహము తా వైరొప్పు
నబ్బిగృహంబున కరిగి యందు

యముని

ఎడ్డ వాదవు

యాపదలు న

వ్రస లురుల. 235

యుత్సవముల్

జరుగక యుండెన్. 236

గేలుగ్వాలియ లరు

లర్థంబు వ్యయము సేసె.

బద్ధవారిని వీడె

జరిగె ననేకదినము

యముపేరునకు రాజ్ఞి

మతులు పొంగ బహుమతు లొసంగె

వనుపు వాట్సు

నధికవాక్సామ్రాజ్యమునె యలవరించి

యుత్సవమ్ము మిగుల

నా శక్తికొలది నేను

బాధల్ సంతసింప

ములు మది ననురక్తి నిటుల. 237



ప్రిన్సెసు రాయల్.

“ ఉ. శ్రీరమణీయమహా కరుణఁ జిల్కెడు నైజకటాక్ష వీక్షణో
దారతలోకమేల నిలఁదా జనియించి యశంబు దేశమున్
గౌరరుచిన్ మనోహరముగా నొనరించెననన్ జెలంగు వి
క్టోరియ చక్రవర్తినికిఁ గోరిన సౌఖ్యము లైన మీవుతన్. 238

సీ. ఏకళానిధి సుఖాలోకప్రసాదంబు
కువలయామోదంబు కుదురుపరుప
నేప్రభారాశి యహీనప్రతాపంబు
చెలఁగి జడాశయశ్రీ లడంప
నేజీవనప్రద హితమహౌదార్యంబు
సద్దయాన్తాక హర్షంబు సేయ
నేచతురానన వాచాప్రచారంబు
వేదమై విబుధాళి వినుతిఁ గొనఁగ

గీ. నట్టి మనపాలి విక్టోరియాభిధాన
చక్రవర్తిని కిటమీఁది షష్టిహాయ
నోత్సవము కయి యత్నించుచున్న యట్టి
ధన్యులార! మహాజనమాన్యులార!. 239

మ. వినుఁడీ యో మహనీయులార యిపుడా విక్టోరియాచక్రవ
ర్తిని లోకైకపవిత్రచిత్రతరచారిత్రంబులన్ శ్రోత్రముల్
దనుపం గోరుచుఁ జిల్కపల్కులను సంశ్లాఘింతు సద్భారతీ
ఘను లౌటం దమ కింపుసొంపుఁ దొలఁకంగాఁ జేయ వే నానుడుల్.

వసంతకుసుమము.

స్రగ్ధర.

[illegible] నెనఁ డనిలో
ఘోరునన్ శేరు లెల్లన్
[illegible] కెరిని నరపతుల్
నీడలం గాంచుచుం బ
[illegible] ప్రతాపుఁ డగుచు నో
వ్వారి నాల్గెత్తుల దీ గో
[illegible] రాజ్యమునకుఁ దొలి భ
ద్రాసనంబున్ గడించెన్. 241

[illegible] కమ్ములు పొగడఁగ
మూఁడవజార్జి తా భూమి నేలఁ
[illegible] దిశల్ వ్యాపింప
నాల్గవజార్జి తా నేల నేలఁ
[illegible] నోధుఁడౌ నాల్గవ
వుల్లియం బను ఱేఁడు పుడమి నేల
[illegible] గ్యమగు మహాభాగ్యము
జగము నిరాతంకముగ భుజింప

[illegible] సురరాజ భూజ మనఁగ
[illegible] మనోశోభని యగుచుఁ గ్రీస్తు
[illegible] చంద్ర వసు చంద్ర సంఖ్యఁ దనర
[illegible] యారాష్ట్ర యవతరించె. 242



1887. విక్టోరియారాజ్ఞి.

ఉ. అల్లదె ప్రాజ్యరాజ్య మిఁక నల్లుకొనం గల ఢిల్లిసీమలన్
దెల్ల మటంచుఁ దెల్పుగతిఁ దెమ్మెరలమ్మల కమ్మపుప్పొడుల్
చల్లుచుఁ బ్రాఁకె న వ్వైదెసలఁజల్లని చూపులఁజూచి పోవుమ నా
వెల్లువ లై చెలంగె నునువెన్నెల లుల్లము లుల్లసిల్లఁగన్. 243

మ. అట నానాఁట వళక్షపక్షశశిరేఖాభ్యున్నతిం గాంచి సం
క...ముల్ దైవకటాక్షవీక్షణములన్ గాల్కొ్రపకుండన్ విశం
...భాగ్యసుభాగ్యముల్ వొలయ నా కల్యాణి శ్రద్ధాళు వై
...న నేర్చె శాస్త్రములఁ దద్భాషావిశేషంబులన్. 244

...ను ముంగిలియడు గిడి
ల్యాటినుభాషను గోట మీటి
...ంబుల గడిదేరి చూపట్టి
దేశచారిత్రలఁ దేటుఁజూపి
...స్త్రము తన నిక్షేప మని తెల్పి
లక్షణములు తన పక్ష మె యని
...స్త్రంబుల మర్మంబు లరసి తా
సంగీత రసము లుప్పొంగి క్రోలి

...ంబు వహించెఁదాఁ జిత్తరువున
మ...ల నెఱిఁగి యుఁ గు...పవిని
ముల నందె వేసినచేయి యగుచుఁ
...నాఁటనె విద్యల వన్నెకెక్కె. 245

వసంతకుసుమము.

... పాలించెదు దయ
పుట్టి పూర్ణుఁడె కన్పట్టి తెల్పెఁ
... గొట్టరావను తాల్మి
యుక్తజాలనె నేర్చి యుగ్గడించెఁ
... దెరాచను నీతి
కన్నతోడనె తగ నెన్న నేర్చెఁ
... మగఁటిమి
...ప్పటన్నల వేయు నప్పు డరసె

... కేలి మీఁదఁ బడినఁ గల
... యెఱుఁగ దయ్యె
... నగు నామె వణఁకంప
... వలవి యగునె. 21 6

... సుగుణా...నీమ బ్రిటానుదేశ సం
...వాలఁ మింటుసభవారు స్వదేశనిభుత్వభద్రసిం
... నిల్పుటకు యత్నముఁ జేయుచు పెట్టుమి...
... జేమిఁ... బట్టముఁ గట్టి రయ్యో... 247

లయగాశిహి

... రంగు శుభవాద్యములు
రంగముల నాటలు చెలంగి రుచిరం...
... పాటలఁ గరంగుచు మనంబు లల
రంగ సభవార లరులం గిలయఁ జెప్పె



ప్రిన్సులియోపాల్డుప్రభువు.



ప్రిన్సెసు హెలెన - అల్బని ప్రభ్వి.

నింగిని ప్రతిధ్వనులనుం గొలుపు బారుల సే
రంగు లరి గుండె లదరం గఁ గను మ్రోయియ౯
బొంగుచు మహాజను లొసంగెడు కిరీట మట
వంగి యల రాణి శిరముం గదియఁ దాల్చె౯.

పదునెనిమిదవ దగువత్సరంబున భద్ర
పీఠపదవి నడసి పేర్మిఁ గనియు
ధర్మభీతిచేతఁ దాఁ దలంకెను గాని
యాత్మలోన నుబ్బ దయ్యె నహహా. 249

అటుపయి లోక మెల్లఁ గొనియాడఁగ జెల్లఁగ నేల నేలి ప్రా
కటగుణసంపదం దనకుఁ గంటికి నింపును సొం పమర్చి కూ
కటులనుఁ గొల్చి పోల్చిన ప్రకారము కూర్చిన యాల్బరట్ప్రభు
న్బలుబలధైర్యధుర్యుఁ బ్రియవల్లభుఁ గా వరియించె నంతట౯. 250

క్రమమునం గనె సుతులను విమలచిత్ర
చరితులను నవనిధులనఁ బరగువారి
నందు మన యువరాజు ప్రిన్సాఫువేల్సు
ప్రథమపుత్త్రుఁడు గాఁ బుట్టి వచ్చె నిటకు. 251

ఈరాజ్ఞీ విభుతామనోజ్ఞతను దా రీస్టిండియాకంపెనీ
వార ల్గన్గొని యిండియాప్రభుత కై ప్రార్థింపఁ గా నర్థిఁ ద
ద్భారం బూనుచు రామరాజ్య మనఁ గాఁ బ్రాజ్యంబుగా నొప్పుహిం
దూరాజ్యమ్మును నేల నేర్చె నెట నే దోషంబు లేకుండఁ గ౯.

[illegible] దోషమహాతపతప్త నిండియా
[illegible] తపాలనదోహదక్రియా
[illegible] కాంక్షితసత్ఫలసిద్ధిం గూర్పంగా
[illegible] వెల్లడిం జేయుచు నెల్లదిక్కులన్. 253

[illegible] దూరై
దాహలవోపిడి పే రడంగ
[illegible] లైరి
కన్నగాంధ్రకు నోట మన్ను వడియె
[illegible] లుక్క నవ్యభూముల కేగ
కూటసౌక్యము లెల్లం గూలిపోయె,
[illegible] బట్టిరి
[illegible]ము లన్ని పంచం దూరై

[illegible] దూఱం జొచ్చె
[illegible] బడియెం
[illegible] మెత్తెం
[illegible]లుపునపుడు. 254

[illegible] బోవుట
యనుమాట రైలుబండ్లను దొలంగ
[illegible] కన్నను మొండి
యనుమాట రోడ్డుల నడంగిపోయెం



యా రాజ్ఞీ ప్రిన్సు ఆఫ్ వేల్సు, డ్యూక్ ఆఫ్ యార్కు, డ్యూక్ ఆఫ్
ర్కు కుమారుడు (రాణీగారి పుత్రుడు, పౌత్రుడు, ప్రపౌత్రుడు)

బండుట యొకయేఁట నెండుట యొకయేఁట
　　　　ననుమాట కాల్వల నాగిపోయె
దూరపువార్తలు తీఱని యాత్త లౌ
　　　　ననుమాట టప్పాల నణఁగిపోయె

గీ. బేరసారపు జనులు కుబేరు లైరి
నరుల చదువులు మూలధనంబు లయ్యె
సకలవాసంబులును జిత్రశాల లయ్యెఁ
బ్రోడ యా రాణి మన తోడునీడ కాఁగ. 255

గీ. కడుపులోఁ జల్ల కదలని కరణిఁ బ్రజలఁ
గన్నతల్లిని మఱపించి కాచి ప్రోచు
చుండుటం జేసి కొన్నాళ్ళ కిండియాకుఁ
జక్రవర్తిని యయ్యె దిక్చక్ర మలర. 256

చ. ఇదె సుదినం బటంచుఁ గవు లెన్నియొ సన్నుతులన్ రచింపఁ గా
నిదె సుదినం బటంచు బుధు లెందఱొ దీవన లందఁ జేయఁ గా
నిదె సుదినం బటంచు నృపు లెన్నొ మహోత్సవముల్ ఘటింపఁగా
నదె సుదినం బటంచు సుర లప్పుడు చల్లిరి పుష్పవర్షముల్. 257

సీ. దానంబునకు రాని ధనము ధనం బౌనె
　　　　కొట్టాలలోఁ బూడ్చి పెట్ట నేల
మానంబునకుఁ గాని మగఁటిమి మగఁటి మె
　　　　కత్తి కరార్గచే బూత్త నేల

[illegible] పది పమ నౌ సె
[illegible]ముఁ బలలు నిద్రఁ బాయ నేల
[illegible] కాయుఁబు కాయం బె
[illegible] పాలును బోసి పెంచ నేల

[illegible] యాత్మలోన
[illegible] నొంద కుండ
[illegible]గతులఁ
[illegible] సత్యకీర్తి. 258

[illegible] కావేఁ గృష్ణలు
[illegible]ంచి కాల్వలు క్రమము గాను
[illegible]లు తెగ వొప్ప నూఁగర
క్షేత్రముల్ దివ్యసుక్షేత్రములు గఁ
[illegible] వాపిమీఱఁగఁ జూపి
[illegible]త్రంబులు దార్ల నిల్పి
[illegible]లు [illegible]యంత్రముల్ నావికా
[illegible]త్రముల్ దగునట్లు నూటిపఱచి

[illegible] నలవి యగు నె
[illegible]డి ధన్యమూర్తి
[illegible]వాలించి ప్రబలకీర్తి
[illegible] సుజను లానంద మొంద. 259



రాణిగారు సేనను పరిశీలించుట.

గీ. వేడ్కతోడుత విద్వద్వర విసరంబు
సల్పుచును బీదసాదల సాకు నాఁడె
తెలిసె నౌదార్యగుణరాశి తెల్లముగను
గావు మో యమ్మ ప్రజలను గరుణ మీఱ 260

కం. వెనుకటి జూబిలి యుత్సవ
మున వేడుక లెల్లఁ గాంచి పుణ్యవశమునన్
మన మలరెన్ మేదిని తా
ల్చిన డైమండ్జూబిలిం భళీ కనుఁగొనఁగన్. 261

కం. అమ్మా నీ దయచేఁ గడ
యిమ్మానవు లెల్ల నెందు నే కొఱఁతలు తే
కి మ్మహి వర్తిలఁ గల్గిరి
సమ్మద మొందుచును సకల సౌఖ్యము లొలయన్. 262

ఉ. వర్ధిలుఁగాత నెల్ల కవి వర్యులు సభ్యులు నుం గడుం గడున్
సార్థకు లౌచు రాజ్ఞి సరసంబులు గుల్కెడి చిల్కపల్కులన్
వర్ధిలు కాన్ఫరెన్సిటను వాంఛలఁ దీర్చి ముదంబుఁ గూర్చుచున్
వర్ధిలుఁగాత సూరిజనవర్గ మనర్గళరాజపూజ్య మై 263

మానిని. పావననామ మహామహిమాహతపాతకజాత వినీతమనో
భావిత చిన్మయరూప హిరణ్మయ భాస్వర భూషణభూషిత మూ
ర్తీ విదితామలకీర్తిని మామక దివ్య వచోరచనాకృత తా
రావళినిం గళమందు ధరించిన రాణినిఁ గావవె భవ్యకృపన్."

వసంతకుసుమము.


...యాయని
...లందు
...బహురాణి వై
...దె రా...వదేవ. 265

...ప్రస మనుజుల
...యును
...తంబు లొ మం డె
...వృము. 266

...రాజ్యరమతో లో నైరి ...రాష్ట్రకిన్
...లా మొదలన్ లో బడ్డ వా రారయన్
...యుండిరి దురాలోకస్వరూపంబులో
...దేశమునకున్ లో నై యడంగన్ ...

...మాలిక యగు
...నిరాకరించి
...పురులు మేటి
...కడగిరి దురమునకును. 268

...
...మృత్యునకు మహా
...
...మేరన్ ... 269



రాణీగారు, ఒక పేదవారింటికి వెళ్ళుట.

సీ. చెవులు చిల్లులు వారఁ జిఱుతుపాకులభూరి
రవము లెసఁగఁగఁ రవలఁ బరపి
పెటెలుపెటేలునఁ బ్రేలుతుపాకుల
మొత్తంబులను బడమొత్త సాఁగి
గుభేలుగుభేలున గుండియల్ ప్రీలఁగ
గుండుదెబ్బల శిరంగులను దాల్చి
జాడ గానఁగ రాక చయ్యన పైఁ బడి
తెరలించుమందులతిత్తిఁ గాల్చి

గీ. వీరి వారు ను వారిని వీరు మిగిలి
యుభయసేనలవారలు నొక్కరీతి
గుండెఁ దీసినబంటు లై కండపిరికి
తనముఁ గానక పోరిరి ధైర్యగరిమ. 270

గీ. కూటయుద్ధంబులకుఁ జొచ్చుకొలఁదు లెఱిఁగి
కూటయంత్రంబులను వరికొల్పి మఱియు
గిరులపై నెక్కుదాకి వేగిర మెపట్టి
హూణసేనలు పగవారి నొడియ సాఁగె. 271

చ. గడియలు గావు జాములు ను గావు దినంబులు గావు మాసముల్
బడి బడ సాఁగఁగా వెనుక పాదముఁ బెట్టక రెండుసేనలుం
బిడుగులు దూలురీతి ననిఁ బేర్చుచుఁ జేయఁగ నందు మేదినిం
బడినమదేభవాహారథపత్తిగణంబు గణింప నేటికిన్. 272

క. పలుపేరఁగుల నణఁచంపఁగ
ఫలమే మగు నోదువారిపాటులు ననిలో
గెలు పొందువారికౌర్యముఁ
దెలఁచెడువారలకు మదినిఁ దారక్కైన వోక్కో. 273

గీ. బోయరులు బోయ లనఁ దగి పొలుపు మాసి
రందు పతిశేషు లగువార లలసి సొలసి
తెరిపి రైయున్న చెఱసాల లారసి మిగులఁ
జిన్నఁబోవక యుండఁగఁ జేసి రహహ. 274

సీ. పందొమ్మిదవశతాబ్దంబున బోయర్ల
కలనయ్యె నట వేలకొలఁదిజనులు
పలదుయుద్ధం బని పలుమరు వేఁడిరి
లార్డురాబర్టు సాలంబునందు
జయ మొంది శ్రీరాజ్ఞి సత్ప్రతిష్ఠ యొసంగె
నామె యాతనిఁ గొనియాడె మిగుల
బనరింపుదెబ్బలఁ బడి వైద్యశాలల
నుండువారిని రాజ్ఞి యుచితరీతి

ఆ. నాదరించి బాధ యణఁగ నే యెచ్చట
గాయ మొదవె మనసు గలఁగు చుండెఁ
దగుచికిత్స లెల్లఁ దగులుచు నుండె నే
యేపటాలమందు నెసఁగు దీవు. 275



శ్రీ విక్టోరియా మహారాజ్ఞి.

PHOTO BY RUSSEL & SONS

క. నీవే రే మని యడుగుచు
దాపునకుం జనుమఁ బూలపండ గళమునం
బ్రాపించి తనకరంబుల
బ్రాపయ్యెన్ వారిమంచిఫలంబులకున్. 276

చ. అవనిపనేత్రి కిట్లు విజయం బొదవం గఁ బ్రిటోరియామహో
త్సవ మతిరమ్య మాచు వసుధాస్థలి నెన్నెడ సాఁగ వాని కా
నవనవచిత్రచిత్రపరిణాహగతుల్ వికరించి చెప్పఁ గా
నవుఁ గద నూఱువత్సరము లంతటిచాతురి గల్గ నేని యున్. 277

మ. అధికైశ్వర్యముఁ గీర్తిసంపద యు సమ్యగ్జ్ఞానసంపత్తి యున్
బుధవర్గంబులు వేయినోళ్ళఁ బొగడం బాల్పొంది సప్తైకధిన్
స్వగత లెల్లం దొలఁగించి భూమిజనులన్ న్యాయంబునం బ్రోచు మ
న్విధుతారిచ్చట యైనరాడ్రమణి యుర్విన్ సత్ప్రతిష్ఠం గనున్.

శా. పాడిం దప్పక భూమిధారణమహాభారంబునన్ రాజ్ఞికిన్
దోడై యామె నిదేశముల్ నడపుచున్ స్తుత్యప్రభావాఢ్యుఁ డౌ
గ్లాడుస్టన్ సమభిఖ్యమంత్రి యిహలోకంబున్ విధిప్రేరణన్
వీడెన్ లోకము నెల్ల నంధతమసావిష్టంబుఁ గావించుచున్. 279

వ. అట్టి యతి దుస్సహం బగు వార్త నాకర్ణించి య ద్దేవి యిట్లనియె.

ఉ. నాపినప్రాయ మందు నొకనాఁ డొక చల్లని ప్రొద్దువేళ ఘుం
టాపథ మందు స్వైరగమనం బొనరించుచు నుండ వృద్ధ యౌ
తాపసి యోర్తు నాదు కరతామరసంబును జూచి తల్లిరో
భూపరిపాలనక్షమతఁ బొల్చెద వీ వొనరించు సర్వలో
కోపకృతిం బ్రసిద్ధ మయి యొప్పును దత్సమయంబు భూమిలోన్.

ఉ. బాసట నీకు నౌచు ఘనభావముఁ గీర్తియుఁ గల్గ ధీరుఁడౌ
నీ సచివుం డొకండు మరణించిన పైనిఁ గొలందికాల మం
దోఁరతి నీవు వీడఁ గల వుర్వి నటంచు వచించె నట్లు గా
నే సకలంబు సత్యముగ నిందనుకన్ జరిగెం గ్రమంబునన్. 282

ఉ. కావున నేను నింక బహుకాలము భూతల మందు నుండ నం
చావిదితంబు గా జనుల కంపతికి న్వివరించు నంత న
ద్దేవి వచించు పల్కు లతి తీక్ష్ణము లై చెవిసోఁక బంధుమి
త్రావళి కెల్ల నప్డు హృదయంబులు వ్రీలె సహస్రభంగులన్. 283

ఆ. దేహపాటవంబు దీరెను రాజ్ఞికి
గృహము వెడలు శక్తి యెడలె నంచు
నింతమాత్ర వార్త యెల్లర కహిత మై
యవనితలము నందు నావరించె. 284

గీ. అకట! నోటను వచియింప నలవిగాదు
ఘోరతర మౌచు నెల్లరఁ గూల్చు వార్త
పిదప నొక్కటి విన నయ్యెఁ బిడుగుఁ బోలె
నప్పటి యవస్థ నుడువఁ గ నలవి గాదు. 285

క. కాదొకనినిఁ బదుగురినిం
గా పది వేవురినిఁ గాదు కా దయుతంబున్
మేదిని నెల్ల జనంబుల
వేదనలో ముంచె నాప్రవృత్తి యొకమొగిన్. 286



విక్టోరియా రాజ్ఞిగారి సంతాన

ఉ. సర్వమహీప్రజం దనప్రజక్రియ వలె నేలినయట్టిరాజ్ఞి కీ
దుర్వచ మైనయట్టిదశ దొట్టెఁ గదా యతినిందనీయ మౌ
శార్వరివర్ష మాఘమునఁ జంద్రదినప్రథమద్వితీయనాఁ
డుర్విని గల్గుమానవుల కోపనిదుర్దశ గల్గె నక్కటా. 287

సీ. అతిదూరదేశసంస్థితి గల్గి యుండి యు
నెల్లవారలఁ బ్రేమ నేలు చుంట
వచనమాత్రంబున వ్యవహారములఁ బలు
చక్కనిరీతిని జరుపు చుంట
జనసంఘముల నెల్లఁ దనకన్నబిడ్డల
కరణి నాదరమున నరయు చుంట
శత్రుమిత్రవిభేదసరణులఁ గానక
న్యాయమార్గంబున నడచు చుంట

గీ. తనదుపతి యైనవెన్నునిగౌనము లూని
మహి నవతరించినట్టిపద్మాక్షఘాటి
యనఁగ నొప్పెడువిక్టోరియాసఘాటి
భామినీమాత్ర మనుచును బలుక వశమె. 288

మ. నలువా! యేమని దూఱువాఁడ నిను నెన్నాళ్ళో విచారించి ని
శ్చలవృత్తిన్ సృజియించినావు గద యీసమ్రాట్శిరోరత్నముం
గలఁతం బెట్టితి విప్పు డామెఁ బరలోకం బొందఁ గాఁ జేసి నీ
తలతో నిట్టిసతిన్ సృజింపఁ గల వే తథ్యంబు చింతించు మా. 289

. . [illegible] ! యోగిరిదుర్గములార ! యిందు మీ
[illegible] నష్టఃపడి యుండి విరోధుల నెల్ల నడ్డుచుక్
[illegible] చుండి నేడు మనరాజ్ఞిపయిం బఱుమృత్యుశత్రు నే
[illegible] లోనికిక్ విడచి యుంటిరి మీస్థితి యేల కాల్చ నే. 290

. [illegible] ములా
[illegible] జూచి మృగయుఁ డనియెడు మనెతో
[illegible] జూచితి
[illegible] మీకు నేటికేగతిఁ గల్గెక్. 291

. [illegible] కలరె పూర్వము భూతల మేలునాయుం
[illegible] నిట్టినృపుఁ [illegible] వే
[illegible] రాణి యేలని మహీతల ముండె నటంచు నెంగ నేఁ
[illegible] రాజ్యమున కాయెఁ గగా పలుకారు[illegible], 292

. [illegible] యాక్రియ పగిచెడు
[illegible] విడనాడి పోవ మంచియె మాకా
[illegible] లుఁ గష్టము లరయుచు
[illegible] గఁ దగిన నేర్పరు లెవ రో. 293

. [illegible] లేదనుట నిశ్చయ మీ వెట నున్నఁ [illegible]
[illegible] మొందునవనీజనులం దగ దిట్టిమాట యు
[illegible] కస న దే మనక్ మనసునం బొడకట్టదు మెట్లు [illegible]
[illegible] చిత్రభోగముల నందెడులోకమునందు నుండఁ గక్. 294



విక్టోరియారాజ్ఞి. 2వ సంవత్సరము. తల్లి కెంటు ప్రభ్వి.

క. ఐనం బవలున్ రేయి యు
నీనామముఁ దలఁచు చుంద్రు నిరతిం దేవీ
మానవులు నీగుణంబు లె
ధ్యానించుచు నుంద్రు దేవి యనుట యె గురి గాన్. 295

క. ఈవిద్యలు నీబుద్ధులు
నీవివిధసుఖంబు లెల్ల నీ వొసఁగిన వౌఁ
గావున నీప్రజ లెల్లం
దావకనామంబు విడువఁ దలఁతు రె తల్లీ. 296

ఉ. భూపరిపాలనక్షములు భూపతు లియ్యెడ నెంద ఱెంద ఱో
యాపగ రానితాపముల నందుచు నుండిరి మాకు నీశుఁడౌ
నీపెదపుత్త్రుఁ డీవగపు నిల్పఁ గఁ జాలక యుండెఁ జూడుమా
మాపని యేమి యౌనితఁడు మాననిదుఃఖముతోడ నుండినన్. 297

క. ఎంతటిరోగము లయ్యు న
నింతటిలోపల నె చొచ్చి యే పరచు నె యే
వింత యొ రాజ్ఞీమృతివృ
త్తాంతం బవలీల జనుల నబలులఁ జేసెన్. 298

క. ఇడ రాని యాయు విడితివి
జడములకు ను జిల్వలకు ను సత్కృపతో నీ
పుడమిం బరిపాలించెడు
నొడయని కీఁ జాల వై తె యోదైవంబా. 299

సీ. సితపక్ష మయ్యె నసితపక్ష మని తోఁచ
గాఢాంధకారంబు గ్రమ్మ సాఁగె
మృత్యువు వెన్నంటి మీఁదఁ బడ్డవిధాన
గుండె ఱల్లరికను గొట్టికొనియె
నిట్టి ఘోరవార్త లింక నవ్వలు
శబ్దమొక్కింత యు సమసి పోయె
యేవార్త వచ్చునో యీవేళ ననుచింత
దక్కువే శోకచింత దగుల దయ్యె

గీ. చెడఁ బోయెడుగుండియ నదుముపోల్కి
హృదయముల హస్తములు సేర్చి తెల్లవారు
రాణి లోకాంతరముఁ జెందురాత్రిఁ దలఁపఁ
గాళరాత్రి యయె మనుజసంఘంబునకును. 300

శా. ఆర్యాక్షీమణి స్వర్గ మొందె నని యత్యానందులై యుత్సవ
ప్రారంభంబున దేవతావరులు తారాజువ్వలన్ భూమికిం
జేర న్వీడి రధోముఖంబుగ ననన్ నీరంధ్రమై యయ్యెడం
దారాజాలము వ్రాలె మానవుల డెందంబుల్ గడున్ బ్రయ్యఁ గన్.

ఉ. ఏలినభూమి నెందఱో యేలిక లెందఱో పోయి రీగతిం
దాలిమిఁ దూలి నీ కయి వెత న్మనుజావళు లేడ్చు టెల్ల నీ
మేలిగుణంబుల న్మరువ మేకొనఁ జాలమిఁ గాదె యెవ్వరిం
జాలఁ గఁ జెప్పుకొందు రొకొ చన్నయెడన్ మహివారు సద్గుణాల్



గతించిన ప్రిన్సు ఆల్బర్టువిక్టరు ప్రభువు క్రిస్టియన్ యడ్వర్డు.

క. వినుఁ డీ చర్చిల ఘంటలు
గణగణ మ్రోయంగ సాఁగెఁ గల దే మనుమం
జను లెల్లఁ బెద్దపెట్టుగ
వనరెరె మాతృమృతి విన్న వారలఁ బోలెన్. 303

ఉ. నీపని వీడ కుంటి గద నీరజనాయక నేఁకు మోఁద ని
శ్లేపగిదిన్ మదిం గలిగె నింతటిరాణి గతించె మూఢు లా
రా పరమార్థము న్వినుడి రాణి మహోన్నతలోక మొందు నా
నేపున సద్విమానమున నేగఁ గఁ జూచితి నంత యేడ్కిలన్. 304

క. ఎందఱు పుట్టి రో చచ్చి రో
యెందఱు భూతలమునందు నీవిక్టోర్యా
సుందరి కీడగు మనుజుల
విందు మొకో! కందు మొకో విధిసర్గమునన్. 305

క. పుట్టినదుఃఖము మనమున
నెట్టన నాపంగ నెవఁడు నేర్చును మనుజుం
డెట్టిదృఢత్వముఁ గల్గి యుఁ
గట్టి న్నిలుపంగఁ బొరలుఁ గాదె జలంబుల్. 306


ఉ. ఇందు సమస్తభోగములు నిట్టగతిన్ సమకూరి యుండెగాఁ
బొందఁగ నేల స్వర్గమును భూపతిరత్నమ వైద్యశాలలన్
మందు లొసంగి యెందఱిని మానవులం బ్రతికించి తీవు నీ
కందొకఁడైన నాయు విడి యాపదు మర్త్యులభాగ్యహీనతన్. 307

క. కాలము నిల్వక వడి వడి
నేలా పరచెద వొ పరచి యెం దేగెద వో
మే లైనవారి నేరిచి
యీలీలన్ సమయ జేయ నే వడి యెల్లన్. 308

సీ. నిను బ్రత్యహంబు ను నిద్ర లేపెడు సూర్యుఁ
డీపెద్దనిద్దుర లేపఁ డేల
ఇంపుక మొరయు నాలించెడునీ విప్డు
వీరిరోదనములు విన వి దేల
వెతఁ గల్గ నీ కడ విన్నవింతుము నేటి
యీ వెత వినుటకు నెవరు గలరు
నీకు నామోదంబు నెరపెడుపువ్వుల
వలపు లేటికి నేఁడు వలవకుంటి

గీ. వనుచు వగచిరి నీవు లోకాంతరమున
కరిగినట్టిదినం బెల్ల యహములందు
నధికపాపిష్ఠ మై జను లందఱికిని
దలఁచఁ జెప్పఁ గ రాని దై కలఁతపరచు. 309

ఉ. ఎంతటిబుద్ధికాలులను నేచుచు నెంతటిధైర్యయుక్త మా
స్వాంతము నైన వే కలఁచఁ జాలినలేమిడి నైనఁ బొందఁ గాఁ
గొంత సహింప వచ్చుఁ గద ఘోరతరం బగునీదుపంచతో
చింతము మూర్ఛఁ ద్రోసెఁ జెవిఁ దార్కొనుమాత్రనఁ దల్లి రాణిరో.



విండ్సరు సౌధము తేమ్సు నదీతీర ప్రదేశము.

చ. అవతారంబును వీడి నీ వరుగుచో నయ్యయ్యొ నీపిల్ల లౌ
నవనీమానవు లేడ్వ వింత యగు నే యాపన్నతం గూర్చి యీ
వివిధోర్వీరుహముఖ్యము ల్వగపుచే వేసారున ట్లుండె ము
న్నవలీలం బ్రతివాక్య మిత్తు వివు డాహా మొఱ్ఱ లాలింప వే. 311

సీ. ఆకర్ణపూర్ణంబు లైనట్టినేత్రముల్
మేల్గులాబీవన్నె మెఱయుమేను
మేలిబంగరుపోల్కి మించినముంగురు
లందంపునగ వొప్పునధరపుటము
సదయ మై యొప్పారుహృదయప్రవృత్తి యు
నారాధనీయ మౌనాకృతి యును
మాననీయము లైనసూనృతవాక్యముల్
స్నేహంబు మున్మ న్న చిల్కుదృష్టి

గీ. మరువ నగు నమ్మ మాకు నోమాన్యశీల
నీకుఁ బ్రతినిధి గా మమ్ము నీసుతుండు
ప్రోచు దక్షత నైన నీప్రోపు మాకుఁ
బాదుకొని యుండి మది నెడఁ బాయఁ గలదె. 312

క. ఓమిత్త్రి మానవులం
బ్రేమన్ రక్షించు చున్నశ్రీరాజ్ఞి దయన్
మామొఱ విని యును విడువవి
కే మనఁ గా వచ్చుఁ గ్రూరహృదయుఁడవు గదా. 313

మ. [illegible] యుం జీర్యాయువుల్ గొనెడినీ కంటింబు లే దాయె నో
[illegible] కారాగృహమిత్తి యొక్కఁడును నిర్వీక్షింప లే డయ్యె ద
[illegible] ప్రజాహ్వాన పూజాను నాకసముఁ జేరం జూచునమ్మేడలో
[illegible] తో చూతు రేనియు ఖలుల్ నీప్రాణముల్ దీయ రే.

[illegible] ప్రవర్తనంబు గుణహీనతె శాంతి యుఁ గల్గి శత్రుభూ
[illegible] ను రాజ్యతంత్రములఁ బోషిత ముండియు నాదరింబునన్
[illegible] తోడఁ దుల్యము గఁ జూచినయీసుగుణాఢ్య రాణి వా
[illegible] స్పృష్టి నెల్లి నలరించెఁ గదా తనవైభవోన్నతిన్. 315

ఉ. అన్నములేనివారు ను గదాతురదేహులు బిచ్చకుంటులుం
గన్నులు లేనివారు నధికశ్రమ మొందఁ గ లేకచావుకై
కన్నులు జూచు చుండ నతిదీర్ఘతరాయు వొసంగి లోకులన్
గన్నన బ్రోచురాజ్ఞి మటుమాయముఁ జేసె తె ఘోర దయ్యమా.

చ. [illegible] ప్రేక్ష్యచోరుఁడు జనావళికిం గన రాక వచ్చి య
[illegible] తేజ మొప్పెడునసర్ఘ్యతరంబగు కోహినూరుప
[illegible] ము వలెం [illegible] వెట్టఁ డగురాణియనం దగుగొప్పరత్నము
న్నిమిషములోనఁ జేకొని చనెం దమముల్ జగ మావరింపఁ గన్.

ఉ. [illegible] నిక్షామబాధలను దేశవిపత్తులు గల్గుటన్ మహా
మారి మసంగుటం దెగినమానవులం దగువర్తనంబులం
దారుచునట్టిమేలిజననాథుఁడు లేమిని దైవ మీమె నీ
ధారుణిఁ బాపి న్యాయపుపదం బిడె నో పరలోకధారుణిన్. 318

సీ. సభ్యులారా! మున్ను సభలలో నేదేవి
నుతియింతు మామె స్వర్గతికి నేఁ
సతులార! యేదేవి సర్వవిద్యలు మీకుఁ
గఱపించె నామె స్వర్గతికి నేఁ
మతకర్తలార! స్వైరత మీకు నేదేవి
గతిఁ జూపె నామె స్వర్గతికి నేఁ
జనులార! మన కెల్ల సౌఖ్యంబు లేదేవి
గలిగించె నామె స్వర్గతికి నేఁ

గీ. పెద్దలను బిన్నలను మఱిబీదవారి
ధనికుల సమానరీతిఁ గాఁ గనుచు లోక
మేలె నేదేవి యామె నేఁ డెల్లజనుల
మించునాపత్పయోనిధి ముంచె నకట. 319

శా. మారాజ్ఞీమణి మాకు నీఁ గలిగినన్ మమ్ముం బ్రసాదించు వే
మారు న్వేఁడెద మోయిదైవమ! మహిం బల్మానవుల్ జచ్చువో
నీరీతి న్నిను వేఁడుచుందు మని నీ వెంచం గఁ బో కట్లు గా
దీ రాజద్గుణరాశి నాటి యగువా రెం దేని యున్నేరు గా. :20

క. తక్కటి రాజులకంటెన్
మిక్కిలికాలంబు నేలె మిక్కిలి రాజ్యం
బక్కాలరాజ్యముల కిను
మిక్కిలి యై రాణికీర్తి మించెం జగతిన్. 321

క. ఓయంతక నిను నిందలు
సేయం గా నేల మేము జేసినపాపం
బాయమఁ గొని పోయెం గద
చేయం గల దేమి మించఁ జేసినపనికిన్. 322

ఉ. మృత్యువు కాకికై పడిఁ పమిశ్రముపోలిక నల్లనై హరా
త్కృత్యము మీఱఁ బైఁ బడును తెల్లముగా నని నిందసేతు రా
మత్యనుకూలత న్మనము మానక తిట్టినఁ గొంకి పోవునే
ముత్యమువంటి రాణి కిఁక మోసము తప్పఁ గఁ జేయువార మే.

గీ. ఎన్ని వగపులఁ బడిన నే మున్న దింక
రాణియంతటిగుణశాలి రాజరాజు
వెలయఁ గల్గెను ప్రిన్సుఫువేల్సు మనకు
మనుద మాతని దరిఁజేరి మనుజులార. 324

క. కోటీరనిహితచంద్రా
పాటీరస్వచ్ఛదేహ పటురుచిసాంద్రా
కాటీరవాసిమునిప్రా
త్పేటీరత్నాయమానపృథుతరరూపా. 325

కవిరాజవిరాజితము.

శివ శివకృత్యసమాదర చిత్తవశీకృత తిగ్మకరాయితమా
భవ ధవళాంగరుచిప్రతిపాదితతామరసాహితకోటిరుచీ
భవ భవపాశసహస్రనిరంతరబద్ధవిదూర పదానతవా
సవ సవనాశనరక్షణసాదర చారుసుశీతలదృష్టియుతా. 326

గద్యము.

ఇది శ్రీమన్మంత్రిప్రెగడ వంశపయఃపారావార రాకాసుధాకరరాజ
బిరుదాంకిత భుజంగరాయామాత్యపౌత్త్రి హారితస గోత్ర పవిత్ర
దుర్గామల్లికార్జునప్రసాదరాయవరపుత్త్రి శ్రీమార్కండేయవర
ప్రసాదజనిత సరసాష్టావధానాది విచిత్ర కవితాధౌరేయ
బుధజనవిధేయ భుజంగరాయనామధేయ
ప్రణీతం బయినవసంతకుసుమ మను
మహా ప్రబంధంబునందుఁ
తృతీయాశ్వాసము.
సర్వంబు సంపూర్ణము.
శ్రీ. శ్రీ. శ్రీ.

